



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM,,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

1-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 332, పేజీలు : 16 వెల : 6.50



# రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

విశ్వసనీయతకు అర్థం చెబుతూ, మానవత్వానికి ప్రతిరూపంగా.. పెన్షన్లను క్రమంగా రూ. 3,000ల వరకు పెంచుకుంటూ పోతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ.. అవ్వాతాతలు, అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములకు బాసటగా ప్రేమతో జగనన్న ప్రభుత్వం మరింత పెంచి ఇస్తున్న..



# వైఎస్సార్ పెన్షన్ కానుక

రంఛన్‌గా పెన్షన్




## ఇకపై ప్రతి నెలా రూ.3,000




### నెలకు పెన్షన్ (రూపాయల్లో)

| గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |
|---|---|---|---|---|
| 2014-19 | July-2019నుండి | Jan-2022నుండి | Jan-2023నుండి | Jan-2024నుండి |
| రూ.1,000 | రూ.2,250 | రూ.2,500 | రూ.2,750 | రూ.3,000 |
| అరకొర పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ | చెప్పిన మాట మేరకు పెంచిన పెన్షన్ |

### పెన్షన్లపై నెలవారీ సగటు వ్యయం (రూ. కోట్లలో)

| గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |
|---|---|---|---|---|
| 2014-19 | July-2019నుండి | Jan-2022నుండి | Jan-2023నుండి | Jan-2024నుండి |
| రూ. 400 కోట్లు | రూ.1,384 కోట్లు | రూ.1,570 కోట్లు | రూ.1,776 కోట్లు | రూ.1,968 కోట్లు |
| అరకొర పెన్షన్లు | దాదాపు మూడున్నర రెట్లు పెంపు | దాదాపు నాలుగు రెట్లు పెంపు | దాదాపు నాలుగున్నర రెట్లు పెంపు | దాదాపు ఐదు రెట్లు పెంపు |

### పెన్షన్ లబ్ధిదారులు (లక్షల్లో)

| గత ప్రభుత్వంలో.. | జగనన్న ప్రభుత్వంలో.. | | | |
|---|---|---|---|---|
| 2014-19 | 2019 | 2022 | 2023 | 2024 |
| 39 లక్షలు | 52.17 లక్షలు | 62 లక్షలు | 64.45 లక్షలు | 66.34 లక్షలు |
| అతి కొద్ది మందికి | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. | అర్హులైన అందరికీ 100 % సంతృప్త స్థాయిలో.. |

గత ప్రభుత్వం ఎన్నికలకు 2 నెలల ముందు వరకు కేవలం నెలకు రూ.1,000 చొప్పున ఎన్నికలకు 6 నెలల ముందు వరకు 39 లక్షల మందికి సగటున ఖర్చు చేసిన మొత్తం నెలకు రూ. 400 కోట్లు మాత్రమే.. 5 ఏళ్లలో (60 నెలల్లో) చేసిన వ్యయం కేవలం రూ. 27,687 కోట్లు

**ఇచ్చిన మాట ప్రకారం మనందరి ప్రభుత్వంలో నెలకు రూ. 3,000 చొప్పున 66.34 లక్షల మందికి నెలకు సగటున ఖర్చు చేస్తున్న మొత్తం రూ.1,968 కోట్లు.. గడచిన 55 నెలల్లో జగనన్న ప్రభుత్వం పెన్షన్లపై చేసిన ఖర్చు రూ. 83,526 కోట్లు..**

| గత పాలనలో.. | మన పాలనలో.. |
|---|---|
| • పెన్షన్ కోసం వృద్ధులు, వికలాంగులు చాంతాడంత క్యూలలో గంటల తరబడి వేచి ఉండే దుస్థితి.. | • మరి నేడు.. రాష్ట్ర వ్యాప్తంగా 2.60 లక్షల గ్రామ/వార్డు వాలంటీర్ల ద్వారా రంచన్ గా ప్రతి నెలా 1వ తేదీ ప్రొద్దున్నే తలుపుతట్టి, గుడ్ మార్నింగ్ చెప్పి మరీ చిరునవ్వుతో లబ్ధిదారుల గడప వద్దనే పెన్షన్లు అందజేత.. అది ఆదివారమైనా, సెలవు రోజైనా సరే.. |
| • పెన్షన్ల మంజూరులో లంచాలు, వివక్ష.. వీలైనంత మందికి లబ్ధి ఎలా ఎగ్గొట్టాలా అన్న కుతంత్రాలు.. గ్రామానికి ఇంతమందికే లబ్ధి అనే కోటాలు, కోతలు.. ఎవరైనా చనిపోతేనే కొత్తవారికి అవకాశం.. తమ వర్గం, తమ పార్టీ, తమ వారికే పెన్షన్లు.. అందులోనూ జన్మభూమి కమిటీలకు లంచాలు ఇస్తేనే.. వృద్ధులు, వికలాంగులు అన్న కనికరం కూడా లేకుండా వారి పెన్షన్లలో వాటా కొట్టేసిన వైనం.. | • నేడు కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలు, వివక్ష, ఆశ్రిత పక్షపాతానికి తావు లేకుండా అర్హులందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్ల మంజూరు.. అర్హులై ఉండి ఒకవేళ ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి మరో అవకాశాన్ని కూడా ఇస్తూ, ప్రతి ఏటా జూన్, డిసెంబర్ లలో బై యాన్యువల్ శాంక్షన్స్‌తో లబ్ధి అందజేత.. పెన్షన్ల మంజూరు కోసం మధ్య దళారీలు, పైరవీకారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.. ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పని లేదు. గ్రామ/ వార్డు సచివాలయాల్లో లబ్ధిదారుల జాబితాలు ప్రదర్శించి మరీ, సోషల్ ఆడిట్ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక.. అవ్వాతాతలు, అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలకు చేదోడు వాదోడుగా వాలంటీర్, సచివాలయ సిబ్బంది సేవలు..! లబ్ధిదారుల ఆత్మాభిమానం నిలబడేలా..!! |
| • 2014 -19 మధ్య వృద్ధాప్య, వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్ కేటగిరిలో ఒక్కో లబ్ధిదారుడు పొందిన మొత్తం రూ. 58,000.. | • వృద్ధాప్య, వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్ కేటగిరిలో ఒక్కో లబ్ధిదారునికి 2019-24 మధ్య అందించిన, అందిస్తున్న మొత్తం రూ.1,47,500.. గతం కంటే ఇది రూ. 89,500 అదనం.. |
| • దివ్యాంగుల పెన్షన్ అందుకున్న ఒక్కో లబ్ధిదారుడికి 5 ఏళ్లలో అందిన లబ్ధి కేవలం రూ. 58,500.. | • దివ్యాంగుల పెన్షన్ అందుకున్న ఒక్కో లబ్ధిదారునికి 2019-24 మధ్య అందించిన, అందిస్తున్న లబ్ధి రూ.1,82,000.. గతం కంటే ఇది రూ. 1,23,500 అదనం.. |




డా॥ ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు

శ్రీ. బూడి ముత్యాల నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు


జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

emptpy file:Layout 1 1/1/02 7:33 AM Page 1

సాహిత్యం ... ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-1-2024 సోమవారం సంపుటి : 29 సంచిక : 332, పేజీలు : 16 వెల : 6.50

పిఎస్‌ఎల్‌వి సి-58కు మొదలైన కౌంటడౌన్ 5లో
వేర్పాటువాద సంస్థ తెహ్రీక్-ఇ-హురియత్‌పై వేటు



2024 శుభాకాంక్షలు
కొత్త సంవత్సరం 2024 సందర్భంగా 'వార్త' పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



సిడ్నీలో కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

## ప్రపంచ వ్యాప్తంగా అంబరాన్నంటిన కొత్త సంవత్సర సంబరాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కొత్తసంవత్సరానికి స్వాగతం పలుకుతున్నామంటే ప్రజలందరిలోను ఎంతో ఉత్సాహం నెలకొంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు, యువత, చిన్నారులు అన్ని వర్గాల్లోను కొత్తసంవత్సరజోష్ రగులుతుంది. కొత్తకొత్త ఆశలతోప్రపంచ మానవాళి మొత్తం 2024 సంవంత్సరంలోనికి ప్రవేశించింది. గతసంవత్సర అనుభవాలను నెమరువేసుకుంటూ కొత్త సంవత్సరంలో మరింతగా ముందుకు కదిలివెళ్లాలన్న లక్ష్యాలతో యువత, మహిళ, అన్ని వర్గాలు కొత్తసంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా యువత, చిన్నారులు అన్నివర్గాలుకొత్త సంవత్సర జోష్‌లో నిండిపోయారు. మొట్టమొదటిసారిగా పసిఫిక్ దీవుల్లోని న్యూజిలాండ్‌కుసమీపంలోనే ఉన్న కిరిబాటి దీవుల్లోప్రారంభం అయినప్పటికీ న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్‌లో కొత్త సంవత్సర సంబరాలు అంబరాన్ని తాకాయి.ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, యూరోప్ దేశాల్లో అన్ని చోట్లా కొత్తసంవత్సర సంబరాలు ఆకాశాన్ని అంటాయి. క్రాకర్స్ పేల్చి కొందరు, మిఠాయిలు, చాక్లెట్లు పంచుకుంటూ మరికొందరు వీధుల్లోకి వచ్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రజలందరూ వీధుల్లోకి వచ్చి ఒకరినొకరు పలకరించుకునినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అలాంటిది భారత్‌కంటే ≫12

# అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్ హబ్‌లు

## ● ఆస్పత్రులలలో ఆధునిక వైద్య సేవలు ● హెల్త్ హబ్‌లలో 100 పడకల ఆస్పత్రులు నిర్మించేవారికి 5 ఎకరాల భూమి ఉచితం ● అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ ఆస్పత్రుల ఏర్పాటుకు సహకారం: సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని హెల్త్ హబ్‌లో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఉచితంగా 5 ఎకరాల భూమి ఉచితంగా అందిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో 16 హెల్త్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 ఏళ్లలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్ధతిలో కేటాయిస్తామన్నారు. వైద్య ఆరోగ్యరంగంపై సిఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నారు.ఈ క్రమంలో గ్రామీణ స్థాయిలో తీసుకుని వచ్చిన వైద్య సేవలతో పాటు అన్ని నగరాల్లో అందుబాటులోకి హెల్త్ క్లబ్బులఏర్పాటుకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు.ఈ సందర్భంలో సిఎం జగన్ ఇకపై ఆధునీక వైద్యం,సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా,రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు.

క్యాన్సర్,గుండె సంబంధిత చికిత్సలు,నెఫ్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడం ద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు. అవినీతి నిరోధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్ సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్‌టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూ తదతర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు.అవినీతికి సంబంధించిన అంశాలపై గత ఏడాది నవంబర్‌లో 14400 కాల్‌సెంటర్‌ను ప్రారంభించగా ఇప్పటి వరకు 44,999 కాల్స్ వచ్చాయని ముఖ్యమంత్రి జగన్‌కు ఎసిబి అధికారులు వివరించారు. ఇందులో అవినీతికి సంబంధించిన అంశాలు 2000 వరకు ఉండగా వీటిలో 1900లకు పైగా అంశాలను పరిష్కరించామన్నారు. 200 కాల్స్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. 35 కాల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఎసిబి అధి ≫12

# వికసిత్ భారత్ స్ఫూర్తితో కొత్త యేడాదిలోకి..

- 23లో సాధించిన విజయాలు అనేకం..
- మహిళా బిల్లు ఆమోదించాం..
- జి-20ని ఘనంగా నిర్వహించాం..
- 'చంద్రయానం' చేశాం..

మన్ కి బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** భారత్ ఈ యేడాదికాలంలో ఎన్నో ఘనతలు సాధించిందని, 2023లో దేశప్రజల్లో వికసిత్ భారత్ స్ఫూర్తి రగిలిందనిప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఈ ఏడాదిచిట్టచివరి మన్‌కీబాత్‌లో దేశప్రజలనుద్దేశించి ఆకాశవాణి ప్రసంగంచేసారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మహిళా బిల్లుకు ఈ యేడాదిలోనే ఆమోదంలభించిందని, భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. దీనిపై దేశప్రజలు సంతోషం వ్యక్తంచేస్తూ లేఖలు రాస్తున్నారని గుర్తుచేసారు. ప్రతిష్టాత్మక జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించామని ప్రస్తుతం భారత్‌లోని ప్రతి ప్రాంతం ఎంతో ఆత్మవిశ్వాసంతో నండి ఉందని అన్నారు. దేశప్రజల్లో వికాస, స్వయం సమృద్ధి భారత్‌స్ఫూర్తి రగిలిందని చెప్పారు. 2024లోనూ దాన్ని కొనసాగించాలని పిలుపుని ≫12



## 16వ ఆర్థికసంఘం చైర్మన్‌గా పనగారియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** నీతి ఆయోగ్ మాజీ వైస్‌ఛైర్మన్ అరవింద్ పనగారియాను 16వ ఆర్థికసంఘం ఛైర్మన్‌గా కేంద్రం నియమించింది. ఆయనతోపాటు రిత్విక్‌రంజనం పాండేను కమిషన్ కార్యదర్శిగా నియమించింది. 16వ ఆర్థికసంఘం టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారథ్యంలోని కేంద్ర కేబినెట్ గతనెలలో ఆమోదించింది. ఐదేళ్లకాలానికి అంటే 2026-27నుంచి 2030-31వరకూ ఉన్న కాలానికి సంబంధించిననివేదికను 2025 అక్టోబరు 31వ తేదీలోగా రాష్ట్రపతికి కమిషన్ అందచేయాల్సి ఉంటుంది. కేంద్రం రాష్ట్రాలమధ్య పనున్నల పంపిణీ, ఆదాయం పెంపుదలకు సంబంధించిన చర్యలను ఆర్థిక సంఘం సూచిస్తుంది. ఫైనాన్సింగ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోసం ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లపై కూడా సమీక్ష జరుపుతుంది. కేంద్ర రాష్ట్ర ఆర్థికసంబంధాలపై సలహాలు ఇచ్చే రాజ్యాంగ పనయవస్థగా ఫైనాన్స్ కమిషన్ ఉంటుంది. కాగాప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో ≫12

# పవన్‌కు రాష్ట్రంలో ఓటు హక్కేలేదు..

## సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన ఆయనకు ఏం ఉంది?

## పేదలకు చంద్రబాబు చేసిందేమిటి?: మంత్రి జోగి రమేశ్



**విజయవాడ,డిసెంబరు 31, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఆంధ్రప్రదేశ్‌లో ఓటు హక్కేలేదని గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ ఆరోపించారు. పవన్‌ను చూస్తుంటే ఆయనకు ఏ సంక్షేమ కార్యక్రమంపై అవగాహన లేదన్నారు.చంద్రబాబు,ఆ పార్టీ నేతలు ఫీడ్ చేస్తే తాను చేసే ఆరోపణలో నిజం ఉంది లేనిది తెలుసుకోరన్నారు.తన అయిదేళ్ల పాలనలో పేదలకు గజం భూమికూడా ఇచ్చిన చరిత్ర చంద్రబాబుకు లేదన్నారు.సిఎం జగన్ 32లక్ష మంది పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చారు.15లక్షల ఇళ్లు జగనన్న కాలనీలో ఇచ్చారన్నారు.ఇవి ఏమీ పట్టవన్నారు, ఆయనకు రాష్ట్రంలో ఆధార్ కూడా లేదన్నారు. చంద్రబాబుకు ఆయన తాబేదారుగా పనిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అభివృద్ది కార్యక్రమాలపై పవన్‌కు కనీస జ్ఞానం కూడా లేదని, అందుకే ప్రధానికి లేఖ రాశారని చెప్పారు. ఈమేరకు మంత్రి జోగి రమేశ్ ఆదివారం తాడేపల్లి లోని వైఎస్సార్సీ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎపిలో జరిగిన అభివృద్ధి దేశంలోని మరే రాష్ట్రంలోనూ జరగలేదని మంత్రి జోగి రమేశ్ చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా ఇళ్ల పట్టాలు ఇచ్చినా చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు కనిపించలేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు కోసం పవన్ ఏ గడ్డయినా తింటారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అక్కాచెల్లెమ్మల సొంతింటి కల నెరవేర్చిన ప్రభుత్వం తమదని, 21 లక్షల మందికి ఇళ్లు కట్టించి ఇస్తున్నామని చెప్పారు. పవన్‌కు బుర్ర లేదని, కనీస జ్ఞానం లేదని మండిపడ్డారు. అదే ఉండుంటే స్కిల్ డెవలప్ మెంట్ స్కాంపై ప్రధానికి లేఖ రాసేవాడని మంత్రి జోగి రమేశ్‌చెప్పారు. పద్నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు ఏం చేశారో ప్రశ్నించావా అంటూ నిలదీశారు.



# రాష్ట్ర దశ, దిశ మార్చే సమగ్ర మేనిఫెస్టో త్వరలో వెల్లడి

## - చంద్రబాబు నాయుడు

**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు ప్రజలకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో, కొత్త విశ్వాసంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. గతించిన కాలం దుర్భరంగా ఉన్నపుడు ఆ చేదు జ్ఞపకాలు త్వరగా మరచిపోవాలని, అలాంటి రోజులు మళ్లీ వెంటాడకుండా జాగ్రత్త పడాలని, మంచి రోజుల కోసం మంచి నిర్ణయాలు తీసుకోవాలని నూతన సంవత్సర ఆరంభంలో సంకల్పిస్తామ న్నారు.. నాలుగున్నరేళ్ల నరకానికి పరాకాష్ట 2023లో ప్రత్యక్షంగా అనుభవించామని, భరించామని తెలిపారు. 'ఒక్క అవకాశం' అని ప్రాధేయపడితే నమ్మి, అర్హతలేని వారిని అందలమెక్కిస్తే జరిగిన నష్టాన్ని మనమందరం కళ్లారాచూశామని, అందుకే ఒక కొత్త ఆశతో, కొత్త సంకల్పంతో కొత్త ≫12

# భారీగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలు

## రాష్ట్రంలో యేటేటా పెరుగుతున్న ఉద్యోగాల కల్పన

## ఎంఎస్‌ఎంఇల ద్వారా 12.29 లక్షల మందికి ఉపాధి

## కేంద్ర మంత్రి భానుప్రతాప్ సింగ్ వర్మ

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పించే సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఇ) ఏర్పాటుకు సిఎం వైఎస్ జగన్ తీసుకున్న చర్యలు కార్యాచరణలో మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ఎంఎస్‌ఎంఇల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగాల కల్పన ఏటేటా భారీగా పెరుగుతోందని కేంద్ర ఎంఎస్‌ఎంఇల శాఖ సహాయ మంత్రి భానుప్రతాప్ సింగ్‌వర్మ ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. 2021-22వ ఆర్థిక సంవత్సరంలో ఎపిలో ఎంఎస్‌ఎంఇల ద్వారా 12,29,335 మందికి ఉద్యోగాలను కల్పించగా. 2022-23లో ఏకంగా 27,27,273 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు కేంద్ర మంత్రి భానుప్రతాప్‌సింగ్ తెలిపారు. ఎంఎస్‌ఎంఇల ద్వారా అత్యధిక ఉద్యోగాల కల్పనలో దేశంలోనే ఎపి 7వ స్థానంలో నిలిచిందని ఆయన వెల్లడించారు. వైఎస్ జగన్ పాలనలోని ఈ నాలుగున్న రేళ్లలో రాష్ట్రంలో కొత్తగా 5.06 లక్షల ఎంఎస్‌ఎంఇలు ఏర్పాటయ్యాయి. గత చంద్రబాబు ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రంలో 1,93,530 ఎంఎస్‌ఎంఇలు మాత్రమే ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ సంఖ్య 6,99,881కు పెరిగిందని కేంద్ర మంత్రి భానుప్రతాప్‌సింగ్ తెలిపారు. దేశంలో 2021-22లో 6,222 ఎంఎస్‌ఎంఇలు మూతపడగా. ఎపిలో 113 మాత్రమే మూతపడ్డాయని చెప్పారు. 2022-23లో దేశంలో 13,290 ఎంఎస్‌ఎంఇలు మూతపడగా ఎపిలో 261 మాత్రమే మూతపడ్డాయని వివరించారు. కోవిడ్ కష్ట సమయంలో సైతం ఎంఎస్‌ఎంఇల కార్యకలాపాలు నిలిచిపోకుండా సిఎం జగన్ రీస్టార్ట్ ప్యాకేజీ, వైఎస్సార్ నవోదయం తదితర పథకాలతో చేదోడువాదోడుగా నిలిచారు. అలాగే చంద్రబాబు హయాంలో ఎంఎస్‌ఎంఇలు, స్పిన్నింగ్ మిల్లులకు ప్రోత్సాహకాలు విడుదల చేయకుండా బకాయి పెట్టిన రూ.1,588 కోట్లను కూడా సిఎం జగన్ చెల్లించారు. మరో రూ.2,087 కోట్ల ప్రోత్సాహకాలనూ విడుదల చేశారు. సిఎం జగన్ అందిస్తున్న ప్రోత్సాహంతో భారీగా ఎంఎస్‌ఎంఇలు ఏర్పాటవుతున్నాయి. స్థానికులకు భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి.



## గమనిక

ఆదివారం అనుబంధం బదులుగా నేటి సంచికతో 2024 'వార్త' క్యాలెండర్ ఉచితంగా అందుకోండి.

-సర్క్యులేషన్ మేనేజర్

# ఆశల పల్లకిలో పార్టీల నేతలు

## ఎన్నికల్లో తలపడేందుకు పోటాపోటీగా యత్నాలు

## పలు స్థానాల్లో టిక్కెట్లపై వీడని టెన్షన్

## కొత్త సంవత్సరం 2024పై గంపెడు ఆశలు

**అనంతపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త బ్యూరో :**2023 సంవత్సరంకు గుడ్‌బాయ్ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నేతల్లో ముఖ్యంగా నేతలు, అభ్యర్థులు ఆశల పల్లకిలో తేలియాడుతున్నారు. టికెట్లు సంపాదించుకుని ఎన్నికల గోదాములో దిగేందుకు నువ్వా నేనా అంటూ తలపడేందుకు సిద్ధమవుతున్నారు. ప్రధానంగా వైసీపీ, టిడిపి పార్టీల్లో టికెట్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. కొత్త సంవత్సరంలో తమకు కలిసి రావాలని టికెట్లు సాధించుకుని ఎన్నికల్లో విజయం సాధించుకుని అభ్యర్థులు కొత్త సంవత్సరంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఎవరి ఆశలు ఏ మేరకు నెరవేరుతాయో.. ప్రజా నిర్ణయం.. ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై ఆధారపడి ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలతరుపున ప్రధానంగా టికెట్లు ఆశిస్తున్నవారు, టికెట్లు ఖరారైనవారి వివరాలను పరిశీలిద్దాం.. అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ విషయానికి వస్తే తాడిపత్రి శాసనసభ స్థానానికి టిడిపి టికెట్టు నియోజకవర్గ ఇన్‌చార్జ్ జెసి అస్మిత్‌రెడ్డి దాదాపు ఖరారైనట్లే. గుంతకల్లు శాసనసభ స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఈస్థానంలో టిడిపి నాయకులు ≫12

# నవ వసంతంపై సంతకం చేద్దాం

## - లోకేష్ ట్వీట్



**అమరావతి, డిసెంబరు 31, ప్రభాతవార్త ప్రతినిధి:** నవ వసంతంపై జన సంతకం చేద్దామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు..రాష్ట్ర ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ ఆదివారం సాయంత్రం ఆయన ట్వీట్ చేశారు. నవశకం వైపు నడుదానదమని, 2023కి వీడ్కోలు గతం కాదు గుణపాఠం అని పేర్కొంటూ, 2024కి స్వాగతం అని పేర్కొన్నారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో ఆయురారోగ్య ఆనందాలు నింపాలని ఆకాంక్షిస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

వార్త

అత్యాశ దుర్గుణమే అయినప్పటికీ తరచుగా అది గొప్పతనానికి దోహదం చేస్తుంది.

-జోసెఫ్ కన్రాడ్

# ట్రంప్‌కు అన్నీ అడ్డంకులే..!

ఎన్నికల్లో ఘోరపరాభవం తర్వాత అగ్రరాజ్యం మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ మళ్లీ అధికారంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారు.అయితే ఆయనకు అడుగడుగునా అడ్డంకులే ఎదురవుతున్నాయి.చివరకు న్యాయశాఖ నుంచి కూడా డొనాల్డ్ ట్రంప్‌కు కళ్లెంపడుతోంది. ప్రాథమిక బ్యాలట్‌ల నుంచి కూడా ట్రంప్ పోటీ చేసేందుకు వీలులేకుండా అడ్డంకులు ఎదురవుతున్నాయి. ప్రభుత్వ అధ్యక్ష ఎన్నికల ప్రాథమికస్థాయి బాలట్ నుంచే ట్రంప్‌ను తప్పిస్తున్నట్లు ప్రకటించడంతో ఇపుడు ఆయనకు ఎన్నికల్లో పోటీచేసేందుకు అన్ని అడ్డంకులు అధిగమించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయనే చెప్పాలి. అధికారంలో ఉన్నపుడు ఆయన చూపించిన దుందుడుకు తనం, కొన్ని దేశాలపట్ల వ్యవహరించిన తీరు, మరికొన్ని దేశాల్లో మొహరించిన సంకీర్ణ సేనలన్నింటినీ ఉపసంహరింప చేసుకోవడం వల్ల ప్రపంచ దేశాల్లో అగ్రరాజ్యం పట్ల చులకనభావం ఏర్పడిందనేది అమెరికా చట్టసభల ప్రతినిధుల ప్రధాన భావనగా ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ తానే పోటీ చేస్తానని, రిపబ్లికన్ అభ్యర్థిగా కూడా తానే పోటీ చేస్తానంటూ ట్రంప్ మళ్లీ తెరపైకి రావడం వెనువెంటనే ఆయనపై ఈ నిర్ణయాన్ని ప్రకటించడంతో ఆయన ఇప్పుడు పూర్తి నిరాశకు లోనయ్యారనే చెప్పాలి. రాజ్యాంగంలోని 14వ సవరణ సెక్షన్ మూడు ప్రకారం ప్రాథమిక స్థాయి బ్యాలట్ నుంచే ట్రంప్ అనర్హుడని తేల్చారు. అయితే పురాతన కాలంనాటి చట్టాన్ని అనుసరించి ట్రంప్ ఎన్నికల్లో పోటీచేసేందుకు వీలులేదన్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థిస్తుందా అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ. అమెరికా సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇపుడు ట్రంప్ భవిష్యత్తును నిర్దేశిస్తుందన్నది నిర్వివాదాంశం. రిపబ్లికన్లలోనే అత్యధికశాతం ట్రంప్‌ను వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ హయాంలో జాతివివక్ష ఆందోళనలు, క్యాపిటల్ హిల్స్‌పై దాడులు విధ్వంసం వంటివాటితోపాటు బైడెన్ కుమారుడు హంటర్‌బైడెన్‌పై విచారణకు మిత్రదేశంపై ఒత్తిళ్లు తీసుకురావడం, పలు మార్లు అభిశంసన తీర్మానాలను ఎదుర్కొనడం వంటివి ఇప్పుడు ఎన్నికల్లో పోటీచేసేందుకు ట్రంప్‌కు ప్రతిబంధకాలుగా మారాయనే చెప్పాలి. ప్రత్యేకించి క్యాపిటల్ హిల్స్‌పై దాడికేసుకు సంబంధించి ఆయన రాజ్యాంగంలోని సెక్షన్ మూడును అతిక్రమించారన్న అభియోగాలు ఎదుర్కొంటున్నారు. అదే ఆయన మళ్లీ శ్వేతసౌధం అధిపతి అయ్యేందుకు అడ్డంకిగా మారింది. అమెరికా చరిత్రలోనే ఎవ్వరికీ ఇలాంటి నిర్ణయం ఎదురుకాలేదు. అధ్యక్ష అభ్యర్థిని ఎన్నికల్లో పోటీచేయకుండా సెక్షన్ మూడును ఉపయోగించడం అనేది ఎప్పుడూ జరగలేదు. ఇపుడు ట్రంప్ తరపున న్యాయవాదులు కూడా ఇదే ప్రస్తావించి సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికా చరిత్రలో మాజీ అధ్యక్షుడు మళ్లీ ఎన్నికల్లో పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని 14వ సవరణలోని సెక్షన్3ను ఎప్పుడూ ప్రయోగించలేదని చెపుతున్నారు. గత ఎన్నికల్లో మైనే ప్రాంతం నుంచి ట్రంప్‌కు మెజార్టీ లభించింది. కొలరాడోలో మాత్రం 13 పర్సంటేజి పాయింట్లు నష్టపోయారు. ఏది ఎలా ఉన్నా దేశవ్యాప్తంగా ట్రంప్‌కు వ్యతిరేకంగా కొన్ని డజ్ల వ్యాజ్యాలు దాఖలయ్యాయి. సెక్షన్3 కింద ఆయన్ను తొలగించాలన్న డిమాండ్లే ఎక్కువ వినిపించాయి. వాస్తవానికి ఈ క్లాజును 1868లోనే చేర్చారు. ఓటమి చెందిన అభ్యర్థులు మళ్లీ వారి వారి స్థానాలకు పోటీచేసేందుకు ఈ సవరణ వెసులుబాటు కల్పిస్తోంది. అయితే క్యాపిటల్ హిల్స్‌పై దాడి తర్వాత ఈ సెక్షన్ మళ్లీ తెరపైకి వచ్చింది. దీనికితోడు కొలరాడో సుప్రీంకోర్టు డొనాల్డ్‌ట్రంప్ మరోసారి శ్వేతసౌధం పదవి చేపట్టేందుకు అనర్హుడని తేల్చిచెప్పింది. ఆ తర్వాత ఇపుడు మైనే డెమొక్రటిక్ సెక్రటరీ అదేరీతిలో తీర్పుచెప్పారు. ఈ రెండింటితోనే ఇపుడు ట్రంప్ తన భవిష్యత్తు నిర్ణయించుకునేందుకు సుప్రీంకోర్టులో దావా వేసారు. దీని ప్రకారం ప్రస్తుతం ఈ రెండు ఉత్తర్వులు కూడా పెండింగ్‌లో ఉన్నట్లేనని చెప్పుకోవాలి. ఒకవేళ సుప్రీంకోర్టు ఈ కోర్టు తీర్పులనే సమర్థించినట్లయితే ట్రంప్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడవుతారు. దీనికితోడు శతాధిక వర్ష పార్టీ అయిన రిపబ్లిక్ పార్టీ కూడా ట్రంప్ అభ్యర్థిత్వాన్ని పరిగణనలోనికి తీసుకోవడంలేదు. అయితే కోర్టు ఉత్తర్వులు లేకుండా ఏ రాష్ట్రాలనుంచయినా సరే ట్రంప్ ప్రాథమికస్థాయి బ్యాలట్ నుంచి తొలగించడానికి డెమొక్రటిక్ సెక్రటరీలకు అధికారాలు లేవు. ఇప్పుడు అదే అస్త్రంగా మలుచుకుని సుప్రీంలో ట్రంప్ పోరాటం చేస్తున్నారు. ఇప్పుడు ట్రంప్ తరపు న్యాయవాదులు సుప్రీంలో అధ్యక్షపదవి అభ్యర్థికి సెక్షన్3 అమలు కాదన్న వాదననే వినిపిస్తున్నారు. ఒకవేళ అన్వయింపచేస్తే అది కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమేనని చెపుతున్నారు. ఈ వాదన అంతా విచారణ కొలిక్కివచ్చేసరికి సుదీర్ఘ కాలవ్యవధిని తీసుకుంటుంది. అలాగే క్యాపిటల్ హిల్స్‌పై దాడి అన్న కేసులో ట్రంప్‌ను చేర్చినా రాజ్యాంగంలోని సెక్షన్ 3కిందకు రాదని చెపుతున్నారు. ప్రభుత్వం తరపున ప్రతినిధులు మాత్రం ట్రంప్ రెచ్చగొట్టడంవల్లనే క్యాపిటల్ హిల్స్‌పై దాడి జరిగిందన్న వాదనను తెచ్చారు. ఇప్పుడు ఒక్క కేసుతోనే ట్రంప్ రాజకీయ భవిష్యత్తు నిర్ధారణ అవుతుంది. మొత్తంగా పరికిస్తే అమెరికా చరిత్రలోనే ఒక మాజీ అధ్యక్షుడు మళ్లీ పోటీచేయకుండా ఉండేందుకు రాజ్యాంగంలోని ప్రత్యేక అధికరణాన్ని ప్రయోగించడం మొట్టమొదటిసారి అని చెప్పవచ్చు. సుప్రీం తీర్పు ట్రంప్‌కు ప్రతికూలం అయితే ఇక ఇక్కడితో ట్రంప్ రాజకీయ శకం ముగిసినట్లేనని చెప్పకతప్పదు.

అదృష్టం నుదుట లేదు మానవుడు చేసే కృషిలోనే ఉంది.



ఆస్కార్‌వైల్డ్

అధికారం నిలుపుకోలేని వారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యంకాదు.



జెఫర్‌సన్

# ప్రజావాక్కు



## ఇంత వివక్షా?

తెలంగాణలో ఉపాధ్యాయుల బదలీలు పదోన్నతులు ఊరించి ఊరించి ఎనిమిదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభించారు. గెజిటెడ్‌హెడ్‌మాస్టర్‌ల బదలీలు పూర్తి చేసి పదోన్నతుల వరకు వచ్చేసరికి ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రభుత్వ విభాగంలో జిహెచ్‌ఎమ్ ప్రమోషన్లు రెండు మల్టీజోన్‌లలో పూర్తిచేశారు. రెండో మల్టీ జోన్‌లో కోర్టుకేసు నెపంతో పక్కకు పెట్టారు. ఈలోపు పాత ప్రభుత్వం పోయి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కానీ రెండో మల్టీజోన్‌లో స్థానిక సంస్థల హైస్కూళ్లలో ఇంతవరకు ప్రమోషన్లు ఇవ్వలేదు. ఈ చర్య రెండో మల్టీజోన్‌లోని పాఠశాలల పట్ల, ఉపాధ్యాయుల పట్లవివక్ష చూపుతున్నారు. ఒకేరాష్ట్రంలో ఒకజోన్ వారికి ప్రమోషన్ ఇచ్చివేరొకజోన్ వారికి ఇవ్వకపోవడం రాజ్యాంగం కల్పించిన అవకాశాలను నిరాకరించడమే అవుతుంది.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## త్వరగా పూర్తి చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క,సారక్క మహా జాతర రెండు సంవత్సరాలకి ఒకసారి అంగరంగవైభవంగా జరుగుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో ఇక్కడికి వచ్చి అమ్మవార్లను దర్శించుకుని భక్తులు వారి మొక్కులను తీర్చుకుంటారు.మన రాష్ట్రంలో జరిగే అతిపెద్ద జాతర మేడారం. అయితే మేడారం జాతరకి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం 75కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ జాతర ప్రారంభం కావడానికి ఇంకా 55 రోజులు మాత్రమే ఉంది. కానీ ఇంకా పనులు ముందుకు సాగడం లేదు. రహదారుల నిర్మాణం, విద్యుత్ సౌకర్యాలు, మంచినీటి వసతుల పనులు పూర్తి కావాల్సి ఉంది.

-కె.శ్రావణ్,హైదరాబాద్

## ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు నిర్మూలించాలి

ఇటీవల కాలంలో ప్రపంచంలో ముఖ్యంగా మనదేశంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వలన పర్యావరణం దెబ్బతింటుంది. ప్లాస్టిక్‌కవర్లు, బాటిల్స్ వలన కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్లాస్టిక్ కవర్లలో తినుబండారాలు మిగిల్చి పారేయడం వలన అవి పశువులుతిని చనిపోతున్నాయి. అవిఅలాగే పేరుకొనిపోయి పర్యావరణం దెబ్బతింటుంది. కావునా ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, మునగాల, సూసూర్యాపేటజిల్లా

## అమలు చేయాలి

వివిధ నేరాలు చేసి కారాగారాల్లో శిక్షను అనుభవిస్తోన్న ఖైదీల పరిస్థితి ప్రస్తుతం చాలా దయనీయంగా మారింది.వీరికి కూడా బయట ఉంటున్న అందరిలాగే హక్కులు ఉంటాయి. కానీ ఇవేవి జైళ్లశాఖ అధికారులను పట్టించుకోవడం లేదు. ధనికులైన ఖైదీల అవసరాల విషయంలో అధికారులు వారికి అనుకూలంగా ఉంటూ, సాధారణ ఖైదీల విషయంలో అవమానీయంగా వ్యవహరిస్తున్నారని, అలాగే వీరికి ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు సరైన వైద్యం అందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి.భారత న్యాయ కమిషన్ ఈవిధమైన పరిస్థితులను మెరుగుపరిచేందుకు2017వ సంవత్సరంలో పలు సూచనలను చేసింది. పోలీసు అధికారులు అనవసరంగా వ్యక్తులను అరెస్ట్ చేయరాదని,మేజిస్ట్రేట్లు, ప్రాథమిక విచారణ జరపకుండా రిమాండ్ విధించరాదని పేర్కొంది.కానీ ఇవేవి మనదేశంలో ఉన్న జైళ్లల్లో అమలు కావడం లేదు.ఖైదీల భద్రత విషయంలో, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి. అలాగే వీరు శిక్ష పూర్తి చేసుకున్న అనంతరం సమాజంలో ఉపాధి కల్పించే అంశాల్లో నైపుణ్య శిక్షణ ఇవ్వడం, దూరవిద్య విధానంలో విద్యార్హతలు సాధించేలా ప్రోత్సహించడం జైలు అధికారుల బాధ్యత.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## ఉద్యమ కేసులు

మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 250 గజాల ఇంటి స్థలం ఇవ్వనున్నట్లు ప్రకటించడం చాలా సంతోషకరం. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఉద్యమ కారుడిపై నమోదు అయిన కేసుల వివరాలు, బైండ్ ఓవర్ కేసులు. రైల్వే కేసులు, కోర్టు కేసులు, జైల్ బరో కేసుల వివరాలను ఉద్యమకారుల వివరాలను ప్రతి పోలీస్ స్టేషన్ ద్వారా ప్రభుత్వం సేకరించి వారికి న్యాయం చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా

## విమర్శలు తగవు

అధికారంలోకి వచ్చిన వెంటనే చెప్పినవన్నీ చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చటం ఎవరికి సాధ్యంకాదు.అందుకు సమయం పడుతుంది.ఆ తరువాత విమర్శలు చేయాలి.ప్రభుత్వాన్ని నిలదీయాలి.కాని అలా ఎప్పుడూ జరగడం లేదు. ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన పార్టీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

--ఎన్.శర్మ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# ఊహకందని భారత్ 2024 రాజకీయ చిత్రపటం

**ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి.**



రావులపాటి సీతారాంరావు

భారతదేశ రాజకీయ ముఖచిత్రం 2024 సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదన్న విశ్లేషణ తలబెట్టినప్పుడు ఇప్పుడున్న పరిస్థితులలో ఉత్తరభారతంలో బిజెపి గట్టిగానే, దాదాపు గెలుపు గుర్రం మీద స్వారీ చేస్తున్న దాఖలాలు మొన్నటి మూడు రాష్ట్రాలలోని విజయాలు తెలియచేస్తున్నాయి. అయితే రాబోయే సార్వత్రిక ఎన్నికలు, ముఖ్యంగా లోక్‌సభ ఫలితాలు, ఏవిధంగా ఉండబోతాయన్న దానికి సమగ్ర అవగాహనతో కూడుకున్న విశ్లేషణ తప్పకుండా అవసరం ఉంటుంది.ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అదే మాదిరి ఉంటాయన్న అంచనాలు చాలాసార్లు తప్పిపోయిన చరిత్ర మనదేశ రాజకీయాలకు ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రిపీట్ అవుతాయని బిజెపి మిత్రపక్షాలు ఆశాజనకంగా ఉన్నాయి.అయితే అప్పటి బిజెపికి ఉన్న మిత్రపక్షాలు కొన్ని దూరమయ్యాయి. కొన్ని సందిగ్ధంలో ఉన్నాయి. యాంటీ ఇన్‌కంబెన్సీ ఫాక్టర్ కూడా పరిగణనలోకి తీసుకున్నప్పుడు మిశ్రమ ఫలితాలు వస్తాయేమోనన్న భయం కూడా పాలకపక్షానికి ఉంది. మోడీ హవా ఉందా అంటే జవాబు చెప్పడం కష్టం. హవాలనేవి ఎన్నికల తర్వాతనే తేలుతాయి. ముందర 'హవా'ల అంచనా సాధ్యపడదేమో! కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమిని ఎంత వరకు విజయతీరాలకు తీసుకొనిపోతుందో చెప్పడం కష్టం! దక్షిణ భారతంలో మొన్నటి తెలంగాణా విజయంతో ఊపిరి పీల్చుకొనే అవకాశం రాజకీయంగా లభించినా, తన ఏలుబడిలోని రాష్ట్రాలు కోల్పోవటం తీవ్రమైన పరిణామంగానే భావించకతప్పదు. కర్ణాటక, తెలంగాణ కాంగ్రెసు ఖాతాలో పడ్డాయి. దక్షిణ భారతంలో అనుకూల పరిస్థితులు కనపడుతున్నాయి.కానీ తమిళనాడు,కేరళలో రాజకీయ పరిణామాలు సరిగ్గా అంచనా వేయడం కష్టం.సామ,దాన భేద దండోపాయాలు తన పార్టీ స్వలాభం కోసం ఉపయోగించుకోవడంలో మోడీ ఎవరికీ తీసిపోడు.నిజానికి ఒక ఆకు ఎక్కువే చదివిన రాజకీయ స్వలాభాపేక్ష పరుడిగా లెక్కించక తప్పదు. సంకోచం లేకుండా ఇన్‌కంటాక్స్ సి.బి.ఐలతోపాటు ఇ.డీని ప్రతిపక్షాలను రానున్న ఎన్నికల దృష్ట్యా కట్టడి చేయడం బిజెపి పార్టీ ఎడతెరపి లేకుండా చేస్తూనే ఉంది. అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న కేంద్ర పాలకులు విభజించి, కొందరు బలమైన నాయకులను తమలో కలుపుకోవడానికి ఏమాత్రం వెనుకంజ వేయడం లేదు. తెలంగాణలో కెసిఆర్‌తో పిల్లీ-ఎలుక ఆట ఆడినా, ఫలితం దక్కకపోవడం పరిగణించాల్సిన విషయం. తమిళనాడులో మంత్రుల మీద రెయిడ్స్,అరెస్టులు, డి.యం.కే పార్టీని బలవంతుడైన స్టాలిన్‌ను గూడా భయపెట్టే పరిస్థితులు కల్పించబడుతున్నాయి. ఢిల్లీలో కేజ్రీవాల్ తన డిప్యూటీ సియం అరెస్టుతో బాటు రిలీఫ్ లేని జైలు నివాసంతో బెంబేలు ఎత్తే పరిస్థితి ఏర్పడింది.మహారాష్ట్రలో శివసేనను దాదాపు కాళ్ల బేరానికి తెచ్చే ఏర్పాటు అనేకరకాల వ్యూహాలతో చేసినా చీల్చబడ్డ శివసేనకు ప్రజల మద్దతు, సానుభూతి ఎంతవరకు లభ్యపడిందో ఎన్నికల తర్వాత గానీ తెలియదు. వెస్ట్ బెంగాల్ సి.యం మమతా బెనర్జీ, మోడీని ఎదిరించి పోరాడుతున్నది కానీ అక్కడ కూడా కేంద్ర ప్రభుత్వం సంస్థల వినియోగంతో ఆమె పోరాటపటిమ మోడీని ఎంతవరకు నిలవరిస్తుందో చెప్పడం కష్టం. అయితే ద్విపక్షాలు కలిసి పోరాడుతాం అని బయటకు చెబుతున్నా క్షేత్రస్థాయి నిర్ణయాలు అందుకుఅనుగుణంగా లేవు.ఎవరు అవునన్నా, కాదన్నా, నెహ్రూ కుటుంబానికి దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక స్థానం ఉంది. అనేక



రకాల ఇబ్బందులు బిజెపి పార్టీ, అధికారం నిలుపుకోవడం కోసం తలపెటుదుతున్నప్పటికీ కాంగ్రెసు పార్టీ దాదాపు 20 శాతం ఓటు బ్యాంకు ఇంచుమించు కొన్ని రాష్ట్రాల్లో అన్ని ఎన్నికలలోనూ నిలబెట్టుకుంటూనే ఉంది. హెచ్చుతగ్గులు, గెలుపు ఓటములు పరిస్థితులకు అనుగుణంగా మారుతుండొచ్చు. కానీ ఇతర ప్రాంతీయ పార్టీలూ, విపక్షాలూ, కాంగ్రెసు నాయకత్వాన్ని బిజెపిని ఒకేసారి సవాలుచేసి విజయాన్ని సార్వత్రిక ఎన్నికలలో హస్తగతం చేసుకొనే అవకాశం ఏ మాత్రం లేదు. ఈచిన్నపాటి అంచనాను ప్రతిపక్షాలు పరిగణనలోకి తీసుకోకుండా విజయం కనుచూపుమేరలో కనపడకున్నా, తమ పక్షంనుంచే ప్రధానమంత్రి కావాలని బయటకు చెప్పకుండానే బేరసారాలు చేయడం, రాజకీయ అపరిపక్వతనూ, అవగాహనలేని ఆశనూ బహిర్గతం చేస్తున్నాయి. కొంత తగ్గి కాంగ్రెసు పార్టీ 'ఇండియా' కూటమి ఐక్యత కోసం మొదట్లో పనిచేసింది. కానీ పోను పోను స్వలాభ రాజకీయాలు కూటమిలో పెచ్చుమీరటంతోతాడోపేడో తేల్చుకోవాల్సిన పరిస్థితి తమ పార్టీ అస్తిత్వం కోసం ఏర్పడింది. ఎన్నాళ్ల నుంచో రాజకీయాలు చేస్తున్న మహారాష్ట్ర శరద్ పవార్, వెస్ట్‌బెంగాల్ మమత, ఢిల్లీ కేజ్రీవాల్ ప్రతిపక్షాల ఐక్యత విషయంలో ఒకడుగు ముందుకు రెండు అడుగులు వెనక్కు వేసి మరింత గజిబిజిని సృష్టిస్తున్నారు. వాళ్ల ప్రాంతీయంగా కొన్ని లాభాలు పొందినా కేంద్రంలో 2024లో బిజెపి మిగిలిన ఎన్డీయే పక్షాలు అధికారంలోకి వచ్చి మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతే 2029 నాటికి వారి పార్టీలకు మరింత గడ్డుపరిస్థితులను కల్పించి రాజకీయ చిత్రపటంలో ఆ పార్టీలు కనుమరుగయ్యేలా చేసినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేనేలేదు. ఇహ నితీష్‌కుమార్ బీహార్‌కు వస్తే ఎంతో అనుభవం కలిగి సామర్థ్యం ప్రదర్శించిన నితీష్ ఇప్పుడు ఏంచేస్తున్నాడో, ఏం చేయబోతున్నాడో ఎవరికీ అర్థం కావడం లేదు. జనతాదళ్ పార్టీని నడిపించే తీరు విమర్శలకు దారితీస్తున్నది.ఈ మధ్యకాలంలో ఎక్కువగా కోపతాపాలు ప్రదర్శించడం, వెనువెంటనే క్షమాపణలు చెప్పడం, పాత, కొత్త రాజకీయ మిత్రులను తేడాలేకుండా దునుమాడటం నితీష్‌కు నిత్యకృత్యంగా మారింది. కొత్తగా ఆయన రాష్ట్రంలో ఇంగ్లీషు భాష పట్ల వ్యవహరించే తీరు పెక్కు విమర్శలకు దారితీస్తున్నది.ఇండియా కూటమి సమావేశంలో హిందీ ఉపన్యాసం తర్జుమా ఇంగ్లీషులో కావాలని తమిళనాడు ఎంపి బాలు అడిగినందుకు కుమార్ పెద్ద ఉపన్యాసమే ఇచ్చి జాతీయ భాషహిందీ కాబట్టి అందరూ నేర్చుకోవాలని చెప్పడం, దక్షిణ దేశం రాజకీయ నాయకులను ఇరుకున పెట్టింది.నితీష్ కావాలనే 'యాంటీ ఇంగ్లీషు స్టాండ్' తీసుకున్నట్లుగా కనపడుతున్నది. ఒక విధంగా బిజెపినుంచి విడిపోయిన తర్వాత ఆర్‌జెడి (రాష్ట్రీయ జనతాదళ్) సహకారంతో ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.ప్రస్తుతంముఖ్యమంత్రి పదవిని ఆర్నెల్ల తర్వాత ఇస్తామని ఇవ్వకపోవడంతో ఆర్‌జెడి, డిప్యూటీ సియం తేజస్వీ యాదవ్ ఒత్తిడిని అధిగమించడానికి ఇలాంటి 'ట్రిక్స్' ప్రయోగిస్తున్నాడేమోనన్న సందేహం కూడా చాలా మంది రాజకీయపండితులకు కలుగుతున్నది. యాంటీ ఇంగ్లీష్ ప్లాంక్‌ను అప్పటి తమ నాయకుడు రామ్‌మనోహర్ లోహియా, కర్పూరీ థాకూర్ అవలంభించినట్లుగానే గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ విధంగా అవలంభిస్తున్నారా అన్న ఆలోచన కూడా చాలా మంది బీహారీలకు వస్తున్నది. ప్రధానమంత్రి అభ్యర్థిగా ముందువరసలో ఉన్న నితీష్ రాజకీయ పరిస్థితులను అదుపుచేయలేక బలహీనపడుతున్న విషయం స్పష్టంగా అవగతమవుతున్నది. ఇండియా రాజకీయ కూటమిలోని బలమైన నాయకులు ఏకతాటి మీద లేకుండా తలోమాట అనడం. వాస్తవానికి బిజెపి కూటమిని బలపరుస్తున్నదనే చెప్పవచ్చు. అయితే ప్రజలు ప్రజాస్వామ్య పరిధిలో అనూహ్యంగా ఎన్నికలలో స్పందించి అంచనాలను తలకిందులు చేయడం మన దేశంలో దాదాపు ప్రతిఎన్నికలలోనూ జరుగుతున్నది. తెలంగాణ ఫలితాలుఅందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.రాహుల్ గాంధీ జోడోపాదయాత్ర కొంతమేర అతని ఇమేజిని పెంచిన మాట వాస్తవం.మరో యాత్రకు సన్నద్ధదవుతున్న తరుణంలో ఏమేర కాంగ్రెసు పార్టీ బలపడుతుందో చూడాల్సి ఉంది. అదే విధంగా ప్రియాంక గాంధీ కూడా ఎన్నికల సమయంలో ప్రముఖపాత్ర పోషించే అవకాశం ఉంది. ఆమె మీద బిజెపి పార్టీ వెనుక ఉండి కేసులు పెట్టిస్తున్నదనే ఆరోపణ కూడా వినిపిస్తున్నది. ఇండియాలోని ఓటర్లు ఎక్కువగా ఆడవారికి కష్టకాలంలో సానుభూతి చూపిస్తారు. అలాంటి సానుభూతే రానున్నఎన్నికల్లో ఓటర్లు ప్రియాంకకు చూపిస్తే ఫలితాలు కాంగ్రెసుపార్టీకి అనుకూలంగా ఉన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. పార్లమెంట్ మీద దాడి, 370 ఆర్టికల్ తీర్పు మీద చెలరేగిన రాజకీయ దుమారం. ఫారిన్ పాలసీలో మనదేశం తప్పటడుగులు లాంటివి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. 2024 భారతదేశ రాజకీయ చిత్రపటం కొంచెం గజిబిజిగా ఊహకందని విధంగానే ఉంది. అందుకే వేచి చూడాలి. •

# మత్తుమందులు జ్ఞానశూన్యానికి మూలమా?


కత్తి పద్మారావు

భారతదేశంలో నేడు మతం మత్తులో, మాదకద్రవ్యాల మత్తులో కులోన్మాద మత్తులో కునారిల్లుతుంది.దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన యువత మాదకద్రవ్యాలు స్వీకరించి మతిని పోగొట్టుకుంటున్నది. అంటే దాని మూలాన్ని మనం వెతకవలసిన అవసరం ఉంది. మాదకద్రవ్యాలు స్వీకరించి మత్తులో కొట్టుమిట్టాడుతూ కుటుంబానికి, సమాజానికి క్షోభ తెస్తున్నవారు కూడా స్వేచ్ఛగా ఈ కార్యక్రమాలను నిర్వహించడానికి కారణం.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి వల్లే ఇబ్బడిముబ్బడిగా నల్లధనం సంపాదించిన కుబేరుల పిల్లలు మత్తు మందులను స్వీకరిస్తున్నారు. తర్వాత మత్తుమందు వ్యాపారులుగా మారుతున్నారు. ఇకపోతే మయన్మార్ ప్రపంచంలో రెండో అతిపెద్ద నల్లమందు ఉత్పత్తిదారు. సింథటిక్ మత్తుమందులు అక్కడ భారీగా తయారవుతున్నాయి. థాయ్‌లాండ్, లావోస్, మయన్మార్‌లు మాదకద్రవ్య స్వర్ణ త్రిభుజిగా పేరు గాంచాయి.ఈశాన్య భారతంలోని మణిపూర్, మిజోరం, నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్‌లకు మయన్మార్‌తో 1,648 కిలోమీటర్ల మేర సరిహద్దు ఉంది. సరైన పహరా లేని ఈ సరిహద్దు అక్రమ చొరబాట్లకు అనుకూలంగామారింది. భారత్, మయన్మార్‌ల మధ్య జరిగిన తెగలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించడానికి ఒప్పందం ఉంది. దానివల్ల మయన్మార్ తెగలు సరిహద్దు నుంచి 16 కిలోమీటర్ల దూరం వరకు భారత్‌లోకి వీసా లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతుంది.మయన్మార్ సైనిక ప్రభుత్వంపై తిరుగుబాటు శక్తులు దాడులు చేస్తున్నాయి. దాంతో సరిహద్దుపై సైన్యం పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరించలేకపోతోంది. మరిన్ని ప్రాంతాలకు తిరుగుబాటు విస్తరించడంతో సైన్యం దేశంలో తీవ్రనిర్బంధం అమలు చేస్తోంది. ఈ అస్థిర పరిస్థితులు భారత్‌కు సమస్యలు తెచ్చిపెడుతున్నాయి. తిరుగుబాటు అణచివేసే క్రమంలో మయన్మార్ సైన్యం పెద్ద ఎత్తున జనమరణాలకు దిగుతోంది. రోహింగ్యాల ఊచకోతకు పాల్పడుతోంది. నిజానికి భారతదేశంలో మత్తుమందులు, మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్‌లు ఎంతోమంది యువకుల ఊపిరితిత్తులను మూత్రపిండాలను, గుండెను, రక్తనాళాలను ధ్వంసంచేస్తున్నాయి.ఇప్పటి యువకులకు ఒంటరితనం పెరిగింది.కారణం వారి తల్లిదండ్రులు వారికి సమయం ఇవ్వట్లేదు. ఎవరికోసం డబ్బు సంపాదించుకుంటున్నారో వారికోసమే సమయం ఇవ్వకపోవడం వల్ల వారు మత్తుమందులకు బానిసలై వారి ఆరోగ్యం శిథిలమవుతుంది. తల్లిదండ్రులు అంటే పిల్లలకు ఎంతో ప్రేమ.వారికి వీరు మొదటి టీచర్.అటువంటి తల్లిదండ్రులు ఎవరి వ్యాపకంలో వారు ఉండి, ధన సంపాదన కాంక్షతో పిల్లల్ని నిర్లక్ష్యం చేయడంవల్లే యువత మత్తు మందుల్లోకి జారబడుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లలే ప్రధానమైన సంపద అనుకోవాలి.నిజానికి మత్తుమందులు, మద్యం ఒక అలవాటు మాత్రమే.ఈ అలవాట్లు మాన్పించగల శక్తి తల్లికే ఉంది.అందుకు తల్లి ఇప్పటి పిల్లల వ్యక్తిత్వం మీద దృష్టి పెట్టాలి.ఒక బిడ్డ పుట్టినప్పుడు ఆశిశువుని ఎలా రక్షించుకోవాలనే తపన ఆమెకు ఉంటుంది. పురుషులు ఎక్కువగా వైద్యశాస్త్రం రాయడంవల్ల స్త్రీలకు అన్యాయంజరిగింది.ముఖ్యంగా గ్రంథాలయాలు,సైన్స్ ల్యాబ్‌లు,విజ్ఞాన కేంద్రాలు,మ్యూజియంలు,పార్కులు,మొబైల్ గ్రంథాలయాలు,ప్లేగ్రౌండ్స్ వంటివి రూపొందించాలి.విజ్ఞాన శాస్త్రరంగం విస్తరిస్తే ఈ బలహీనతలు తగ్గుతాయి. నిజానికి విజ్ఞాన శాస్త్రరంగంలో మనకుతెలియని అంశాలెన్నో ఉంటాయి. ఆ తెలియని అంశాలను మన ఊహాగానాలతో పూరించుకొనటం వల్ల విజ్ఞాన పరిమితులు తొలగిపోవు.అయితే 19వ శతాబ్ద మధ్య కాలం నాటికి పెంపొందిన శాస్త్ర సంచయస్థాయి ఈ ఊహాగాన పద్ధతిని సవాలు చేసింది. ప్రకృతి పరిణామాన్ని మానసిక అనుమానంద్వారా లేక తర్కం ఆధారంపై మాత్రమే వివరించే పాత విధానాన్ని శాస్త్రీయ విజ్ఞానం మార్చివేసింది.జ్ఞానసూరులు ఎక్కడో లేరు మనలోనే ఉన్నారు. మతం, మత్తు వ్యసనాన్ని అధిగమిద్దాం. •

# రాక్షస క్రీడ ర్యాగింగ్‌ను అరికట్టలేరా?

డి.జె. మోహన రావు

డిసెంబర్ 23వ తేదీన వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరగడం చాలా దారుణమైన విషయం. ఈ ఘటనలో 81మంది విద్యార్థులు సస్పెన్షన్ అయ్యారు. ఆది మానవుడి నుండి నాగరికత సమాజంలోకి మనిషి అడుగు పెట్టినా బుర్రలో ఎక్కడో దాగి ఉన్న పైశాచిక బుద్ధి అనుకూల పరిస్థితులలో బయటకు వచ్చి బుసలు కొడుతుంది.ఎదుటివారి నిస్సహాయక పరిస్థితే ఇవతలి వాడికి అనుకూల పరిస్థితి.విద్యార్థుల స్థాయిలో ఇదిర్యాగింగ్ రూపంలో బయపడుతుంది. ర్యాగింగ్ ఓ పైశాచిక క్రీడ. సూక్ష్మంగా చెప్పాలంటే ర్యాగింగ్ అనేది ఎదుటివాడిని ఇబ్బంది పెట్టి దానినిచూసి ఆనందపడే ఒక పాశవిక చర్య. ర్యాగింగ్ అనగా కళాశాలల్లో సీనియర్ విద్యార్థులు కొత్తగా వచ్చిన విద్యార్థులకు మనస్థాపం కలిగించే రీతిలో ప్రవర్తించడం. మన దేశంలోని ఉన్నత విద్యావ్యవస్థలో ర్యాగింగ్ అనేది కలవరపెట్టేదనేది వాస్తవం. దీని వలన అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయి. వేలాది మంది తెలివైన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతున్నాయి.లోతుగా చూస్తే ఇది జూనియర్లపై వివక్షత చూపడమే.ఈ వివక్షత అనేది రంగు, జాతి,మతం, కులం, లింగం,ప్రాంతీయత, పుట్టిన ప్రదేశం, నివాసస్థలం, ఆర్థిక నేపథ్యం వంటి అనేక రూపాలలో ఉంటుంది. జూనియర్ శారీరకంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా అధికస్థాయిలో ఉంటే ర్యాగింగ్ చేయడానికి భయపడతారు. ఏంత తెలివితేటలు ఉన్నా కూడా బలహీనులే బలవుతున్నారు.ఒక్కోసారి ఈ వేదనను భరించలేక తగు సమయంలో పరిష్కరించేవారు లేక ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఈ ర్యాగింగ్‌లో శారీరక హాని లేదా ఆరోగ్యానికి లేదా వ్యక్తికి ఏదైనా ఇతర ప్రమాదం కలిగించే చర్యలు ఉంటాయి. ఈ ర్యాగింగ్‌కు ఓ రిషితేశ్వరి, ప్రీతి లాంటి వారు ఎంతో మంది బలయ్యారు. ఏకే గంగూలీ నేతృత్వంలోని ధర్మాసనం 'అందరూ ఒకే విధమైన మనస్తత్వంలో ఉండరని, కొందరు అత్యంత సున్నిత మనస్కులై చిన్నపాటి విషయాలకే ఉద్రేకానికి గురవుతుంటారు'అని పేర్కొంది. డెబ్బైవ దశకం చివరిలో ఒకప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాలలో ఇద్దరు ఫ్రెషర్లు మరణించిన తరువాత భారత ప్రభుత్వం దేశంలో ర్యాగింగ్‌ను నిషేధిస్తూ మొదటిసారి నోటిఫికేషన్‌ను జారీచేసింది.ర్యాగింగ్‌ను అరికట్టేందుకు విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయాలని విశ్వజాగృతి మిషన్ దాఖలు చేసిన పిల్‌పై గౌరవనీయులైన సుప్రీంకోర్టు 1999లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ని



కోరడంతో న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కేపీఎస్‌ఉన్ని ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు యూజీసీ నలుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది.ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా సున్నితత్వం కోసం చేపట్టాల్సిన పలు చర్యలు కమిటీ సిఫార్సు చేసింది.విద్యార్థులను ర్యాగింగ్ వ్యతిరేక కార్యకలాపాలకు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. ర్యాగింగ్‌ను అరికట్టడంలో విఫలమైన సంస్థలను అడ్మిషన్లకు దూరంగా ఉంచాలని కూడా సూచించింది. విద్యార్థుల అడ్మిషన్ రద్దు నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించే వరకు శిక్షలు విధించాలని ఈ కమిటీ సూచించింది. తీవ్రతను బట్టి మూడు సంవత్సరాల వరకు కఠినకారాగార శిక్ష విధించవచ్చని తెలిపింది.2006లో గౌరవ సుప్రీంకోర్టు ర్యాగింగ్‌ను నిరోధించడానికి మార్గాలు, పద్ధతులను సూచించడానికి సి.బి.ఐ డైరెక్టర్ డాక్టర్ ఆర్.కె. రాఘవన్ ఆధ్వర్యంలో మరొక కమిటీని ఏర్పాటు చేసింది.కమిటీ పలు కీలక పరిశీలనలు చేసింది. పాఠశాల దశనుంచే మానవీయ విలు వలను పెంపొందించడంలో మన వైఫల్యం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుంది.ర్యాగింగ్ జరిగినట్లయితే యాజమాన్యం, ప్రిన్సిపల్ బాధ్యతవహించాలని సుప్రీం కోర్టు ఆదేశాలున్నాయి. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కమిటీ కొన్నిబలమైన సిఫార్సులు చేసింది.క్యాంపస్‌లలో ర్యాగింగ్ కేసుల పెరుగుదల సమస్యను పరిష్కరించడానికి, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యు.జి.సి)ఉన్నత విద్యాసంస్థలలో ర్యాగింగ్ ముప్పును అరికట్టడంపై నిబంధనలు 2009 పేరున తీసుకువచ్చింది. దీని ప్రకారం ర్యాగింగ్‌కి పాల్పడినవారికి సస్పెన్షన్లు విధించవచ్చని,స్కాలర్‌షిప్, ఫెలోషిప్లు నిలిపివేయొచ్చు. పరీక్షలకు హాజరు కాకుండా డీబార్, పరీక్షల ఫలితాలను నిలుపుదల, హాస్టల్ నుండి బహిష్కరణ, అడ్మిషన్లు రద్దువంటివి చేయొచ్చు. ఇంకా ఏదైనా ఇతర సంస్థలో ప్రవేశం నుండి డిబార్ చేయొచ్చని తెలిపింది. వీటిని ఉన్నత విద్యాసంస్థలు తప్పనిసరిగా పాటించాలని తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం1997లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధచట్టాన్ని ప్రవేశపెట్టింది. ర్యాగింగ్ అనేది కళాశాలలే కాకుండా విద్యను బోధించే ఏ సంస్థ అయినా,అనాధశరణాలయం,విద్యార్థి వసతిగృహం, ట్యూటోరియల్ వంటి విభాగాలన్నీ ఇదే కోవలోకి వస్తాయని ఇవీకాక ఈసంస్థల వెలుపల కూడా అనగా రోడ్లు, బస్సులు ఆగే ప్రాంతం, రైల్వే స్టేషన్లు, విమానశ్రయాలు,వైద్యశాల వంటి ప్రదేశాలన్నింటోనూ ర్యాగింగ్ జరపటం నేరం.ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలుశిక్ష 1000 రూపాయల వరకు జరిమానా విధంపబడుతుంది. ర్యాగింగ్ సందర్భంగా మరణించటం జరిగిన లేదా ఆవిద్యార్థి ఆత్మహత్యకులోనైనా నేరస్తునికి జీవిత ఖైదులేదా 10 సం॥ల వరకు జైలుశిక్ష, 50వేల రూపాయల వరకు జరిమాన విధింపబడతాయి. •

1-1Pg5:Layout 1 1/1/02 5:44 AM Page 1



# కొత్త యేడాది.. సరికొత్త ప్రయోగం

## పిఎస్ఎల్వి సి-58కు మొదలైన కౌంట్‌డౌన్

### ఖగోళ అధ్యయనమే లక్ష్యంగా ఎక్స్‌పో శాట్ ఉపగ్రహం

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యాన ఏర్పాట్లు



ఖగోళ అధ్యయనం కోసం శాస్త్రవేత్తలు సిద్ధం చేస్తున్న ఎక్స్‌పో శాట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 31 ప్రభాతవార్త:** 2024 నూతన సంవత్సరం తొలిరోజు భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట నుంచి పిఎస్ఎల్వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆవిర్భావం తర్వాత నూతన సంవత్సరం తొలిరోజున రాకెట్‌ను ప్రయోగించడం ఇదే తొలిసారి. గత ఏడాది వరుసగా ఎనిమిది రాకెట్ల ప్రయోగంతో గఘన విజయాలు సొంతం చేసుకున్న మన అంతరిక్ష శాస్త్రవేత్తలు 2024లోనూ అదే విజయాల బావుటా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతున్నారు. 2023లో భారత్‌కు అన్నివిధాలా కలిసివచ్చే భారీ రాకెట్ బాహుబలి నుంచి అతి చిన్న రాకెట్ టెస్ట్ వెహికల్ డి1 దాకా ఇస్రో అన్ని తరహా రాకెట్లను మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సక్సెస్ ఫుల్‌గా లాంచ్ చేశారు. సోమవారం ఉదయం 9.10 గంటలకు షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి సి-58 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఆదివారం ఉదయం 8.10 గంటలకు కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు.

ఈ రాకెట్ ద్వారా 469 కిలోల బరువు ఉన్న ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చనున్నారు. ఇది ఖగోళ అధ్యయనాన్ని జల్లెడ పట్టడానికి ఇస్రో రూపొందించింది. 2022లో నాసా ఇటువంటి ఉపగ్రహాన్ని ప్రయోగించి అంతరిక్షంలోని మార్పు చేర్పులను పసిగడుతోంది. ఆ కోవలో మన ఎక్స్‌పో శాట్ కూడా ఐదేళ్ల పాటు సేవలందిస్తుందని ఇస్రో శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అత్యంత సాంకేతిక ఉపకరణాలను ఈ శాటిలైట్‌లో అమర్చి పంపిస్తున్నారు. భూమి నుంచి 650 కిలోమీటర్ల దూరం అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తూ ఈ రాకెట్ ఖగోళ అధ్యయనానికి ఉపయోగపడనుంది.

**అందరి కళ్లు నాలుగవ దశపైనే**

నాలుగు దశలతో నిర్మించిన పిఎస్ఎల్వి సి-58 రాకెట్‌లో చివరి దశ కీలకంగా మారింది. ఎక్స్‌పో శాట్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి చేర్చిన తర్వాత ఈ నాలుగవ దశ కిందికి దిగుతూ వచ్చి పిఎస్ఎల్వి ఆర్బిటల్ ఎక్స్‌పెరిమెంటల్ మాడ్యూల్ 3 రూపంలో మరొక అంతరిక్ష కక్ష్యలో చేరి పనిచేయాల్సి ఉంది. ఇందులో ఏకంగా 10 పేలోడ్లను ఇస్రో పంపిస్తోంది.

ఈ రాకెట్‌లోని నాలుగవ దశ 2.5 మీటర్ల ఎత్తు, 1.34 మీటర్ల వెడల్పుతో 1.6 టన్నుల ద్రవ ఇంధనం నింపి ఉంటుంది. ఈ దశలో ఉన్న పోయం తాత్కాలిక కక్ష్య నుంచి వివిధ అంతరిక్ష సంస్థలు, ప్రైవేటు వారు రూపొందించిన ఉపకరణాలు పనిచేస్తాయి. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేశారు. షార్‌లో మొదటి సంవత్సరం తొలిరోజునే రాకెట్ ప్రయోగ వీక్షణకు వచ్చే సందర్శకుల కోలాహలం కనిపించనుంది.



# మళ్లీ ఉక్రెయిన్‌పై డ్రోన్లతో రష్యా దాడి

**కీవ్, డిసెంబరు 31:** రష్యా ఆదివారం మరోసారి ఉక్రెయిన్‌పై డ్రోన్లతో విరుచుకుపడింది. రాజధాని కీవ్, ఖర్కీవ్ నగరాల్లోని జనావాసాలపై భారీ స్థాయిలో డ్రోన్లు దాడులు జరిపాయి. రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు చేసిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. అయితే కీవ్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కొన్ని డ్రోన్లను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ చెబుతోంది. ఖర్కీవ్ నగరంలో కేఫ్‌లు, అపార్ట్‌మెంట్ భవనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ విషయాన్ని అక్కడి నగర మేయర్ ధ్రువీకరించారు. శుక్రవారం రష్యా దళాలు కీవ్‌పై క్షిపణితో దాడిచేయడంతో 39 మంది మరణించిన విషయం విదితమే. 160 మంది గాయపడ్డారు. గత రెండురోజుల నుంచి రష్యాపై కీవ్ దళాలు కూడా వరుసగా దాడులు చేసిన విషయం తెలిసిందే. ఇక ఖర్కీవ్‌పై శనివారం జరిపిన దాడుల్లో 19 మంది గాయపడ్డారు.

రష్యాలోని సరిహద్దు నగరమైన బెల్గోరోడ్‌పై శుక్ర, శనివారాల్లో ఉక్రెయిన్ బలగాలు దాడులు చేశాయి. ఈ ఘటనల్లో 14 మంది మరణించారని, పలువురు గాయపడ్డారని ప్రాంతీయ గవర్నర్ వ్యాకెస్లావ్ గ్లాడ్‌కోవ్ తెలిపారు. పలుకార్లు మంటల్లో కాలిపోయాయని వివరించారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ దళాలు రాత్రి సమయంలో దాడులు చేస్తాయని, ఈసారి పగలే నగరం నడిబొడ్డున విరుచుకుపడ్డాయని గవర్నర్ తెలిపారు. 32 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేశామని రష్యా అధికారులు ప్రకటించారు. మరోవైపు నల్ల సముద్రంలో రష్యాకు చెందిన ఓ భారీ సైనిక రవాణా నౌకను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌక ధ్వంసమైంది.

# సింగ్రౌలిలో భూ ప్రకంపనలు

## భయంతో పరుగులు పెట్టిన జనం

**భోపాల్, డిసెంబరు 31:** మధ్యప్రదేశ్‌లోని సింగ్రౌలీలో ఆదివారం భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2.33 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 3.6 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ తెలిపింది. భూమికి పది కి.మీ. లోతులో భూకంపం కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. మధ్యాహ్నం ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం భయాందోళనకు గురై పరుగులుపెట్టారు. ఈ భూకంపంతో ఎలాంటి నష్టం జరిగిందని సమాచారం లేదని తెలిపారు. అయితే, సింగ్రౌలీలో భూకంపం సంభవించడం గత వారంలో ఇది రెండోసారి. ఇంతకుముందు ఈ నెల 26న తేలికపాటి ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై 3.3 తీవ్రతతో భూమి కంపించింది. వారంలో రెండోసారి భూకంపం రావడంతో జనం ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలాఉండగా.. ఆదివారం మూడు రాష్ట్రాల్లో భూకంపం సంభవించింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని మూడు ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. వేకువజామున 1.36 గంటలకు కల్పాలో 3.4, సిమ్లాలో 1.53 గంటలకు 2.4, ఉదయం 3.05 కిన్నౌర్‌లో 2.5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. మిజోరాంలోని కోలాసిబ్‌లో ఉదయం 4.17 గంటలకు రిక్టర్ స్కేల్ పై 3.6 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ వివరించింది. భూ ప్రకంపనలు తక్కువ స్థాయిలో ఉండడంతో ఎలాంటి నష్టాలు జరుగలేదని అధికార వర్గాలు తెలిపాయి.

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధం అనివార్యం!



## ఉత్తర కొరియా నియంత కిమ్ హెచ్చరిక

**ప్యాంగ్‌యాంగ్, డిసెంబరు 31:** కొత్త ఏడాది సందర్భంగా ఎవరైనా శుభాకాంక్షలు తెలపడమో లేదా శుభవార్తలు చెప్పడమో చేస్తారు. కానీ.. ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మాత్రం యుద్ధం అనివార్యమంటూ హెచ్చరికలు జారీ చేశాడు.అలాగే.. కొత్త ఏడాదిలో తన తదుపరి లక్ష్యాలను ప్రకటించాడు. అమెరికా, దక్షిణ కొరియా కలిసి సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్న తరుణంలో.. వాటిని ఎదుర్కోవడం కోసం యుద్ధ సంసిద్ధత కోసం ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఉత్తర కొరియా అధికారిక మీడియా కెసిఎన్ఎ వెల్లడించింది.

'2023లో ప్రయోగించిన తొలి సైనిక నిఘా శాటిలైట్ విజయవంతం అయింది. దానిని ఆపరేషన్ చేసిన అనుభవం ఆధారంగా.. 2024లో మరో మూడు అదనపు సైనిక నిఘా శాటిలైట్స్‌ని పరీక్షిస్తాం. ఫలితంగా.. అంతరిక్ష విజ్ఞానం, సాంకేతికత అభివృద్ధిని ప్రోత్సహించడానికి వీలవుతుంది' అని అధికార వర్కర్స్ పార్టీ సమావేశంలో కిమ్ జోంగ్ ఉన్ చెప్పినట్లు కెసిఎన్ఎ తెలిపింది. అలాగే.. మరికొన్ని అణ్వస్త్రాలనూ సమకూర్చుకుంటామని, మానవరహిత పరికరాలనూ ప్రవేశపెడతామని ఆయన వెల్లడించారు. అమెరికాతో దీర్ఘకాలికంగా కొనసాగుతున్న సవాళ్ల నేపథ్యంలో.. తమ ఆయుధ సంపత్తిని మరింత బలోపేతం చేసుకుంటామని కిమ్ పునరుద్ఘాటించారు. కొత్త ఆయుధాల ప్రయోగ పరీక్షల పరంపర కొత్త సంవత్సరంలోనూ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాలు 2023లో అనూహ్య చర్యలు తీసుకున్నాయని.. తద్వారా కొరియా ద్వీపకల్పంలో ఎప్పుడైనా యుద్ధం చెలరేగే అవకాశం ఉందని కిమ్ జోంగ్ ఉన్ పేర్కొన్నాడు. కాబట్టి.. సామర్థ్యాలను సమకూర్చుకోవడం ఎంతో అవసరమని నొక్కి చెప్పాడు. శత్రువులు తమను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే.. వాటిని దీటుగా తిప్పికొట్టేందుకు సమగ్ర, పరిపూర్ణమైన సైనిక సంసిద్ధత అవసరమని తెలిపాడు. అవసరమైతే దక్షిణ కొరియా భూభాగాన్ని తుడిచిపెట్టేసేందుకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చాడు. దక్షిణ కొరియాతో ఐక్యమయ్యే అవకాశాన్ని ఉత్తర కొరియా తోసిపుచ్చిందన్న ఆయన.. ప్యాంగ్యాంగ్ తప్పనిసరిగా ప్రత్యర్థి దేశం వైపు తన దిశను ప్రాథమికంగా మార్చుకోవాలని చెప్పుకొచ్చాడు.

ఇదిలా ఉండగా.. 2019లో అప్పటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో చర్చలు విఫలమయ్యాక కిమ్‌జోంగ్ తన ఆయుధ సంపత్తిని పెంచుకునే పనిలో పడ్డారు. ఒక్క గత యేడాదిలోనే 100కుపైగా బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇందుకు ధీటుగా అమెరికా, దక్షిణ కొరియా కలిసి తమ సైనిక కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. అణ్వస్త్ర సామర్థ్యంతో కూడిన జలాంతర్గాములను సైతం రంగంలోకి దింపింది. ఈ నేపథ్యంలోనే.. వచ్చే యేడాది యుద్ధం సంసిద్ధతకు కిమ్‌జోంగ్ ఉన్ పిలుపునిచ్చాడు.



# కాలిఫోర్నియాలో రాకాసి అలల అలజడి

**కాలిఫోర్నియా, డిసెంబరు 31:** అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగిసిపడుతున్నాయి. మూడురోజులుగా తీరానికి సమీపంలోని నివాసాలపై విరుచుకుపడుతున్నాయి. వీటిప్రభావంతో చాలా వాహనాలు కొట్టుకుపోయాయి. పలువురు గాయాలపాలయ్యారు. అలలు సుమారు 20నుంచి 40 అడుగులెత్తులో వస్తుండటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వెంచురాలో సముద్రపు అలలు దాదాపు పదిమందిని ఈడ్చుకువెళితే తాము కాపాడినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు చెపుతున్నారు. అలల తాకిడికారణంగా ఎనిమిది మంది ఆసుపత్రి పాలయ్యారు. భారీ అలల ప్రభావంతో ఈరాష్ట్రంలోని చాలాతీరప్రాంతాలను మూసివేసారు. సముద్రపునీరు చొచ్చుకొస్తుండటంతో వ్యాపార సముదాయాలుకూడా దెబ్బతింటున్నాయి. వెంచురా కౌంటీతీరప్రాంతంలో రక్షణగోడను దాటి అలలు ఎగిసిపడుతున్నాయి. దీనితో రోడ్లపై నిలిపి ఉంచిన కార్లు కొట్టుకునిపోయాయి. ఇక్కడ చాలా ఇళ్ల గ్రౌండ్‌ఫ్లోర్లలోకి నీరువచ్చిందని ఫైర్‌కెప్టెన్ బ్రియన్ మెక్‌గ్రాత్ వెల్లడించారు. రెండురోజుల నుంచి తీరప్రాంతాల్లో చాలాచోట్ల పరిస్థితి ఇలాగే ఉందని ఫైర్ అధికారులు చెపుతున్నారు. ప్రజలు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరికలు జారీ అయ్యాయి. హార్మోస్, మనహట్టన్, ఫాలోస్ వెర్డోస్ బీచ్‌ల్లోకూడా ఇదేపరిస్థితినెలకొన్నది. కాలిఫోర్నియా తీరప్రాంతంలో తుపాను ప్రభావంతో భారీగా అలలు ఎగిసిపడుతున్నట్లు తెలుస్తోంది. కాలిఫోర్నియా, ఒరెగాన్ తీరప్రాంతాల్లోని దాదాపు 60 లక్షలమంది ఈఅలల ప్రభావాన్ని చవిచూస్తున్నారు.

# ప్రధాని మోడీ తమిళనాడు, లక్షద్వీప్‌ల పర్యటన



**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** ప్రధాని నరేంద్రమోడీ జనవరి రెండు, మూడు తేదీల్లో తమిళనాడు, కేంద్రపాలితప్రాంతం లక్షద్వీప్‌లోపర్యటిస్తారు. ఈ సందర్భంగా వేలకోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన, పూర్తయిన ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేస్తారని పిఎంఒ అధికారిక ప్రకటన జారీచేసింది. రెండవ తేదీ మోడీ తిరుచిరాలపల్లిచేరుకుంటారు. అక్కడ భారతీదాసన్ యూనివర్సిటీ 38వ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అక్కడే ఒక ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనే ప్రధాని 190,850 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. ఈప్రాజెక్టులు వైమానిక, రైలు, రోడ్డు, చమురు గ్యాస్, షిప్పింగ్ ఉన్నత విద్యారంగాలకు సంబంధించినవిగా ఉన్నాయి. అక్కడినుంచి బయలుదేరి మోడీ లక్షద్వీప్‌లోని అగట్టికి చేరుకుని ఒక బహిరంగసభలోప్రసంగిస్తారు. మూడో తేదీ లక్షద్వీప్‌లోని కవరట్టికి చేరుకుని వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. టెలికమ్యూనికేషన్లు, తాగునీరు. సౌరశక్తి, ఆరోగ్యరంగాలకు చెందినప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. తిరుచిరాపల్లిలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్‌భవనాన్ని ప్రారంభిస్తారు. 1100 కోట్లతో నిర్మించిన ఈ భవనం 44 లక్షలమంది ప్రయాణీకులకు సాలీనా సేవలందిస్తుంది. పీక్ అవర్స్‌లో 3500 మందిప్రయాణీకులవరకూ సేవలందిస్తుంది. అలాగే 160 కిలోమీటర్ల మధురై ట్యూటికోరిన్ రైల్వేలైన్, మరో మూడుప్రాజెక్టులకు విద్యుదీకరణ పథకాలనుప్రారంభిస్తారు. ఇక్కడే తొమ్మిదివేల కోట్ల విలువైన చమురుగ్యాస్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. పెట్రోలియం, సహజవాయురంగంలో ఈప్రాజెక్టులవల్ల పారిశ్రామిక, దేశీయ, వాణిజ్య అవసరాలకు సరిపడేవిధంగా ఈప్రాజెక్టులు ఉంటాయి. కల్పాక్కంలో ఇందిరాగాంధీ సెంటర్‌ఫర్ ఆటమిక్ రీసెర్చ్ కేంద్రంలో ఫ్యూయల్ రీప్రాసెసింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 400 కోట్లతో ఈ ప్లాంట్‌ను పూర్తిచేసారు. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఈ కేంద్రం రూపొందించారు. అలాగే తిరుచిరాపల్లిలో 500 పడకల బాయ్స్ హాస్టల్‌ను ప్రారంభిస్తారు. తిరుచిరాపల్లి నిట్ ఈ హాస్టల్ నిర్మించింది. లక్షద్వీప్‌లో 1150 కోట్లప్రాజెక్టులకు శంకుస్థాపనచేస్తారు. కోచి లక్షద్వీప్ ఐలాండ్స్ సబ్‌మెరైన్ ఆప్టికల్‌ఫైబర్ కనెక్షన్ ప్రాజెక్టును కూడా మోడీ ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులో లక్షద్వీప్ మొత్తం వేగవంతమైన ఇంటర్నెట్ లభిస్తుంది.

# జమ్ముకాశ్మీర్ వేర్పాటువాద సంస్థ తెహ్రీక్ -ఇ- హురియత్‌పై కేంద్రం వేటు

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** కేంద్ర ప్రభుత్వం పాకిస్తాన్ అనుకూల వేర్పాటు వాద సంస్థ తెహ్రీక్ ఈ హురియత్(తేహ్)ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. జమ్ముకాశ్మీర్‌లో ఈ సంస్థ వేర్పాటువాదాన్ని ప్రోత్సహిస్తూ పాకిస్థాన్‌కు అనుకూల వైఖరితో నడుస్తోందని కేంద్రం విచారణజరిపి నిర్ధారించింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ గ్రూప్ మొత్తంగా భారత్ వ్యతిరేకప్రచారం నిర్వహిస్తోందని, వేర్పాటువాదాన్ని రెచ్చగొడుతూ ఉగ్రవాద కార్యకలాపాలకు ఊతం ఇస్తోందని ఆరోపించారు. ఉగ్రవాదాన్ని ఉపేక్షించేదిలేదని చెపుతున్న హోంమంత్రి ఏ వ్యక్తి అయినా సంస్థ అయినా ఈ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు నిర్ధారణ అయితే సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. దెహ్రీక్ ఈ హురియత్ జెఅండ్‌కె (తేహ్)ను చట్టవ్యతిరేక సంఘంగా నిర్ణయించారు. ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఈసంస్థను నిషేధిస్తున్నట్లుప్రకటించారు. వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి ఇస్లామిక్ పాలన రావాలంటూ విస్తృత ప్రచారంచేసిందని హోంమంత్రి పేర్కొన్నారు.



పాకిస్థాన్ సానుకూల సంస్థగా నిలిచిన ఈ సంస్థ ముందు సయ్యద్ ఆలిషా గిలానీ అధ్యక్షతన పనిచేసేది. మసారత్ ఆలమ్‌భట్ పనిచేసిన ఈసంస్థలో భారత్‌కు వ్యతిరేకంగాను, పాకిస్థాన్‌కు అనుకూలంగాను ప్రచారం నిర్వహించిందన్న అభియోగాలున్నాయి. ప్రస్తుతం భట్ జైలులో ఉన్నాడు. ఆయన పార్టీ ముస్లింలీగ్‌ఆఫ్ జమ్ముకాశ్మీర్‌ను కూడా ఈనెల 27వ తేదీ కేంద్రహోంశాఖ నిషేధిత సంస్థగా ప్రకటించింది.

### అయోధ్య విరాళాలకోసం

# సైబర్ ముఠాల క్యూఆర్ కోడ్‌మోసం



**లక్నో,డిసెంబరు 31:** అయోధ్య రామాలయానికి విరాళాలపేరుతోభక్తులను దోచుకునేందుకు కొన్ని ముఠాలు సైబర్ దాడులుచేస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు సోషల్‌మీడియాలో క్యూఆర్‌కోడ్ ఇతర విధానాలను అనుసరిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ హెచ్చరించింది. రామమందిరనిర్మాణ పనులను శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్రట్రస్టు పర్యవేక్షిస్తోంది.

విరాళాలు సేకరించేందుకు ఎవ్వరికీ అధికారం ఇవ్వలేదని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ అన్నారు. సోషల్‌మీడియాలో మాత్రం రామాలయం పేరుతో తప్పుడు పేజీలు సృష్టిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఆలయ ప్రారంభోతనసవం పేరు చెప్పిప్రజలను లూటీచేసేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. క్యూఆర్‌కోడ్, ఫోన్ యుపిఐలద్వారా ఆలయానికి విరాళాలు ఇవ్వాలని అడుగుతున్నట్లు తమదృష్టికి వచ్చిందన్నారు. ఈ తరహాలోనే ఓ మోసపూరితపేజీని చూపిస్తూ సోషల్‌మీడియా ఎక్స్ హ్యాండిల్‌లో పోస్టుచేసారు. ఇలాంటి వాటిపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇదేవిషయమై ఉత్తరప్రదేశ్ ఢిల్లీ పోలీసులతోపాటు కేంద్ర హోంశాఖకు ఇటీవల లేఖరాసామని విహెచ్‌పి ప్రతినిధి వినోద్ బన్సాల్ పేర్కొన్నారు. ప్రజలు ఇటువంటిమోసాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. ప్రజలుకూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఓ విడియో సందేశం విడుదలచేసారు. చారిత్రక అయోధ్య రామాలయ ప్రారంభోతనసవం ఎంతో సంతోషకరమైనదని ఈ సమయంలో అనేక మందికి ఆహ్వానాలు పంపుతున్నామని అన్నారు.

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన

# అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

## కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ స్వాధీనం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** నూతన సంవత్సరం వేడుకల్లో డ్రగ్స్ అమ్మేందుకు ప్రయత్నించిన ఇద్దరు అంతరాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్లు టాస్క్‌ఫోర్స్‌కు చిక్కారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఏడున్నర లక్షల రూపాయల విలువ చేసే కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి శ్రీబాల ఆదివారం మీడియాకు వెల్లడించారు. గుంటూరుకు చెందిన సూరిలీల నవీన్ సాయి (25) బిటెక్ వరకు చదివాడు. పంజాబ్‌లో బి టెక్ చదువు తున్న సమయంలోనే ఇతను డ్రగ్స్‌కు అలవాటు పడ్డా డు. దీని తరువాత ఈ వ్యసనం మరింత ముదిరి డ్రగ్ స్మగ్లర్‌గా మారాడు. కొంతకాలంగా ఇతను శివార్లలోని మణికొండలో వుంటూ డ్రగ్స్ దందా చేయసాగాడు, కాగా ఇతని మిత్రుడు గుంటూరుకే చెందిన బొర్ర వీరసాయి (25) కారు డ్రైవర్‌గా వుంటూనే డ్రగ్స్ దందా చేస్తున్నాడు. ఇతను కూడా మణికొండలోనే వుంటున్నాడు. ఇద్దరు కలిసి ఢిల్లీలో తమకు తెలిసిన మరో బడా డ్రగ్ స్మగ్లర్ నుంచి తరచు కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ తక్కువ ధరకు కొని దానిని హైదరాబాద్‌లో గ్రాముల చొప్పున ఎక్కువ ధరకు అమ్ముతూ దండిగా సంపాదించసాగారు.

హైదరాబాద్‌లో నూతన సంవత్సర వేడుకల్లో కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎ అమ్మి మరింత సంపాదించాలని నిర్ణయించుకుని డిసెంబర్ 12వ తేదీన ఢిల్లీలో తమకు తెలిసిన స్మగ్లర్ నుంచి కొకైన్, బ్రౌన్ షుగర్, ఎండిఎంఎను కొనుగోలు చేసి దానిని నగరానికి తరలించి తమ వద్ద వుంచుకున్నారు. కాగా ఆదివారం జూబ్లీహిల్స్‌లో తమకు నమ్మకంగా వుండే వారికి అమ్మేందుకు యత్నిస్తుండగా పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇద్దరిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి వంద గ్రాముల ఎండిఎంఎ, 116 గ్రాముల బ్రౌన్ షుగర్, రెండు గ్రాముల కొకైన్‌ను, నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ ఏడున్నర లక్షల రూపాయలు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ కోసం జూబ్లీహిల్స్ పోలీసులకు అప్పగించారు.

### జనవరి 22న మహారాష్ట్ర మొత్తం

# దీపావళే

## అయోధ్య రామమందిర ప్రారంభోత్సవంపై సిఎం షిండే

**ముంబయి, డిసెంబరు 31:** అయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ముంబయి మహానగరంలోని దేవాలయాలన్నింటినీ విద్యుద్దీపాలతో అలంకరించాలని జనవరి 22వ తేదీ రెండోసారి దీపావళి జరుపుకోవాలని మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే పిలుపునిచ్చారు. ముంబయిలో పారిశుధ్యనిర్వహణ, స్వచ్ఛతా కార్యాచరణపై షిండే మాట్లాడుతూ రామ్ మందిరం వచ్చేనెల 22వ తేదీ ప్రారంభం అవుతుందని, అందువల్లనే బిఎంసి కమిషనర్‌ను దేవాలయాలన్నింటినీ అలంకరించి ఆరోజు దీపావళి పండుగ తరహాలో జరుపుకోవాలని ఆదేశించామన్నారు. ఆరోజు ముంబయిలోని అన్నిదేవాలయాలకు ఈ హంగులు సిద్ధంచేయాలని కోరినట్లు తెలిపారు. అలాగే మహారాష్ట్రలోని అన్ని ప్రాంతాల్లోను దీపావళి పండుగ తరహాలో రామమందిరం ప్రారంభోత్సవ వేడుకలను జరుపుకుంటారన్నారు. దేశ ప్రజల కలలను ప్రధానిమోడీ సాకారంచేసారని, రైల్వేలు అయినా, ఎయిర్‌పోర్టులు అయినా ఆయన ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు.

# ఔరంగాబాద్ ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

## ఆరుగురు సజీవదహనం

**ఔరంగాబాద్(మహారాష్ట్ర) డిసెంబరు 31:** మహారాష్ట్రలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఔరంగాబాద్ సమీపంలోని వలూచ్‌ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఒక హ్యాండ్‌గ్లోవ్స్ తయారీ కంపెనీలో ఆదివారం తెల్లవారుఝామున మంటలు చెలరేగాయి. ఈ దుర్ఘటనలో ఆరుగురు అక్కడికక్కడే సజీవదహనం అయ్యారు. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు.

ఈ అగ్నిప్రమాద ఘటనకు సంబంధించిన విషయాన్ని స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీనితో వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది తీవ్రంగా కష్టపడి మంటలను అదుపులోకి తెచ్చారు. ఛత్రపతిశిబాజీ ఎంఐడిసి ప్రాంతంలో ఉన్న ఈ గ్లోవ్స్ తయారీ కంపెనీ ఉంది. సుమారు 10 నుంచి 15 మంది నిద్రిస్తున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వారిలో కొందరు అప్రమత్తమై ప్రమాదం నుంచి తప్పించుకోగా ఆరుగురు మాత్రం అందులోనే చిక్కుకుని పోయి సజీవదహనం అయ్యారని తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు గాయపడ్డారు.

ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందు తున్నారు. రాత్రిసమయంలో ప్రమాదంజరగడంతో గాఢనిద్రలో ఉన్న కార్మికులు ప్రాణాలు కోల్పోయినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు.

# ఒక్కరోజులో కరోనా తాజా కేసులు 841

## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబరు31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 841 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,13,272కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,75,602మంది కోలుకోగా 4,309 మంది చికిత్స పొందుతున్నారు.

01-1Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:05 AM Page 1



# పౌరోహిత్యాన్ని కులవృత్తిగా గుర్తింపునకు కృషిచేస్తా: జివిఎల్



జివిఎల్ నరసింహారావుకు వినతిపత్రం అందచేస్తున్న ఏపి బ్రాహ్మణ వెల్ఫేర్ ప్రతినిధులు

**విజయవాడ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా గుర్తింపుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహం భరోసా యిచ్చారు. ఆ క్రమంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర పర్యటనకు వచ్చిన జివిఎల్ నరసింహారావును విశాఖలో ఏపి బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ విశ్రాంత డైరెక్టర్ యామిజాల, ఏపి దేవాదయ ధర్మాదయ శాఖ మాజీ సలహాదారు చెరువు రామకోటయ్యతో పాటు ఏపి పురోహిత బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు, ప్రతినిధులు తెన్నేటి సునీల్ శర్మ, మేడవరపు లక్ష్మణరావు, శివగణేష్, రాజేష్ సాయి, కె సుబ్రహ్మణ్య శర్మలు కలుసుకుని వినతి పత్రం అందచేసి బ్రాహ్మణులు వేదవిద్య, పౌరోహిత్య కులవృతి తదితర సమస్యలను వివరించగా, ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. వీరి వివరించిన ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల మంది పురోహితుల పరిస్థితి దయనీయంగా ఉందని, పౌరోహిత్యాన్ని కులవృత్తుల జాబితాలో చేర్చాలని కోరారు. పురోహితులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం లేక లక్షలాది మంది పరిస్థితి దయనీయంగా మారిందని, బ్రాహ్మణ సామాజిక వర్గంలోని పురోహితులు మాత్రం ఎలాంటి సంక్షేమం అందక అవస్థలకు గురవుతున్నారని వివరించారు. వైదిక వృత్తి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తోనే ఈ దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. నవరత్నాల ద్వారా అరకొర సంక్షేమాన్ని మాత్రమే అందిస్తూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రధానంగా పురోహితులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కనీసం జీవించేందుకు తగిన సహకారం అందించడం లేదని, నవరత్నాలకు పురోహితులు పనికిరారా? వేదం నేర్చుకునే విద్యార్థుల వేదవ్యాస్ పథకం ఎందుకు ఆపేశారు? వేదం విద్యకాదా? వీరు అమ్మఒడికి అనర్హులా? అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు కేటాయించి, బ్రాహ్మణులకు కమ్యూనిటీ భవనానికి కనీసం స్థలం కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ విషయమై ఆయా సంఘాల వారీగా ప్రభుత్వానికి అనేకమార్లు వినతి పత్రాలు అందచేసినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో 38 లక్షల మంది బ్రాహ్మణులు నివసిస్తుండగా, వారిలో దాదాపు 32 లక్షల మంది ఓటు హక్కు కలిగియున్నారని, బ్రాహ్మణులు వంశపారంపర్యంగా గురువుల వద్ద వేదాలనభ్యసించి పౌరోహిత్యం, అర్చకత్వం కులవృత్తిగా జీవనం సాగిస్తున్నారని, ఏడాదికి దాదాపు రెండు వేల మంది వేద విద్యార్థులు వేదాభ్యాసం పూర్తి చేసుకుంటే, ఐదు శాతం మంది విద్యార్థులకు ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించట్లేదని తెలిపారు. రాష్ట్రంలోని పురోహితుల భవన నిర్మాణ స్థల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం కనిపిస్తోందని, తక్షణమే 5వేల గజాల స్థలం కేటాయించి పురోహితులకు వేద భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రోత్సాహకాలు అందిస్తే, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, తమరు ఈ విషయంపై తక్షణమే ప్రభుత్వం స్పందించి ఉత్తర్వులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని జివిఎల్ నరసింహారావుకు విజ్ఞప్తి చేశారు.



కళాశాల ప్రాంగణంలో చదును చేసిన స్థలం దృశ్యం

# కళాశాల స్థలంపై కబ్జాదారుల కన్ను

## కాపాడుకోలేక ప్రిన్సిపల్ ఇబ్బందులు

**తొట్టంబేడు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సమీపంలో ఏస్వీఏ కళాశాల సమీపంలో శ్రీవిద్యా ప్రకాశనంద బాలికల జూనియర్ కళాశాలకు 1995లో అప్పటి రెవెన్యూ అధికారులు అయ్యలనాడు చెరువులోని సర్వేనంబర్ 185/12లో 6.67 ఎకరాల స్థలాన్ని కళాశాలకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడి ఆవరణలో బాలికల కోసం కళాశాలను నిర్మించారు. అయితే నాబార్డు నిధులతో కొత్త భవనాలు కూడా నిర్మించారు. ఇక్కడ స్థలంలో కొందరు కబ్జాదారులు గతంలో గోడను కట్టి వేయడంతో ఆగ్రహించిన విద్యార్థినులు నిర్మించిన ప్రహరీగోడను కూల్చివేశారు. ఇక మరికొందరు నాయకుల పేర్లు చెప్పి దర్జాగా కబ్జా చేసుకోడం పరిపాటిగా మారిపోయింది. ఇక్కడ మరికొందరు కబ్జాదారులకు ఈస్థలం వరంగా మారడంతో రాత్రికి రాత్రే కట్టడాలు నిర్మించేస్తున్నారు. ఇక కొందరు సంఘం కోసం భవనాలు నిర్మించుకుంటామని తీరానిర్మించేశాక ఇంటిని చేసుకుంటున్నారు. తాజాగా బుధవారం రాత్రి కళాశాల ప్రాంగణంలో కొందరు కబ్జారాయుళ్ళు స్థలాన్ని చదును చేయడంతో గురువారం కళాశాలకు వచ్చిన ప్రిన్సిపల్ సుధాకర్ గమనించి రెవెన్యూ, పోలీసు అధికారులకు పిర్యాదుచేశారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ప్రహరీగోడ కట్టడం ఒక్కటేమార్గం. దీనికి నిధులు లక్షల్లో వెచ్చించాల్సి ఉంది. రెవెన్యూ అధికారులు కూడా తమ సర్వేయర్లతో సర్వేచేయించి పూర్తిస్థాయి కళాశాల విస్తీర్ణం ఇదేనంటూ స్కెచ్ ఇచ్చారు. కళాశాల స్థలాన్ని కాపాడుకోవాలంటే ఇక్కడి ప్రాంగణంలోనే విద్యార్థినులకు వసతిగృహాలు నిర్మించినట్లయితే బాగుంటుంది. ఈదిశగా సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఉన్నస్థలాన్ని అయినా కాపాడుకోవాల్సిన అవసరం తమపై ఉందంటూ ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ సుధాకర్ శతవిధాల ప్రయత్నిస్తున్నా కూడా కబ్జాదారులు రాత్రికి రాత్రే స్థలాన్ని కబ్జాచేసి కట్టడాలు నిర్మించుకుంటున్నారు. ఇది కబ్జాదారులకు వరంగా మారుతోంది. దీనిపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నేటి అర్ధరాత్రి వరకు మద్యం అమ్మకాలు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో న్యూ ఇయర్ సందర్భంగా సోమవారం మద్యం విక్రయాలకు ఏపీ ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఆ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ నిర్వహించే మద్యం దుకాణాల్లో విక్రయాల సమయాన్ని అర్ధరాత్రి 12 గంటల వరకు రెస్టారెంట్లు, హోటళ్ళు, ఈవెంట్లు, బార్లలో రాత్రి ఒంటి గంట వరకు అనుమతినిచ్చింది.ఆదివారంతో పాటుగా జనవరి1న కుడా రెండ్రోజుల పాటు మద్యం విక్రయ సమయాన్ని పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొంది. ఇదే సమయంలో కొత్త సంవత్సరం వేడుకల్లో అక్రమ మద్యం,నాటుసారా విక్రయాలపై దృష్టి పెట్టాలని అబ్కారీ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఇదే సందర్భంలో నూతన సంవత్సర వేడుకలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. రాత్రులు మద్యం తాగి రోడ్లపైకి వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో నూతనవత్సర వేడుకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.విజయవాడ, విశాఖ, గుంటూరు. రాజమంత్రి, ఏలూరు, కాకినాడ వంటి నగరాలతో సహా అన్ని ప్రాంతాల్లో తప్పని సరిగా నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది. బహిరంగ ప్రదేశాల్లో అయిదుగురు/ అంతకు మించి జనం గుమికూడటాన్ని నిషేధించింది.

# అట్టహాసంగా సాగిన రాష్ట్ర స్థాయి రోల్ బాల్ స్కూల్ గేమ్స్

**తిరుపతి, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** తిరుపతి లోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ క్రీడా సముదాయంలో ఈ నెల 29, 30, 31వ తారీకు మూడు రోజుల పాటు రాష్ట్ర స్థాయి రోల్ బాల్ స్కూల్ గేమ్స్ నిర్వహించారు. ఇందులో సుమారు పది జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడాకారులు వారి తల్లిదండ్రులతో క్రీడా సముదాయం కోలాహలంగా మారింది. బాల క్రీడలను తిరుపతి జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ విజయ్ కుమారి లాంఛనంగా ప్రారం భించారు. క్రీడాకారులను ఉద్దేశించి ఆమె మాట్లా డుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుణ్యానికి దోహదపడుతుందని క్రీడలు ఆడడం వల్ల క్రీడాకారులు మరింత దృఢంగా క్రమశిక్షణతో విద్యార్థులు మరింత ఉన్నత శిఖ రాలకు ఎదగలుగుతారని వక్తలు ప్రసంగించారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ క్రీడల్లో అండర్ 17 బాలురు విభాగంలో మొదటి స్థానం లో విశాఖపట్నం నిలవగా రెండవ స్థానాన్ని ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా కావ్య సంఘం మూడవ స్థానంలో గుంటూరు నిలిచింది. అండర్ 14 విభాగంలో బాలుర విభాగం మొదటి స్థానంలో విశాఖపట్నం, రెండవ స్థానం అనం తపురం, మూడవ స్థానం, ఉమ్మడి చిత్తూరు జిల్లా కైవసం చేసుకుంది. మూడవ స్థానంను ఉమ్మడి తిరుపతి, చిత్తూరు జిల్లా కైవసం చేసుకుంది. అండర్ 14, అండర్ 17 విభాగం బాలికల విభాగంలో మొదటి స్థానం కృష్ణా జిల్లా కైవసం చేసుకుంది. రెండవ స్థానంను ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లా కైవసం చేసుకుంది. క్రీడాకారులు ఈ రోల్ బాల్ క్రీడలో తమ ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ క్రీడలకు రెఫరీలుగా వచ్చిన వాళ్ళు క్రీడాకారుల నైపు ణ్యాన్ని అభినందించారు. ఆటలో మెలకువలను క్రీడాకారులకు నేర్పించారు. ఈ క్రీడలకు వచ్చిన ఇంటర్నేషనల్ ప్లే అండ్రెఫరీ అడాల్ఫ్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన రోల్ బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి. ప్రతాప్, జాయింట్ సెక్రటరీ అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోల్ బాల్ ఆవిష్కర్త ఫౌండర్ విజి ప్రేమ్‌నాథ్, మాజీ స్కూల్ గేమ్ సెక్రటరీ బాబు, పిడిలు శ్రీమన్నారాయణ రెడ్డి, శ్రీధర్, సంతోష్, మధు, చంద్రావతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనపరిచిన క్రీడాకారిణిలకు కప్‌ను అందజేస్తున్న దృశ్యం

# రైల్వేలో 2024లో సెలవులు

**గుంతకల్లు, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో ఈ ఏడాది (2024 సంవత్సరం)లో పండుగలు,జాతీయ, సాధారణ, ఐచ్ఛిక సెలవులకు సంబంధించి రైల్వే సంబంధితఉన్నతాధికారులు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. **సాధారణ సెలవులు :** జనవరి 14 ఆదివారం భోగి,15నసోమవారం మకర సంక్రాంతి (పొంగల్), 26న శుక్రవారం రిపబ్లిక్‌డే, మార్చి 8న శుక్రవారం మహాశివరాత్రి 29న శుక్రవారం గుడ్‌ఫ్రైడే, ఏప్రిల్ 09న మంగళవారం ఉగాది (తెలుగు నూతన సంవత్సరం ప్రారంభం), 11న గురువారం ఈద్ ఉల్‌ఫిత్ర్ (రంజాన్), 17న బుధవారం శ్రీరామనవమి, జూన్ 17న సోమవారం ఈద్ ఉల్ అధా (బక్రీద్), జులై 17న బుధవారం యౌ మే ఆషురా (మొహర్రం), ఆగస్టు 15నగురువారం స్వాతంత్ర్య దినోత్సవం, 16నశుక్రవారం వరలక్ష్మివ్రతం, 26న సోమవారం శ్రీకృష్ణాష్టమి, సెప్టెంబర్ 07న శనివారం వినాయకచవితి, అక్టోబర్ 02న బుధవారం మహాత్మాగాంధీ జయంతి, 11న శుక్రవారం మహర్ నవమి, 12న శనివారం విజయదశమి (దసరా), 31న గురువారం దీపావళి, డిసెంబర్ 25న బుధవారం క్రిష్టమస్,

**ఐచ్ఛిక సెలవులు :** జనవరి 01న సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం ప్రారంభం, 16న మంగళవారం కనుమ, 17న బుధవారం, గురుగోవింద్ సింగ్ జన్మదినం, 25న గురువారం హజరత్ అలీ (ర.అ) జన్మదినం, ఫిబ్రవరి 08న గురువారం షబ్ ఏ మెహరాజ్, 14న బుధవారం శ్రీపంచమి, 26న సోమవారం షబ్ ఏ బరాత్, మార్చి 25న సోమవారం హోలీ, 31న ఆదివారం షహాదత్ ఏ హజరత్ అలీ(ర.అ), ఏప్రిల్ 05న జమాతుల్ విధా (అల్ విధాయే జుమా), బాబుజగ్జీవన్‌రాంజయంతి, 7న ఆదివారం షబ్ ఏ ఖద్ర్, 21న ఆదివారం మహావీర్ జయంతి, మే 23న గురువారం బుద్ధ పూర్ణిమ, జూన్ 25న మంగళవారం ఈద్ ఏ ఘదీర్, జులై 07న ఆదివారం రథయాత్ర 16న మంగళవారం మొహ్రం 9వ రోజు, ఆగస్టు 19న సోమవారం శ్రావణ పూర్ణిమ (రాఖీ పౌర్ణమి), 26న సోమవారం అర్బయీన్, సెప్టెంబర్ 16న సోమవారం ఈద్ ఏ మీలాద్ ఉన్ నబి, 19న ఆదివారం కార్వాకౌత్ కరాకే చతుర్థి, నవంబర్ 03న ఆదివారం భాయ్‌దూజ్, 16న శనివారం హజరత్ సయ్యద్ మొహ్మద్ జావన్పూరి మహది మౌధ్, 30నబుధవారం నరక చతుర్దశి, డిసెంబర్ 24న మంగళవారం క్రిష్టియన్ ఈవ్ సెలవు ఉంటాయి.

# సీఎం జగన్ ప్రభుత్వానికి మరో ఛాన్స్‌లేదు

## బిజెపి నేత లంక దినకర్



**విజయవాడ, డిసెంబరు31, ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో సీఎం జగన్ ప్రభుత్వానికి మరో ఛాన్స్ లేదని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కీలక నేత లంక దినకర్ వ్యాఖ్యానించారు.దాదాపు అయి దేళ్ళ జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా బలహీన పర్చిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏ విధంగా సహకరించడం లేదనే విమర్శల్లో నిజం లేదన్నారు.జగన్ ప్రభుత్వం కేంద్ర సహకారంతోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విజయవాడలోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో దినకరన్ మాట్లాడుతూ ఏపీలో ప్రభుత్వ విధానం చాలా అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం చేస్తోందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పొత్తులపై భారతీయ జనతాపార్టీ అధిష్టానమే నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రస్తుతానికి తాము జనసేనతో పొత్తులో ఉన్నామన్నారు. టీడీపీపై పొత్తుపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ హ్యాట్రిక్ ప్రధానవుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ప్రజలు ఎప్పుడో తిరస్కరించారన్నారు. ఆపార్టీకి సమీపంలో భవిష్యత్తు లేదన్నారు.

# చీకటి వెలుగుల సమ్మిళితంగా సాగిన వత్సరం

## అంతా మనమంచికే అనుకుంటూ 2024లోకి అడుగులు

ఘంటా విజయకుమార్/ విజయవాడ

భవిష్యత్తుపై ఆశలను చేజార్చుకుంటే, వర్తమానంలో నిలవలేమనే సత్యం అనుభవం ద్వారానే మనిషి గ్రహిస్తాడు..మనిషి ఆలోచనలు చిత్రంగా ఉంటాయి,వర్తమానం జారిపోయి,భవిత ముందుకు రావాలని,గతమంతా అనంతంలో ఆవిరి కావాలని ఆశిస్తాడు.నేత్రాలు సజలాలను రాల్చిన.భారంగా వర్షించినా ఎందుకో రేపటి కోసమే ఆశగా చూస్తాడు.ఆ అన్వేషణలో రివాజు తారీఖయిన సంవత్సరాదిని ఆనందంగా ఆహ్వానిస్తాడు.నిన్న నీరుగార్చిన అనేకానేక అంశాలు ఇక వద్దే,వద్దే అనుకుంటూ ఆనంద సాగరంలో ముదమారా పరవశించాలనుకుంటాడు. తన అదృష్టాన్ని పరీక్షించాలనుకుంటాడు,అలాగే 2023 అనుభూతులు,అనుభవాలను మిగిలుస్తూ జారీ పోయింది.ఎప్పుడు నవ్యతను ఆశించే మనస్సును కవ్విస్తూ పరుగులు తీస్తూ 2024 ముందుకు వస్తోంది,సార్వత్రిక ఎన్నికల సందడిని తెస్తోంది.ఏపీ సీఎం జగన్ మళ్ళీ తానే అధికారం చేపడతాననే నమ్మకంతో ఉన్నారు. చంద్రబాబు తన మళ్లీ భవిష్యత్తు ఉందనే ఆశతో ఉన్నారు.ఒకరకంగా ఆయనకు 2023 చేదు అనుభవాన్ని మిగిల్చి 52 రోజులు స్కిల్‌స్కామ్‌లో నిందితునిగా 52రోజులు జ్యూడిషయల్ కస్టడీలో ఉన్నారు.పవన్ కల్యాణ్‌తో ఆయనతో పొత్తు కలిసారు. అంతరిక్షరంగంలో చంద్రయాన్ ఒక అద్భుతంగా నిలిచింది. ప్రధాని దామోదర నరేంద్రమోడీ ప్రతిష్టను పెంచింది.జనం మహ్మమారి బాధతప్పిందనుకుంటే మరో వేరియంట్ సమాచారం భయపెడుతుంది. ఇలా అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రపంచంలోనే మళయాళ నటుడు ప్రేమ్ నజీర్ మాదిరిగా 500లకుపైగా చిత్రాల్లో కథానాయకుని నటించిన చంద్రమోహన్ నిర్యాణం చెందారు.విఖ్యాత దర్మక నటుడు కళా తపస్వి కె.విశ్వనాథ్, మహానటి జమున, యంగ్‌హీరో తారకరత్న, అపూర్వ గాయని వాణి జయరామ్, తమిళ హీరో, రాజకీయనాయకుడు విజయకాంత్, దర్శకుడు సాగర్, డబ్బింగ్ ఆర్టిస్ట్ శ్రీనివాసమూర్తి, జూడో కేకే రత్నం తదితరులు పరమపదించారు. జాతీయ రాజకీయాల్లో వెనుకబడుతుందనుకున్న కాంగ్రెస్ క్రమంగా పుంజుకునే ప్రయత్నం చేస్తోంది. దక్షిణాదిలో కాంగ్రెస్ క్రమంగా పూర్వవైభవ దిశకు వస్తోంది. తెలంగాణా ఇచ్చినా ఆ రాష్ట్రంలో 10 ఏళ్ళు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఈ ఏడాది గద్దెను ఎక్కింది.కర్నాటకలో అనుహ్య విజయం సాధించింది.ఉత్తరాదిలో బిజెపి బలీయంగా ఉన్నా, గట్టి పోటీనిచ్చే దిశలో కాంగ్రెస్ నిలబడింది.జనసేన నేత పవన్ కల్యాణ్ రాజకీయంగా దూకుడు పెంచారు.సీఎం జగన్ గడప,గడపకు కార్యక్రమాన్ని తమ ప్రజా ప్రతినిధులతో నడిపిస్తున్నారు.175 అసెంబ్లీ స్థానాల్లో పార్టీని గెలుపించాలనే లక్ష్య నిర్దేశం చేసారు.జగనన్నకు చెబుదాం,జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య సురక్షలు ఏపీ ప్రభుత్వానికి గుర్తింపు తెచ్చాయి.ఏపీలో రాజకీయ వాతావరణం వెడెక్కింది.అంగన్‌వాడీ,పారిశుద్ధ కార్మికులు,సురక్ష అబియాన్ తదితర రంగాల ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. 2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్ధవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్ధ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానలతో మహిళలకు పటిష్ట భద్రత. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్ధ పోలీసింగ్ విధానలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్ధంగా కట్టడి చేస్తున్నాం. నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తుచేశాం. గిరిజనులకు 2.52లక్షల ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాంఇతెలంగాణా రాష్ట్రీయ సమితి జాతీయ పార్టీగా అవతరంచింది.భారత రాష్ట్రీయ సమితిగా మారింది.మాదక ద్రవ్యాలు వినియోగం పెరిగింది.తెలుగురాష్ట్రాల కేంద్రంగా ఈ రాకెట్‌పై విచారణ జరుగుతుంది.లిక్కర్ స్కామ్ పరిస్దితి అదే!.అధిక వానలు వరదలు అనుహ్య ఘటనలకు దారి తీసాయి,ఈ ఏడాది భారీ వర్షాలు, సంవత్సరాంతంలో తీరని పంట నష్టం కలిగించాయి.రాష్ట్రమంతటా మహిళలపై నేరాలు అధికమయ్యాయి,నిర్దాక్షిణ్యంగా కామోన్మాదులు ఆరుగురు యువతులను బలితీసుకున్నారు.డ్రగ్స్ విషసంస్కృతి దేశంలో రాష్ట్రం విజృంభిస్తోంది.డ్రగ్స్ తీసుకున్న స్దితిలో ఒక యువతి పోలీసులపై దాడి చేస్తే,మాదక



ద్రవ్యాలకు బాలికలు అలవాటు పడుతున్నారు. ఇంగ్లిషుమీడియం విద్యను,పేదలకు భూముల పంపిణీ విషయంలో విపక్షాల ఎత్తుగడను ప్రభుత్వం తిప్పికొట్టింది. అనుకున్నట్లుగా గతఏడాది పూర్వ ప్రాథమిక విద్యనుంచి దశలవారి ఆంగ్లమాధ్యమాన్ని ప్రభుత్వం ప్రవేశపెడితే,ఈ ఏడాది ప్రాథమిక విద్యనుంచే టోఫెల్ పరీక్ష విధానం అందుబాటులోకి వచ్చింది.విద్యను .ఆరు కేటగిరిలుగా అమలయ్యే నూతన విద్యా విధానం అమలులోకి తీసుకుని వచ్చింది.పాఠ్యంశాల్లోను ద్విభాషా విధానం తీసుకుని వచ్చింది.ఒకే పాఠ్యపుస్తకంలో ఒక వైపు తెలుగులో,మరో వైపు ఇంగ్లీషులో పాఠాలుంటాయి.హైస్కూల్ విధానంలో సెమిష్టర్ విధానం తీసుకుని వచ్చింది.డిగ్రీ తరగతుల్లో ఇంటర్నెషిప్ తెచ్చింది.ఏపీ ప్రభుత్వ ఆరోగ్యశ్రీ పరిధిని ఉచిత వైద్యసేవలను రూ.25లక్షలు పరిమితిని పెంచింది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రను ఇబ్బందులను అధిగమించి పూర్తి చేసారు. ఇక అమరావతి రాజధానికి సంబంధించి ప్రభుత్వం బాల్ కేంద్ర కోర్టులో ఉంది. విశాఖకు మజిలీ కార్యాలయాలు మార్చాలన్న సీఎం జగన్ ఆకాంక్షకు ఏపీ హైకోర్టు అడ్డకట్టవేసింది. అమరావతి రైతులు న్యాయ పోరాంటం కొనసాగిస్తున్నారు. విపక్షం అధికార పక్షాన్ని ఉద్దేశపూర్వకంగా ఇరుకన పెడుతుందనే వాస్తవాన్ని ప్రజలకు అర్దమయ్యేరీతిలో ప్రభుత్వ వ్యూహాత్మకంగా వ్యవహరించింది. దిశ చట్టం స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టడానికి ముందుకు వచ్చింది.అయినా ఆ నేరాలు తగ్గలేదు.రాష్ట్ర సంక్షేమ రంగంలో ప్రభుత్వం అనుహ్యామార్పులు తీసుకుని వచ్చింది. రైతు భరోసా, విద్యాకానుక, విద్యాదీవెన, అమ్మఒడి, బహుజన వృత్తులకు ఆర్థిక చేయూత, వైఎస్సాఆర్ చేయూత, ఆసరా, జగనన్నతోడు ఇలా ఎన్నో కార్యక్రమాలు అందుబాటులోకి వచ్చాయి,జాతీయస్దాయిలో గుర్తింపు పొందింది. రాష్ట్రంలో మెరుగైన పోలీసింగ్‌తో అన్ని రంగాల్లో నేరాల సంఖ్యలో గణనీయంగా తగ్గుముఖం పట్టిందని పోలీసులు స్పష్టం చేస్తున్నారు..మహిళలకు వ్యతిరేక నేరాలతో సహా క్రైమ్‌రేటు అదుపులో ఉందన్నారు.పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు.ప్రభుత్వం నుండి పూర్తి సహకారం లభించడం,పోలీసింగ్‌లో వినూత్న ఒరవడిని సృష్టించడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. మరింత ద్విగుణీకృత ఉత్సాహంతో 2024లో మరింత మెరుగైన పోలీసింగ్‌ను అందిస్తామన్నారు. గణనీయంగా నేరాలు తగ్గుదల వెనుక పోలీసు సత్యశోధకత,ఆధునీకత సాంకేతిక ఉన్నాయన్నారు.విజబుల్ పోలీసింగ్, అవగాహన కార్యక్రమాలను చేపట్టడం, మహిళా పోలీసు సేవల సమర్థవంత నిర్వాహణ, పీడి యాక్ట్ ప్రయోగం, నాటు సారాపై ఉక్కు పాదం మోపడం తదితర చర్యల వల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయని డీజీపీ తెలిపారు. విజబుల్ పోలిసిగ్ ,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సమర్థ వినియోగం, వినూత్న విధానలతో నేరాల కట్టడి సాధ్యమైంది. 2022 కంటే 2023లో రాష్ట్రంలో నేరాలు 8.13 శాతం తగ్గాయి. 2022లో 1,75,612 కేసులు నమోదు కాగా 2023లో 1,61,334 కేసులకు తగ్గాయి. హత్యలు, దాడులు, దోపిడీలు, దొంగతనాలు, ఘర్షణలు, మహిళలపై నేరాలు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమా దాలు గణనియంగా తగ్గుముఖం పట్టాయి. హత్యలు, హత్యాయత్నం కేసులు 10శాతం, దోపిడీలు 28.57శాతం, దొంగతనాలు 37.24శాతం, పగటి దొంగతనాలు 13.41 శాతం, రాత్రి దొంగతనాలు 13.54 శాతం, రోడ్డు ప్రమాదాలు 7.83 శాతం ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 15.20 శాతం, సైబర్ నేరాలు 25.52 శాతం తగ్గాయి. పోలీసు బీట్లు పునర్వ్యవస్థీకరించడం, నిరంతర పర్యవేక్షణ, అనుమానితుల వేలిముద్రల సేకరణ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం వంటి విధానాలను పటిష్టంగా అమలు చేశాం. మహిళా భద్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించి సత్ఫలితాలను సాధించాం. అసాంఘిక శక్తులపై నిఘా, విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, మహిళా పోలీసుల సమర్థ వినియోగం, పీడీ యాక్ట్ ప్రయోగం, కన్విక్షన్ బేస్డ్ విధానాలతో నేరాలను గణనీయంగా తగ్గించగలిగాం. పోలీసు శాఖకు చెందిన 4,92,142 కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించాం. రౌడీల్లో వెయ్యి మంది జైళ్లలో ఉన్నారు.

ఈ ఏడాది 900మంది రౌడీలకు న్యాయస్థానాల ద్వారా శిక్షలు విధిం చగలిగాం. మరో 200 మందిపై పీడీ యాక్ట్ నమోదు చేశాం. 2023లో రాష్ట్రంలో మహిళలపై నేరాలతోపాటు అన్ని రకాల నేరాలను గణనీయంగా తగ్గించడంలో పోలీసు యంత్రాంగం సమర్ధవంతమైన పాత్ర పోషించింది. క్షేత్రస్థాయి వరకు పోలీసింగ్ వ్యవస్థను విస్తృత పరచడం, సమర్థ పర్యవేక్షణ, సున్నిత ప్రాంతాల జియో మ్యాపింగ్ వంటి విధానలతో మహిళలకు పటిష్ట భద్రల. 2022లో కంటే 2023లో మహిళలపై అత్యాచార కేసులు 28.57శాతం, వరకట్న కేసులు 11.76శాతం, మహిళలపై ఇతర నేరాలు 14శాతం తగ్గడమే అందుకు నిదర్శనం. సమర్థ పోలీసింగ్ విధానలతో రాష్ట్రంలో అన్ని రకాల నేరాలు భారీగా తగ్గాయి. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్థంగా కట్టడి చేస్తున్నాం.నాటుసారాపై ఉక్కుపాదం మోపాం. మూడేళ్లలో 5 లక్షల కేజీల గంజాయిని జప్తుచేశాం. గిరిజనులకు 2.52లక్షల ఎకరాల్లో ప్రత్యమ్నాయ పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నాం.ఇక తెలంగాణా రాజకీయాల్లో అనుహ్యం కెసిఆర్ పదవిని కొల్పోయ్యారు.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.ఇక్కడ జనసేన తొమ్మిది స్థానాల్లో పోటీ చేసి ఓటమి చెందింది. ప్రపంచ వ్యాప్తంగా యుద్ధోన్మాద మెఘాలు అలుముకుంటున్నాయి. ఇశ్రాయిల్, పాలస్తీనాలమధ్య తీవ్ర యుద్ధవాతావరణం ఉంది.వందల సంఖ్యలో పసిపిల్లలతో సహా అదిషత్య దాహని బలయ్యారు.చైనా థైవాన్‌పై కాలుదువ్వుతుంది.

రష్యా ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని కొనసాగిస్తుంది.చైనా బరితెగించి ఇండియా మీదకు కాలుదువ్వాలపి ప్రయత్నించి భంగపడింది. మణిపూర్‌లో రిజర్వేషన్‌ల నేపథ్యం మతాలు,జాతుల నడుమ వర్గపోరు సాగుతుంది.ఇక్కడ గిరిజన మహిళలను అత్యంత కిరాతకం నగ్నంగా ఊరేగించారు. దివంగత ప్రధానులు రాజీవ్‌గాంధీ.పివి నరసింహారావుల హయంలో కరసేవ,అనాధికారిక పూర్వనిర్మాణం ఏర్పరుచుకున్న అయోధ్య రామాలయం నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధమైంది. నూతన పార్లమెంటు భవనం ఈ ఏడాది ప్రారంభమయింది. సినిమా రంగంలో ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఉత్తమ గేయం,నేపథ్యానికిగాను ఆస్కార్ అవార్డు లభించింది. ఈ చిత్ర దర్శకుడు రాజమౌళి, కథానా యకులు కొణిదెన రామ్‌చరణ్, నందమూరి తారకరామారావులకు వివిధ దేశాల్లోని చలనచిత్ర సంబంధిత సంస్థల నుంచి అవారులు లభించాయి. అల్లు అరవింద్ జాతీయ స్థాయిలో ఉత్తమనటుడు అవార్డు అందుకున్న తొలి తెలుగు కథానాయకునిగా నిలిచారు. పార్లమెంటు ఉభయసభలు అక్కడే జరుగుతున్నాయి. 2024 జాతీయ,రాష్ట్రీయ రాజకీయాల్లో నూతన పరిణామాలకు నాందిపలకనుంది. జోరువాన గుండెల్లో అలజడి సృష్టిస్తుంది. వర్షం జారుకున్నాక ప్రకృతి ప్రశాంతంగానే పలుకరిస్తోంది. ఇక్కట్లు వేరవకు, అవి

## శ్రీ వేమన సంక్షేమ సంఘం రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయిక





ముఖ్య అతిథిగా కాయల వెంకటరెడ్డి

8లో

## దేశంలోనే ఎక్కువ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

### ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అవ్వా తాతలకు వైఎస్సార్ పెన్షన్ కానుక కింద ప్రతి నెల రూ. 3వేలు చొప్పున అందిస్తూ దేశంలోనే ఎక్కువ మొత్తంలో పెన్షన్ ఇస్తున్న రాష్ట్రంగా అంధ్ర ప్రదేశ్ నిలిచిందని అలాగే ఎక్కువ మందికి పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్ అని రాజ్య సభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార ్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు సోషల్ మీడి యా వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడిం చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వయోధి కులకు నెలనెలా అందిస్తున్న రూ.3వేలు పెన్షన్‌తో ఆర్ధిక భరోసా కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఒక్కో అవ్వా తాతకు గడిచిన నాలుగున్నర ఏళ్లతో వైఎస్సార్ మిగతా 8లో

## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఘనస్వాగతం



8లో

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి

## అధికారం పోయే రోజులు దగ్గరపడ్డాయి

**ఎమ్మెల్సీ వంశీకృష్ణకు ముఖ్యమంత్రి అన్యాయం చేశారు -నేడు జనవరి ఒకటో తేదీ ముఖ్యమంత్రిగా ఆఖరి నూతన సంవత్సరం : బిజెపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు**



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అధికారం పోయే రోజులు దగ్గరపడ్డాయి అని, జనవరి ఒకటో తేదీ ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డికి ఆఖరి నూతన సంవత్సరం అని మాజీ ఎమ్మెల్యే, బిజెపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి విష్ణుకుమార్‌రాజు అన్నారు. ఆదివారం నగర బిజెపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కి రాష్ట్ర మిగతా 8లో

## 70వ వార్డులో వైసీపీ క్యాడర్ రాజీనామా లేఖ

### తిప్పల దేవన్‌రెడ్డికి అందజేత



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గం 70వ వార్డు వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శి, బిసిసెల్ ప్రెసిడెంట్ కురిటి వెంకట సూర్యబాబు, సుమారు వంద మంది మిగతా 8లో

## రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు

**ప్రతి కుటుంబం సంతోషంతో అభివృద్ధి పథంలో పయనించాలి : ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు**



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

రానున్న సంవత్సరం (2024)రాష్ట్రంలోని ప్రతి కుటుం బం అర్ధికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతో షాలుతో జీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయడు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ గత ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృ త్వంలో అభివృద్ధిలో మైలురాయికి శ్రీకారం చుట్టామని వచ్చే సంవ త్సరం అభివృద్ధి సంక్షేమ ఫలాలతో మరింత ఆశాజనకంగా వుంటుందని తారువలోని తన క్యాంపు కార్యాలయం నుంచి పేర్కొన్నారు.

## 11వ వార్డులో ఎంపీ ఎంవివి సత్యనారాయణ కొనసాగుతున్న పాదయాత్ర

### 12వ రోజు 9కి.మీ.మేర కొనసాగిన పాదయాత్ర

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖ తూర్పు నాయోజకవర్గంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వ యకర్త ఎంవివి సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు ప్రతి అడుగుకు ప్రజలు నీరాజనాలు పడుతు న్నారు. 12వ రోజు ఆదివారం విశాఖ ఆరిలోవ, 11వ వార్డు, 16వ సచివాలయం పరిధిలో వివేకనంద నగర్ ఆరిలోవ బిసి కాలనీ ప్రాంతలలో పాదయాత్ర జరిగింది. ప్రాంతాల్లో పాదయాత్రగా ఎంపిపి సత్యనారాయణ గడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విశాఖ స్థానిక జీవీఎంసీ 11వ వార్డు కార్పొరేటర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం పాదయాత్రలో భాగంగా ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంవివి తెలిపారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో చాలా అవసరమన్నారు దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. 2024లో మళ్లీ అతనే ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మిగతా 8లో



### ఏపీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్...

## ఎవ్వరూ తగ్గట్టు లేదుగా



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

కొత్త సంవత్సరంలో ఏపీ రాజకీయం మరింత రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో మూడు నెలల్ల అసెంబ్లీ ఎన్కిలు జరగనుండడంతో ప్రధాన పార్టీలతో పాటు కొత్త పార్టీలు కూడా ఎన్నికలపై ఫోకస్ పెంచాయి. రాబోయే మూడు నెలల్లోనే ఏపి రాజకీయాల్లో అనూహ్య మార్పులు జరగుతాయని నేతలు ప్రకటనలు చేస్తున్నారు. వై నాట్ 175 అనే నినాదంతో మిగతా 8లో

## యువతిపై సామూహిక అత్యాచారం

**విశాఖలో అదృశ్యం.. ఒడిశాలో గుర్తింపు -10 మంది పలు చోట్ల గ్యాంగ్ రేప్ చేసినట్లు బాధితురాలు వెల్లడి -నిందితులను అరెస్ట్ చేసే పనిలో పోలీసులు**



8లో

## కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే వైసీపీ ప్రభుత్వ పతనం తప్పదు

### కార్మిక ప్రజాసంఘాల హెచ్చరిక



8లో

## ఘనంగా 2024 నూతన సంవత్సర వేడుకలు



నగరంలో 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న యువత...

## 2023వ సంవత్సరంకు గుడ్ బై నూతన సంవత్సరానికి స్వాగతం పలుకు కార్యక్రమం



8లో

**బీసీ రోడ్డు టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ ఘనంగా కార్యక్రమ నిర్వహణ**

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో 2023వ సంత్సరానికి గుడ్ బై చెబుతూ 2024వ నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి విచ్చేసి అనంతరం కేక్ కట్ చేసి ముందుగా గాజువాక నియోజకవర్గం ప్రజలందరికి కూడా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో 2023సంవత్సరంలో ఈ గాజువాక నియోజకవర్గంలో ఎప్పుడు నుండో తరతరాలు నుండి పెండింగ్ ఉన్న సమస్యలపై హౌప్ కమిటి సమస్త పరిష్కారం ఎపీఎస్సీ నిర్వాసితుల భూములు సమస్యగానే అలాగే పాత కరుణవానిపాలెం నిర్వాసితులు సమస్య గాని కనితి రోడ్డు మార్కెట్ రోడ్డు వైండింగ్ చేయడం గాని అన్ని వార్డులో ఉన్న రోడ్లు నిర్మాణానికి ఎక్కువడా ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే గాజువాక నియోజకవర్గంలో అన్ని వార్డు కూడా 10కోట్లు 20కోట్లు వరకు అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే గాజువాక నియోజకవర్గంలో నూతన సంవత్సరం 2024లో కొత్త వర్కులు జనవరి నెల ఫిబ్రవరి నెలలో వర్కులు పూర్తిస్థాయిలో పూర్తవు తాయని ఈ గాజువాక నియోజకవర్గంలో వైసీపీని బలోపేతం చేసి మిగతా 8లో

## రాజాధిరాజ వాహనంపై స్వామివారి తిరువీధి సేవ



8లో

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ..

7వ పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్యాయం చేశారు. సీతంరాజు సుధాకర్ మొన్న ఎలక్షన్స్‌లో పోరాట ప్రతిమని చూపించిన వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ రాజు కూడా వైసీపీ పార్టీని వదిలి రావడం జరిగింది. ఎమ్మెల్యేలకు సంవత్సరాలు తరబడి అపాయింట్మెంట్ కూడా ఇవ్వని జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉండడం దురదృష్టకరంగా భావిస్తున్నారు. ఏపీ ల్యాండ్ టిల్టింగ్ యాక్ట జీవో నెంబర్ 512 పైనా అడ్వకేట్ అందరూ నిరసన తెలియజేసిన కనీసం పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం మూడు నెలల తర్వాత మేము అధికారులంకోస్తాము ఈ జీవోని ల్యాండ్ టిల్టింగ్ యాక్ట్‌ని రద్దు చేస్తాము అని మీకు తెలియజేస్తున్నాను చెత్త పైనపన్ను విధించిన ముఖ్యమంత్రికి విశాఖ నగరంలో చెత్త పేరుకు పోయినప్పటికి విశాఖ నగరంలో కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి ఏమి పట్టించు కోవడం విచారకరం చెత్త పరిపాలనకు ఇదోక నిదర్శనం కొంతమంది చెత్త శు భ్రం చేస్తున్నట్టు ఫోటోలు తీయించుకున్న అది ప్రజలకు ఉపయోగం లేదు ఈ సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలి. ఈ ముఖ్యమంత్రికి పబ్లిసిటీ పిచ్చి ఎక్కువ అభివృద్ధి పై ఆలోచన తక్కువ కోడిగుడ్డుపై కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్టిక ర్స్ వేస్తున్నారు. ఇంత ఆరాచక పాలన చేసినప్పటికీ సిగ్గు లేకుండా జగన్ మరల ఓటు అడగడానికి వస్తారు. ప్రజలు వైసీకి ఈసారి ఓటు వేయకుండా ఉండాలి రాష్ట్ర భవిష్యత్తు పిల్లలు, నిరుద్యోగుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకోని ఓటు వేయకూడదు కనీసం ఈ మూడు నెలలు అరాచకాలు ఆపండి వాట్సాప్ మేసేజ్ చేస్తే కూడా అరెస్టులు చేస్తున్నారు. కొత్త సంవత్సరం నుంచి నైనా జగన్ మారుతారని అనుకుంటున్నాను అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## దేశంలోనే ఎక్కువ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

7వ పేజీ తరువాయి..

పెన్షన్ కానుక కింద రూ.1.47 లక్షలు అందిచారని అన్నారు. గత చంద్రబాబునాయుడు పాలనలో ఐదేళ్లలో ఇచ్చింది కేవలం రూ. 58వేలు మాత్రమేనని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రభుత్వం లో కొత్తగా పెన్షన్ మంజూరు కోసం అన్ని అర్హతలూ ఉన్నప్పటికి ముప్పుతిప్పలు పెట్టేవారని, పెన్షన్ తీసుకోవడానికి పడిగాపులు పడేవారని గుర్తు చేశారు. అటువంటి వాటికి చరమగీతం పాడి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లబ్దిదారులు ఇంటి వద్దకే పెన్షన్ అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈమేరకు సీఎం జగన్ లబ్ధిదారులకు లేఖ రాస్తె ప్రజలందరి ఆశీస్సులతోనే ఇదంతా చేయగలుగుతున్నానని మరింత మంచి చేసేందుకు రాష్ట్ర ప్రజలందరి ఆశీర్వాదం కావాలని కోరారని విజయసాయిరెడ్డి తెలిపారు.

## 70వ వార్డులో వైసీపీ క్యాడర్ రాజీనామా లేఖ

7వ పేజీ తరువాయి..

కార్యకర్తలు రాస్తున్న విన్నాపాలు అంటూ వైసీపీ ఇన్చార్జి తిప్పల దేవన్‌రెడ్డికి లేఖను సమర్పించారు. గాజువాక నియోజకవర్గంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి గాజవాక నియోజకవర్గంలో పార్టీకి కష్టపడుతూ పనిచేస్తున్నాము అని గాజువాక నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు దృష్ట్యా మరికొన్ని అన్యవార కారణాల వలన వైఎస్ఆర్సీపీ పార్టీ, పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామ చేయుచున్నాము కనుక మా రాజీనామా లేఖను ఆమోదించవలసింది తిప్పల దేవన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.

## శ్రీ వేమన సంక్షేమ సంఘం రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయిక

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

శ్రీ వేమన సంక్షేమ సంఘం (రెడ్డి సంక్షేమ సంఘం) రెడ్డి కుటుంబ ఆత్మీయ కలయిక ఆదివారం విశాఖపట్నం ముడసర్లోవ పార్క్‌లో కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ ఆత్మీయ కలయికలో వెంకట రెడ్డి మాట్లాడుతూ నన్ను ఆహ్వానించిన కార్యవర్గ సభ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చాలా ఆనందంగా 2023వ సంవత్సరాన్ని ముగించుకోవడం జరుగుతుంది. కుల మత ప్రాంతీయ జాతి బేధాలు లేని మన నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డినీ మరల 2024ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు.

## 11వ వార్డులో ఎంపీ ఎంవివి సత్యనారాయణ కొనసాగుతున్న పాదయాత్ర

7వ పేజీ తరువాయి..

రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో సమర్థిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, చొక్కర శేఖర్‌రావు, బొండా శ్రీనివాస రావు, అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు పలు కార్పొరేషన్ డైరెక్టర్ చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఘనస్వాగతం


7వ పేజీ తరువాయి..

విశాఖసిటీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే వాల్తేరుడివిజన్‌లో నూతనంగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ రైలుకు శ్రీకాకుళం రోడ్ , విజయనగరం, విశాఖపట్నం స్టేషన్లలో ఘన స్వాగతం పలికారు. అమృత్ భారత్ రైలును చూసేందుకు ఔత్సాహిక ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, తోపాటు అన్ని వర్గాల ప్రజలు రైల్వేస్టేషన్‌లకు చేరుకున్నారు. దీంతో రైల్వే స్టేషన్‌లలో పండుగవాతావరణం ఏర్పడింది. అమృత్‌భారత్ పట్టాలు ఎక్కడం పురస్కరించుకొని డివిజన్ రైల్వేస్టేషన్‌లలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పాఠశాల విద్యార్థుల మధ్యపోటీలు నిర్వహించారు. శ్రీకాకుళం లో లోక్‌సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే కె.రామోహనరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బి.ఉమా మహేశ్వరరావు, ఏడీఆర్ఎమ్ ఇన్ఫ్రా సుధీర్ కుమార్ గుప్తా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంఘాల ప్రజానిధులు అమృత్ భారత్ రైలుకు స్వాగతం పలికారు. విజయనగరంలో ఎమ్మెల్సీ పాకల పాటి రఘువర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి పావని, కె.దయానందరావు చీఫ్ ఇంజనీర్, మహేశ్ కుమార్ సహాయ ఏడీఆర్ఎమ్ ఆపరేషన్స్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంఘాలు, విద్యార్థులు తది తరులు ఘనస్వాగతం పలికారు. అమృత్ భారత్‌రైలు వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో అమృత్‌భారత్ రైలు తొలి ఆగమనాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, రైలు ప్రయాణులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. విశాఖ మేయర్ గొలగాని వెంకట కుమారి, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, రైల్వే డివిజినల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం సౌరభ్‌ప్రసాద్ మాట్లాడుతూ రైలులో అందుబాటులో ఉన్న పలు ఆధునిక సౌకర్యాలను తెలియ జేస్తూ అత్యాధునిక పుష్‌పుల్ రైలు భారతదేశంలోనే మొదటిదని అన్నారు. దేశంలోని మధ్యతరగతి వర్గాలకు అత్యాధునిక సాంకేతికత, ఆధునిక సౌకర్యాలతో సౌకర్యాలతో ఈ రైలు అమర్చబడిందని తెలి పారు. ఆంధ్రప్రదేశ్‌లో 14 స్టాప్‌లు ఉన్నాయని ఈ మార్గంలో ఇంత ఆధునిక రైలును ప్రవేశపెట్టినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి భక్తులు విశేష పూజలు

విశాఖపట్నం, డిసెంబర్31, ప్రభాతవార్త



బురుజుపేటలో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మార్గశిరమాసోత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవారికి వక్షసవర్ణార్చన లక్షకుంకుమార్చన వేదపారాయణ నిర్వహించడం జరిగింది. ధర్మప్రచార మాసోత్సవాలు నిర్వహించబడుతున్న నేపధ్యంలో శ్రీ అమ్మవారి ధర్మప్రచార రథం పద్మనాభం మండలంలో పర్యటించనున్నట్టు అనంతరం భక్తులకు అన్నదాన సౌకర్యం దేవాలయ సిబ్బంది అవకాశం కల్పించారు. ఈనేపధ్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం కొత్త రోడ్డు వద్ద గల్లిశ్రీజగన్నాథ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయటం జరిగింది. అందులో భాగంగా శ్రీ అమ్మవారికి త్రికాల పంచామృత అభిషేక సేవలో 18మంది ఉభయదారులు పాల్గొన్నారు. ఈ పూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర గురువారం లలో రూ.7500, లక్ష్మివారంలో రూ.250 చెల్లించి పూజలో పాల్గొనవచ్చును. సాయంత్రం వేద అర్చక సన్నిధి నిర్వహించడం జరిగింది. ఈసభలకు ముఖ్య అతిథులుగా శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామిజీ వేంచేసారు. శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించి అనుగ్రహభాషణ చేశారు. ఈసదస్సులో దేవాలయ కార్యనిర్వహణాధికారి కె శిరీష, 25మంది వేదపండితులు, 25మంది అర్చకులతో బాటు దేవస్థాన వేదపండితులు, ముష్టి వెంకటేశ్వర, చావలి లక్ష్మీనారాయణ, అవధానులు వద్దాదిహనుమాన్ శర్మ కోట పంచముఖి శర్మ ఉపప్రధాన అర్చక బీఎస్ కొడమంచిలి శ్రీనివాసశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలు పరిష్కరించుకుంటే వైసీపీ ప్రభుత్వ పతనం తప్పదు

విశాఖసిటీ డిసెంబర్ 31, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ, మునిసిపల్, సర్వ శిక్ష అభియాన్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం నిర్బంధం ఆపివేసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు నగరంలో కార్మిక ప్రజా సంఘాలు భారీ సంఘీభావ ప్రదర్శ నిర్వహించారు. సంపత్ వినాయక్ టెంపుల్ నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు జరిగిన ప్రదర్శన అనంతరం సభ నిర్వహించారు. ఈ సభకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి అధ్యక్షత వహించారు. సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కె.సత్యనారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ, మునిసిపల్, సర్వశిక్ష అభియాన్ కార్మికులు దీర్ఘకాలంగా తమ సమస్యలపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారని చెప్పారు. ప్రజా ప్రతినిధులకు వినతులు ఇచ్చామని వివిధ రూపాల్లో ఆందోళనలు చేసామని తెలిపారు. అయినా ఫలితం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితిలో సమ్మెకు దిగారని దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే ఈ సంఘాల రాష్ట్ర నాయకులతో చర్చలు జరపాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికులపై నిర్బంధం నిలిపివేయాలని లేనిపక్షంలో జగన్ ప్రభుత్వ పతనం తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుండా సెంటర్ తాళాలు పగలగొట్టించి వేరే వారితో పనిచేయించి ప్రభుత్వం కార్మికులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. దౌర్జన్యం ద్వారా ప్రభుత్వపాలన సాగిస్తుందా అని ప్రశ్నించారు. కనీస వేతనం 26 వేల పిరి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు సుప్రీంకోర్టు ఆదేశం ప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు వంటి ప్రధాన సమస్యలు వెంటనే ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్ చేసారు.

## రాజాధిరాజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ

నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయంవ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం రాజాధిరాజ వాహనంపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమములు యధావిధిగా నిర్వహించిన తర్వాత శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవ మూర్తులను రాజాధిరాజ వాహనము పైన గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను పల్లకీలను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా తిరుప్పావైలోని నాయగనాయ్ నిన్ర నన్దగోపనుడైయ కోయిల్ కాప్పానే 16వ పాశురంతో ప్రత్యేక నీరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకూ ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం రాపత్తు అధ్యయన ఉత్సవములలో భాగంగా ఆలయ ఆస్థాన మండపంలో ద్రావిడ వేద ప్రబంధ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది పలువురు భక్తులు పాల్గొన్నారు.

### వైకుంఠ వాసునిగా దర్శనం ఇవ్వనున్న ఉపమాక వెంకన్న..... సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు దర్శన సౌకర్యం.....

నూతన ఆంగ్ల సంవత్సరాది సెలవు దినాలను పురస్కరించుకుని గరుడాద్రి పర్వతంపై గల మూలవిరాట్ ఆలయంలో సోమవారం తెల్లవారుజామున 5గంటలకు స్వామివారి మూలవిరాట్ కు విశేష అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. దీనిలో భాగంగా ఉదయం ఆరు గంటల నుండి రాత్రి ఆరు గంటల వరకూ కొండపై గల మూలవిరాట్ సన్నిధిలో భక్తులు అందరికీ దర్శన ఏర్పాట్లు చెయ్యడం జరిగిందని ఆయన చెప్పారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి వారి ఆలయంలో తెల్లవారుజామున 5 గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకూ దర్శనములకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. కాగా రాపత్తు అధ్యయన ఉత్సవములు చివరి రోజు కావడంతో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారిని సోమవారం పుణ్యకోటి వాహనంపై వైకుంఠ వాసునిగా అలంకరణ చేసి రాత్రి ఏడు గంటల వరకూ ప్రత్యేక దర్శన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. అలాగే రాత్రి ఏడున్నర గంటలకు వైకుంఠ వాసునిగా ఉన్న స్వామివారి ఉత్సవ మూర్తులను పుణ్యకోటి వాహనముపైన నమ్మాళ్వార్, రామానుజుల వారి ఉత్సవ మూర్తులను సప్పరం వాహనంపైన ఎదురెదురుగా అదిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం రాపత్తు అధ్యయన ఉత్సవముల కార్యక్రమములతో పాటు నిత్య కార్యక్రమములు యధావిధిగా పూర్తి చెయ్యడం జరుగుతుందని చెప్పారు.

## ఏపీలో పెరుగుతున్న పొలిటికల్ హీట్.. ఎవ్వరూ తగ్గట్లేదుగాలి

7వ పేజీ తరువాయి...

ఏపీలోని మొత్తం 175 స్థానాలు గెలుచుకుంటామని అధికార వైసీపీ ధీమా వ్యక్తం చేస్తుంటే.. వై నాట్ పులివెందుల అని టీడీపీ కౌంటర్ ఇచ్చింది. టీడీపీ, జనసేన కూటమితో వైసీపీని ఓడిస్తామని చంద్రబాబు అండ్ టీమ్ ప్రకటనలు చేస్తుంటే.. వైసీపీ నుంచి రియాక్షన్ కూడా అదే స్థాయిలో ఉంది. టీడీపీ సొంతంగా 175 స్థానాలకు పోటీ చేస్తుందా అని వైసీపీ సీనియర్ నేత, ఏపీ మంత్రి బొత్స సత్యనారాయణ కామెంట్ చేశారు. ప్రత్యేక హోదా సహా ఏపీకి హక్కుగా దక్కాల్సిన విభజన హామీలను సాధిస్తామంటూ కొత్త పార్టీతో ముందుకొచ్చారు మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ. జై భారత్ నేషనల్ పార్టీ అనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసిన ఆయన 175 అసెంబ్లీ స్థానాలు, 21 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపారు. ఏపీలో అసెంబ్లీ ఎన్నికల దగ్గరపడుతున్న కొద్దీ పొలిటికల్ హీట్ మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఏపీలో సత్తా చాటుతామని ప్రకటనలు చేస్తుండటంతో రాబోయే కాలంలో రాజకీయం మరింత రసవత్తరంగా మారొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

## మహిళలు అన్నీ రంగాల్లో ముందుండాలి...



పాడేరు,డిసెంబర్31, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి నారీ శక్తి సమ్మేళనంలో భాగంగా ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో నారీ శక్తి సమ్మేళనం సమితి పాడేరు ఆధ్వర్యంలో సుమారు 1000 మంది మహిళలతో నారి శక్తి సమ్మేళనం వీఆర్ ఫంక్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాడేరు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.హేమలతా దేవి, పాడేరు ఏటిడబ్ల్యూఓ రజినీ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్నీ విధాలుగా సహకరిస్తునందున వాటిని మహిళలు అందిపుచ్చు కోవాలని కోరారు. అలాగే మన దేశ సంస్కృతి, సంప్రదాయాలు విలువలను పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పించాలని అన్నారు. నారి శక్తీ సమ్మేళన జిల్లా ప్రతినిధి ఉజ్వాల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్‌లు కల్పించడం హార్శించదగ్గ విషయం అని పేర్కొన్నారు. అనంతరం అయోధ్య నుంచీ పాడేరు వచ్చిన అయోధ్య అక్షింతలను థింసా నృత్యాలతో వీఆర్ పంక్షన్ హాల్ నుంచీ పాడేరు మోద కొండమ్మ వారి ఆలయానికి ఊరేగింపుగా తీసుకు వచ్చారు. జిసిసి మాజీ డిఎం, బీజేపీ నేత కురుస పార్వతమ్మ, ఎం.శాంతకుమారి, బడ్నాయిని మత్యమ్మ, సత్యవతి, పద్మ, నారాయణమ్మ, శ్రీ లక్ష్మి, వివిధ శాఖలలో పని చేస్తున్న మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవం

పాడేరు, డిసెంబర్31, ప్రభాతవార్త



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయం ఘనంగా నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాను అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు పి.చిన్నారావు ఎగురవేసారు. చిన్నారావు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 1970 డిసెంబర్ 30, 31 తేదీల్లో కేరళలో ఏర్పడి అధ్యయనం పోరాటం నినాదంతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలతో గత 53సం.గా దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిందని ఈ క్రమంలో ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారనీ వారందరి ఆశయాల కోసం పని చేస్తామని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఎస్ఎఫ్ఐ పోరాటాలు మరింత బలపడాల్సిన అవసరం ఉందని దీనికి విద్యార్థులతో పాటు ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020ను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. విద్యావ్యవస్థలో మతతత్వాన్ని పెంచి పోషించేందుకు తీసుకు వచ్చిన ఈ విధానం దేశంలో పేద విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. నూతన విద్యా విధానం రద్దు కోసం జనవరి 12వ తేదీన చలో ఢిల్లీ నిర్వహిస్తున్నామని అన్నారు, అదేవిధంగా ఎస్ఎఫ్ఐ 53 ఏళ్ల త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తులో అల్లూరి జిల్లాలో మరింతగా విద్యార్థుల సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని అల్లూరి జిల్లా ప్రభుత్వ అభివృద్ధికి కార్యక్రమాన్ని రూపొందిస్తామని అల్లూరి జిల్లాలో ప్రభుత్వ బీఇడీ,పీజీ కళాశాల కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయబోతున్నామని జీవో నెం.77రద్దు అయ్యే వరకు పోరాడుతామని అన్నారు. అదేవిధంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో, కళాశాలలో హెల్త్ వాలంటరీలను నియమించి, విద్యార్థుల మృత్యువాత నివారించాలి. పెండింగ్‌లో ఉన్న నాడు నేడు పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పి సింహాద్రి,ఎస్ మత్స్య రాజు, పి.వరహాలు, పి రమణ, అచ్చి బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

## అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, డిసెంబర్31, ప్రభాతవార్త



2024 నూతన సంవత్సరం సందర్భంగా అల్లురిసీతారామరాజు జిల్లా లో ఉన్న జిల్లా ప్రజలకు,పాడేరు నియోజకవర్గంలో ఉన్న అన్నివర్గాల ప్రజలకు,వైసిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, అభిమానులకు,అధికారులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు,పోలీస్ శాఖకు,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ గిరిజనాభివృద్ధికు సహకరిస్తున్న పాత్రికేయ మిత్రులకు,స్వచ్ఛంధ సంస్థలకు, శ్రేయోభిలాషులకు,స్నేహితులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఈ ఏడాది ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయుఆరోగ్యాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ అన్ని రంగాల్లో ముందుండాలని గిరిజనుల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అలాగే పాడేరు నియోజక వర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో ఉండలని అమ్మవారిని ప్రార్థిస్తూ అందరికీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ముగిసిన రామానాయుడు పాదయాత్ర



మాడుగుల, డిసెంబర్ 31, ప్రభాతవార్త

మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు చేపట్టిన పాదయాత్ర ఆదివారంతో ముగిసింది. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా గత నాలుగు రోజులు పాటు మాడుగుల మండలంలో నిర్వహించిన పాదయాత్ర ఆదివారం మాడుగులకు చేరుకుంది. ఈ సందర్భంగా పురవీధులలో పాదయాత్ర నిర్వహించిన తర్వాత బస్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ జరిగిన సభలో రామానాయుడు మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఎండగట్టారు. ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఇంకా మోసపోవద్దని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మద్యం మాఫీ చేస్తానని మద్యాన్ని మాఫీయాగా మార్చారని విమర్శించారు. భూ దందాలు ఇసుక దందాలు ఈ ప్రభుత్వంలో ఎక్కువ అయ్యయని నిరుద్యోగులు నిరాశలో ఉన్నారని, ఉద్యోగులు ఆందోళన బాట పట్టారని రహదారులు చిన్న బిన్నంగా మారని విమర్శించారు. ఇన్ని రోజుల్లో రానున్న రోజుల్లో ప్రభుత్వానికి గట్టు బుద్ధి చెప్పి సంక్షేమ అభివృద్ధి సారధి అయిన చంద్రబాబు నాయుడుకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల అనేకమంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. మాడుగుల మండలంలో పాదయాత్రకు విశేష స్పందన లభించిందని రామానాయుడు అన్నారు.

## తుని స్టేషన్లో అమృత్ భారత్ రైల్‌కు జెండా ఊపిన అఖిలపక్షాల నేతలు



పాయకరావుపేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్‌గా ఆవిష్కరించిన అమృత్ భారత్ రైల్‌కు బిజెపి, వైసిపి, టిడిపి సహా పలు పార్టీలకు చెందిన నాయకులు తుని రైల్వే స్టేషన్ వద్ద ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు జెండా ఊపి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మాల్దా పట్టణం నుంచి బెంగళూరుకు కేంద్ర రైల్వే శాఖ తాజాగా ప్రవేశపెట్టిన అమృత్ భారత్ సాధారణ పాసింజర్ రైలు ఈ సాయంత్రం మూడు గంటలకు విశాఖపట్నం నుంచి విజయవాడకు ట్రైల్ పద్ధతిపై ప్రారంభించిన మీదట అక్కడ నుండి తుని రైల్వే స్టేషన్ చేరుకునే సరికి రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు ఆధ్వర్యంలో పలు రాజకీయ పక్షాల నాయకులు పాల్గొని అమృత్ భారత్ రైలుకు జండా ఊపిరి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. జెడ్ ఆర్ యుసిసీ సభ్యులు,వైకాపా నాయకులు బోడపాటి శ్రీను, టీడీపీ నాయకులు యనమల కృష్ణుడు, పోలినాటి శేషగిరిరావు, తుని వాణిజ్య మండలి (చాంబర్ ఆఫ్ కామర్స్) అధ్యక్షులు బంగారు రాజు, రాజకీయ పక్షాల నాయకులు రామకృష్ణ నాయకులు, ప్రగడ చక్రరావు, పృధ్వి వర్మ, స్టేషన్ మేనేజర్, రైల్వే డిప్యూటీ పోలీస్ సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## దళిత బహుజనులపై అస్సాం సీఎం అనుచిత వ్యాఖ్యలు అమానుషం

### దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్

పాయకరావుపేట,డిసెంబర్ 31 ప్రభాతవార్త



గత మంగళవారం జరిగిన ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో అస్సాం సీఎం హిమంత్ బిస్వా శర్మ దళిత బహుజనులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు,సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం ఆయన ఇక్కడ పార్టీ కార్యాలయంలో స్థానికులతో మాట్లాడుతూ దళితు జాతిని అవమానపరిచే విధంగా అప్రస్తుతి వ్యాఖ్యలు చేసిన అస్సాం సీఎంపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్య బ్రాహ్మణ. క్షత్రియ,ఆర్య వైశ్యలు మూడు వర్ణాలకే సేవలు చేయడానికే సూద్రులను బ్రహ్మ పుట్టించారన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సూద్రులు ఈ మూడు వర్ణలకు బానిసలగా ఉండాలనే సనాతన ధర్మం మార్గంలో బీజేపీ సర్కార్ పనిచేస్తుందని దుయ్యబట్టారు. కుల విచ్చిన్నం, కుల ద్వేషం, దురహంకారంతో రాజ్యాంగం నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడిన అస్సాం సీఎంపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ను కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు.ఆయన వ్యాఖ్యలను దళిత బహుజన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దళిత బహుజన సూద్ర జాతులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన సీఎం హిమంత్ శర్మ బహిరంగాను క్షమాపణలు చెప్పాలని, లేని యెడల నిమ్న సూద్ర జాతులు పెద్ద ఎత్తున తిరుగుబాటు చేస్తారని హెచ్చరించారు. తక్షణమే సీఎం పదవి నుండి హిమంత్‌ను బర్త్ రఫ్ చేయాలని అస్సాం గవర్నర్,భారత రాష్ట్ర పతి లను కోరారు. ఈ వ్యాఖ్యలతో బీజేపీ పార్టీ నిజ స్వరూపం దళిత బహుజన సూద్ర జాతుల పట్ల బీజేపీ నీచ వైఖరిని సీఎం హిమంత్ బిస్వా శర్మ బయట బయట పెట్టారంటూ ఆయన బీజేపీ, ఆర్ఎస్ఎస్లోని బీసీ, ఎస్సి, ఎస్టీ నేతలు ఇప్పటి కైనా గుర్తెరిగి పరివర్తన చెందాలని కృష్ణ స్వరూప్ హితవు పలికారు. ఈ దేశ భూమి పుత్ర సామాజిక పరివర్తకులు మహనీయులు బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతి భా పూలే, గౌతమ్ బుద్ధిని మార్గంలో పయనించాలని కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మద్దెల ప్రవీణ్ కుమార్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇటికాల గణేష్, డిబిపి నాయకులు పెండ్యాల సుచంద్రరావు,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు కాపు పిక్నిక్

యలమంచిలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఆదివారం పెన్ చెరువు సమీపంలో గల మామిడి తోటలో తూర్పు కాపు పిక్నిక్ ఏర్పాటు చేశారు. బోధుపు గోవింద్ బోద్ధపు ఎర్రయ్య దొర, తూర్పు కాపు సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పిక్నిక్‌లో కాపు నాయకులు ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఎలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సుందరపు విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తూర్పు కాపులంతా సంఘటితంగా ఐక్యంగా ఉండాలని అందరూ కలిసి పోరాడితే ఏదైనా సాధించగలుగుతామని కలిసికట్టుగా అందరం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలు సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. చిన్న వయసు నుండి పెద్ద వయసు గల వారందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, తూర్పు కాపు సంఘ సభ్యులు కొటారు కొండబాబు, డాక్టర్ త్రినాధ్ దాసరి కుమార్ గొర్ల నానాజీ కాండ్రకోట చిరంజీవి శేషగిరి వెంకటేష్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

యలమంచిలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త



యలమంచిలి సర్కిల్ పరిధిలో 2023 సంవత్సరానికి గాను ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నమోదు చేసిన కేసు వివరాలను ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు వెల్లడించారు. ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం 2023వ సంవత్సరం ఎంవి కాంపౌండ్ కేసులు నమోదు చేసినవి 17,913 చలానా రూపంలో 3577200 అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. 2023 మద్యం సేవించి వాహనాలు నడిపిన వారు నమోదు చేసిన కేసులు 930 అని రహదారి భద్రత కోసం సర్కిల్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు యలమంచిలి సర్కిల్లో ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఈశ్వరరావును బుచ్చయ్యపేట ఎస్సైగా బదిలీపై వెళుతున్నారు. శుక్రవారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐలకు ఎస్పీ బదిలీల ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీల్లో ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు బుచ్చయ్య పేటకు బదిలీపై వెళ్తున్నారు.

## యువతిపై సామూహిక అత్యాచారం

(విశాఖ క్రైమ్ -ప్రభాత వార్త )



పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం అందూరు ఆత్రుతగా ఎదురు చూస్తున్న సమయంలో విశాఖలో ఓ దారుణం ఘటన వెలుగుచూసింది...ఓ యువతి సామూహిక అత్యాచారానికి గురైనట్టు ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలిసులు వెనువెంటనే రంగంలోకి దిగి బాధితురాలు స్టేట్మెంట్ ఆదారంగా నిందితుల వేట సాగించారు. పోలిసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయ. నాలుగో పట్టణ పోలిస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 17 ఏళు యువతి 17 సాయంత్రం విశాఖలో అదృశ్యమైంది. దీంతో యువతి తండ్రి సురేష్ బెహ్రా పోర్ట్ టౌన్ పోలిసులకు ఫిర్యాదు చేసాడు ఇలా ఉండగా అదృశ్యమైన యువతీ తన సొంత రాష్ట్రంల ఒడిశాలో పనిముద్ర గ్రామంలో డిసెంబర్ 23న గుర్తించబడింది. వెంటనే పోలిసులు అక్కడికి చేరుకొని యువతీ సురక్షితంగా డిసెంబర్ 25న విశాఖకు తీసుకొచ్చారు .పది మంది వేర్వేరు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడానికి దర్యాప్తు ముమ్మరం చేసారు. యువతిని జార్ఖండ్ లోని, విశాఖలోని పలు సార్లు నిందితులు అత్యాచారం చేసినట్టు బాధితురాలు పోలిసులకు తెలిపింది.

### పలు చోట్ల గ్యాంగ్ రేప్...

బాధిత యువతిని వారం రోజుల క్రితం ఓ యువకుడు ఫోర్త్ టౌన్ పీఎస్ పరిధిలో ఓ హోటల్ గదిలోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసినట్టు అనంతరం అతని స్నేహితుడిని రప్పించి బెదిరించి అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది.దీంతో ఆమె మనస్థాపనకు గురైన విశాఖ బీచ్ కి బాధపడుతున్న సమయంలో కొందరు ఆమెను ఓదార్పు చేసినట్టు నమ్మించి ఓ గదిలో తీసుకెళ్లి బలవంతంగా రెండు రోజులపాటు అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది. అలాగే విశాఖ నుండి యువతిని ఒడిశా తీసుకెళ్లి మరికొందరు అత్యాచారం చేయగా ఆమె తప్పి ంచుకోవడంతో ఈ గ్యాంగ్ రేప్ విషయం బయటకొచ్చింది.బాధితురాలి స్టేట్మెంట్ ఆధారంగా పోలీసులు నిందితులను అరెస్ట్ చేసే పనిలో పడ్డారు.

## 2023వ సంవత్సరంకు గుడ్ బై నూతన సంవత్సరానికి స్వాగతం పలుకు కార్యక్రమం

7వ పేజీ తరువాయి..

జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకొని బాధ్యత మనందరిపై ఉందని తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైనికులుగా పనిచేయాలని నాగిరెడ్డి అన్నారు. ఈకార్యక్రమంలో తిప్పల దేవన్‌రెడ్డి, వార్డు కార్పొరేటర మహమ్మద్ ఇమ్రాన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మారిటిపూడి పరదేశి వైమస్తానప్ప, గొందేసి మహేశ్వరి రెడ్డి రాజన్న, వెంకట్రావు, ధర్మాల శ్రీనివాస్‌రెడ్డి, గొందేసి శ్రీనివాస్‌రెడ్డి, గంగులూర కాకినాడ పెంటారావు, ఎండి గౌస్ పాములరాంశాస్త్రి పెట్టా రెడ్డి ప్రభాకర్ రెడ్డి మధుసూదన్‌రెడ్డి లోకనాధం, పితాని అన్నవరం పుష్ప రామలక్ష్మి తదితరుతలు పాల్గొన్నారు.

## కొత్త ఏడాదిలో సుఖసంతోషాలతో ఉండాలి

**- జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున**

విశాఖసిటీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో హాయిగా జీవించాలని ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లిఖార్జున ఆకాంక్షించారు. అంతా మంచి జరగాలని కొత్త లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకోవాలని మరెన్నో విజయాలను ఆందుకోవాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రకటన ద్వారా జిల్లా ప్రజలకు నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు. 2023 ఏడాదిలో అటు రాష్ట్రంనుంచి ఇటు జిల్లా యంత్రాంగం నుంచి జిల్లా ప్రజలకు ఎన్నో రకాల ఉత్తమ సేవలు అందాయని ఈ కొత్త ఏడాదిలో అంతకుమించి ఉత్తమమైన సేవలు అందు తాయని ఆశిస్తున్ననట్లు పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగంలోని ఉద్యోగులు, సామాన్యప్రజలు వారి లక్ష్యాలు సాధించేందుకు మరెన్నొ మైలురాళ్లు దాటేందుకు 2024 ఏడాది సరికొత్త వేదిక కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి గ్రామసభలు దోహదం

**- ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు**



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి గ్రామసభలు ఎంతగానో ఉపయోగపడ తాయని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈ మేరకు 45వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం రజకుల కాలనీలో ఆదివారం 45వ వార్డు కార్పొరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు కెకె రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కరానికి చర్యలు చేపడుతున్నారు. ఈసందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో రజకులకు ఇల్లు ఇచ్చారని అనంతరం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో పేద ప్రజలు పట్టాలు పొందలేకపోయారని కెకె రాజు అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయా గృహాల్లో నివాసముంటున్న పేదలకు సంక్రాంతి లోపు పట్టాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టారని అన్నారు. 45వ వార్డు అధ్యక్షులు పైడి రమణ హరిపట్నాయక్ యాదవరాజు బాబురావు దుర్గ , సన్ని నాయుడు వెంకట్రావు గంట అప్పారావు, రాంబాబు నరసింగరావు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మతాలకు అతీతంగా పేద భక్తులకు పుణ్యక్షేత్రాల దర్శనాలు

విశాఖసిటీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త,



తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతీ ఏటా పేద ముస్లింలను మక్కాయాత్ర కు పంపిస్తూ ఆదరిస్తున్న తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ నజీర్ నూతన సంత్సరం సందర్భంగా పేద క్రిస్టియన్‌ను జెరుసలాం యాత్రకు , హిందువులకు కాశీయాత్రకు పంపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు ఒక ప్రకటన విడు దల చేసారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఏడాది నుంచి ముతవెల్లలను వారి వారి పుణ్యతీర్థా లకు పంపించాలని సంకల్పించామని తెలిపారు. ఇప్పటివరకు ఆదరిగిని మక్కాయాత్రకు పంపించామని ఈ ఏడాది నుంచి జెరూసలెం యాత్రకు వెళ్లే ఒక పేద క్రిస్టియన్‌కు ఏళ్లై వేలరూపాయల సహాయం అందజేస్తానని తెలిపారు. పేద హిందువులకు కాశీ యాత్రకు వెళ్లేందుకు పూర్తి ఆర్థిక సహాయం అందిస్తానని తెలిపారు. అన్ని మతాలు తనకు ఒక్కటేనని ఆయన తెలియజేశారు. సమాజంలో అన్నివర్గాల ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించి అన్ని మతాలకు సరైన గౌరవం ఇచ్చి అన్నిరకాల పథకాలతో ఆర్థికంగా సామాజికంగా ఆదుకున్న ఏకైక నేత చంద్రబాబునాయుడు అని కొనియాడారు. తాను జీవించినంత కాలం ప్రతీఏటా ఒక పేద ముస్లిం ఒక పేద క్రిస్టియన్ ,ఒక పేద హిందువును మక్కా, జెరూసలెం, కాశీయాత్రకు పంపుతానని నజీర్ ప్రకటనలో హామీ ఇచ్చారు. పార్టీ నేతలు లబ్ధిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు.

## విజయవంతమైన వైఇఎస్ వనభోజనాలు

**- భారీగా తరలివచ్చిన యాదవ ఉద్యోగులు- హాజరైన మేయర్,వంశీ, ఒమ్మి సన్యాసిరావు, తదితరులు**

జ్ఞానాపురం , డిసెంబరు 31, ప్రభాతవార్త



యాదవ ఉద్యోగులు సంఘీతితంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడం ద్వారా సమాజాభివృద్ధి జరుగుతుందని జనసేన నాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాస్ దంపతులు తదితరులు యాదవ ఎంప్లాయిస్ సంఘం నిర్వహించిన వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల సమరంలో యాదవులంతా సంఘీతంగా యాదవ నాయకులను బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో లక్షల్లో యాదవులు రాజకీయంగా ఎదుగుతున్నారన్నారు. వారికి అన్ని పార్టీలు ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులు వారి కుటుంబాలు ఇలా ఏటా వనభోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ద్వారా వారి సంఘిత శక్తి నిరూపితమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మేయర్ హరి వెంకట కుమారి హాజరై యాదవ ఉద్యోగులకు శుబాబినందనలు తెలిపారు. పేదరికంలో ఉంటూ ప్రభుత్వ పథకాలు తెలియని యాదవులకు ప్రభుత్వ లబ్ది చేకూర్చేలా వారిని ప్రోత్సహించాలని ఉద్యోగులను కోరారు. కార్యక్రమంలో మహిళలకు, బాలలకు పోటీలు నిర్వహించారు. వారిలో గెలుపొం దిన వారికి మేయర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని వైఇఎస్ గౌరవ అధ్యక్షులు పగోతి చిన్నారావు, అధ్యక్షులు ఉరుకూటి రాజారావు, ప్రధాన కార్యదర్శి డొక్కర శ్రీనివాసరావు, ఒమ్మి వెంటక కృష్ణ, సిఐ అప్పారావు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వైశ్యరాజు జ్యూయలర్స్ ఆధ్వర్యంలో వైఎంసీఏ బీచ్‌రోడ్డులో 5కె రన్

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



సంపత్ వినాయక టెంపుల్ దరిలో వున్న వైశ్యరాజు జ్యూయలర్స్ ఆదివారం ఉదయం వైఎంసీఏ బీచ్‌రోడ్డు నందు 5కె రన్ కార్యక్రమం ను జివిఎంసీ అదనపు కమిషనర్ డా. వి. సనా ్యసిరావు ఫ్లాగ్ చేసి 5కె రన్ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ రన్‌లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. మొదటి విజేతకు 2గ్రాముల బంగారు నాణెంను రెండొవ విజేతకు 100గ్రాముల సిల్వర్ నాణెంను మూడవ విజేతకు 50గ్రాముల సిల్వర్ నాణెం, జివిఎంసీ అదనపు కమీషనర్ వై. శ్రీనివాసరావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా వుండాలని రాబోయో క్రొత్త సంవత్సరం ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరముగా వుండాలని ఆశిస్తూ స్వాగతం పలుకుదామని వైశ్యరాజు జ్యూయలర్స్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరిరాజు తెలియజేశారు. అలాగే మన విశాఖను ఈకో వైజాగ్ గా చూసుకోవాలని బాధ్యత ప్రతి ఒక్కరది అని తెలియజేశారు. కార్యక్రమంలో జివిఎంసీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. ఈఎస్ఎన్ నరేష్‌కుమార్, ఉత్తమసేవలను అందిస్తున్న జివిఎంసీ కొంతమంది ప్రతినిధులకు వైశ్యరాజు నరేష్‌కుమార్ రాజు , శ్రీ వైశ్యరాజు కిరణ్‌కుమార్ రాజు, తదితరులు పాల్గొన్నారు.




## 7న బిజేపి బీసీ సామాజిక చైతన్య సభ

విశాఖసిటీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త,



సామాజిక సభ పేరుతో భారతీయ జనతా పార్టీ బహిరంగ సభ నిర్వహించబోతుంది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజేపి జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. ఈనెల 7 న బీసీ సామాజిక సభ ప్రకటన చేసారు. ఈ సందర్భంగా రొంగలి గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిలదీస్తూ భారతీయ జనతాపార్టీ సామాజిక చైతన్యసభను నిర్వహిస్తుందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలను నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ బీసీ సామాజిక చైతన్యసభను నిర్వహిస్తుంది అన్నారు. 7 జనవరి న ఏస్‌రాజా కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించే ఈ సభ ద్వారా జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహాన్ని ప్రజలకు తెలియజేస్తామని ఈ రాష్ట్రంలో వైసీపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సమాజం వంచనకు మోసానికి గురైందని మేనిఫెస్టిలో ఎన్నికల ముందు పాదయాత్రలో బీసీల కోసం ఎన్నో హామీలు ఇచ్చి ఆ హామీలు తుంగలో తొక్కిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. జీరో బిసి బడ్జెట్ తో పాలన చేసిన ఏకైన ప్రభుత్వం వైసీపీ ప్రభుత ్వం 56 కార్పొరేషన్లును ఏర్పాటు చేసి ఒక్క కార్పొరేషన్‌కి కూడా నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లను మెంబర్లుకు నిధులు కల్పించకుండా బీసీ సమాజాన్ని అవమానపరిచారని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. బీసీ సబ్సిడీ రుణాలు నిలిపివేసారని బీసీ పారిశ్రామిక వ్యాప్తులకు మూలధన రుణాలు సబ్సిడీ వడ్డీ రుణాలు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. బీసీ సంక్షేమానికి బీసీల అభివృద్ధికి పనిచేయవలసినటువంటి బీసీ కార్పొరేషన్‌ని నిర్వీర్యం చేసారని ఆయన చెప్పారు. అదేవిధంగా బీసీ విద్యార్థులకు తీరని ద్రోహం చేస్తూ శిక్షణ నైపుణ్య తరగతులు గాని అలాగే బీసీ స్టడీ సెంటర్లును గాని మూసి వేసే పరిస్థితి తీసుకొచ్చాని తెలిపారు. సంక్షేమ హాస్టల్స్‌లో సరైన సదుపా యాలు లేవని ఆయన తెలిపారు. ఏ రోజున బీసీల కోసం వారి పిల్లల భవిష్యత్తు కోసం ఒక్క కార్యచరణ కూడా చేయకుండా బీసీలను ఉద్ధరించామని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటు అని ఆయన దుయ్యబట్టారు అదేవిధంగా బీసీ కమిషన్ ఏర్పాటు చేసారని కానీ ఆ బీసీ కమిషన్‌కి చట్టబద్ధత చేయకుండా బీసీలను వంచన చేసిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం ఏ విధంగా బీసీల కోసం చట్టబద్ధత లేనటువంటి బీసీ కమిషన్ పనిచేస్తుందో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. బీసీల భూములకు రక్షణ లేదని బీసీలపై దాడులు పెరుగుతున్నాయని వీటిని నిరోధించే చట్టాలు లేవని ప్రశ్నించేటువంటి వ్యవస్థలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేసారు. ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపిశ్రీనివాస్ , మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు , మాజీ శాసనమండలి సభ్యులు పివీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథ్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లి శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి కుంటుబుక్త శ్రీనివాస్ ఓబిసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వల్లి రెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ మురళి, ఓబిసి మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన మహిళకు ఎమ్మెల్సీ పరామర్శ

ఆరిలోవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల తోటగరువు ప్రాంతంలో నివాసముంటున్న వెంకటలక్ష్మి అనే మహిళ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర అనారోగ్యంతో గత కొంత కాలంగా ఇంటి వద్దనే ఉంటున్న ఆమెను ఆదివారం ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ పరామర్శించారు. అనంతరం వైద్యుల సూచనలు పాటించి త్వరగా కోలుకోవాలని ఆమెకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో దూళి రఘు, సునీల్, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## ముడసర్లోవలో రెడ్డి సంక్షేమ సంఘం ఆత్మీయ సమ్మేళనం

ఆరిలోవ, డిసెంబర్ 31, ప్రభాతవార్త



శ్రీ వేమన సంక్షేమ సంఘం (రెడ్డి సంక్షేమ సంఘం) ఆధ్వర్యంలో ఆదివారం ముడసర్లోవ రోజ్ గార్డెన్‌లో రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గ భవన నిర్మా ణానికి వీలుగా స్థల కేటాయింపునకు తన వంతు కృషి చేస్తానన్నారు. వీడీసీఏ కార్యదర్శి ఎస్. ఆర్. గోపీనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సత్తి రామకృష్ణారెడ్డి, ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డి, తదితరులు సమావేశంలో ప్రసంగిస్తూ రెడ్డి కులస్తుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని, రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న పేదల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. వివిధ రంగంలో రాణిస్తున్న వారికి చేయూత నందించాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వయస్సుకు సంబంధం లేకుండా చిన్నరులతో పాటు పెద్దలు కూడా రోజంతా ఆటపాటలతో మునిగితేలి సరదాగా గడిపారు.

## అమృత్ భారత్‌కు ఘన స్వాగతం

**పండుగ వాతావరణంలో విశాఖలో పట్టాలెక్కిన రైలు**

జ్ఞానాపురం , డిసెంబరు 31, ప్రభాతవార్త



ప్రధాని నరేంద్ర మోది ప్రారంభించిన అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు విశాఖలో ఘనంగా స్వాగతం పలికారు. దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపుదిద్దుకున్న ఈ రైలుకు దేశ వ్యాప్తంగా బారీగా ప్రచారం లబించింది. మద్య తరగతి ప్రయాణికులకు ఎంతో సౌఖర్యవంతమైన రైలుగా దీనిని రూపొందించినట్టు రైల్వే డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆదునిక వసతుల కల్పిస్తూ మద్య తరగతి ప్రయాణికులు కూడా ఎంతో ఆనందంగా ప్రయాణించే ఈ రైలు దేశంలో పరుగులు పెట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ రైలును ప్రధాని తొలిసారిగా అయోద్య నుంచి ప్రధాని ప్రారంభించారు. మాల్దా టౌన్- ఎస్ఎంవి బెంగుళూర్‌ల మద్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ మీదుగా నడవనుంది. ఈ రైలు ఆదివారం విశాఖకు చేరింది. ఈ రైలు తూర్పు కోస్తా పరిదిలో శ్రీకాకుళం రోడ్డు, విజయనగరం, విశాఖ స్టేషన్‌ల మీదుగా నడువనుంది. ఏపి పరిదిలోని అన్ని స్టేషన్‌లలో భారీగా జనాలు, విద్యార్థులు తరలివచ్చి అమృత్ భారత్‌కు స్వాగతం పలకడం చారిత్రాత్మికంగా నిలుస్తుంది. శ్రీకాకుళం రోడ్డుకు స్పీకర్ తమ్మి నేని సీతారాం, పార్లమెంట్ సభ్యులు రామ్మోహన్ నాయుడు, బిజెయు జిల్లా అధ్యక్షులు ఉమా మహేశ్వరరావు, ఎడిఆర్ఎం సుదీర్ కుమార్ గుప్తా, పలు రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖులు, యూనియన్లు తదితరులు పాల్గ్ని అమృత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. అలాగే విజయనగరంలో ఎంఎల్సి పాకలపర్తి రఘువర్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి పావని, చీప్ ఇంజనీర్ ధనంజయరావు, ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహు తదితరులు రైలుకు ఘన స్వాగతం పలికారు. విశాఖపట్టణంలో అమృత్ భారత్ రైలుకు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, ఎంపి జీవిఎల్ నర్సింహరావు, డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. డిఆర్ఎం మాట్లాడుతూ ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖ డివిజన్ పరిధలో పలు అబివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌లు ఈ రైలును వాల్తేరు డివిజన్ మీదుగా ఏర్పాటు చేయడం ఆనందించే అంశమన్నారు. వారికి ఈ డివిజన్ తరుపున కృతజ ్ఞ తనలు తెలియపర్చారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ రైల్వే స్టేషన్‌లలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

## ప్రధానమంత్రి జన్‌మన్ పథకంపై గ్రామసభలు

కూనవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త:



ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ (పి.ఎం. జన్‌మన్) పథకంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం కూటూరు సచివాలయం పరిధిలోని కొండలపై నివసిస్తున్న కొండరెడ్ల గ్రామాల్లో అధికారులు ఆదివారం గ్రామ సభలను నిర్వహించారు. ఆదివాసి కొండరెడ్లకు అన్ని మౌళిక వసతులు కల్పించే ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం ఈ పథకం రూపొందించింది. మండలంలోని కొండరెడ్ల గ్రామాలనైన గబ్బిలాల గొంది, పాత కార్వానుకొండ, కొత్త కార్వాను కొండలలో గ్రామ సభలను నిర్వహించారు. ఈ పథకం వివరాలను కొండరెడ్లకు అధికారులు వివరించి గ్రామ సభలను నిర్వహించారు. ఈ పథకంలో వారికి పట్టా ఇండ్లతో పాటు ఇతర మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని వారికి వివరించడం జరిగింది. ఈ గ్రామ సభలలో ఆధార్‌కార్డు లేని వారిని 22మంది, జాబ్‌కార్డు లేని కుటుంబాలు 13, బర్త్ సర్టిఫికేట్ లేని వారిని 14, కులధృవీకరణ పత్రం లేని 52 మందిని , ఆదాయం సర్టిఫికేట్ లేని 62 మందిని, ఆరోగ్య శ్రీ కార్డు లేని ఒకరిని గుర్తించడం జరిగింది. గ్రామసభల్లో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారి బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి పశువులకు గాలి కుంటువ్యాధి టీకాలు

రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త



మండలంలో గల 11 వేల తెల్ల, నల్లజాతి పశువులకు మంగళవారం నుంచి గాలి కుంటువ్యాధి టీకాల వ్యాక్సిన్‌ను వేస్తామని రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ ఆదివారం తెలి పారు. నాలుగు సం.వయస్సు దాటిన పశువులకు ముందస్తుగా వ్యాక్సిన్ వేయించవచ్చన్నారు. గాలికుంటువ్యాధి సోకిన పశువుల లక్షణాల్లో పశువులకు తీవ్రమైన జ్వరం, కొద్దిపాటి ఎండకు రొప్పడం, చూడిపశువులు ఈసుకుపోవడం, ఎద్దుల్లో పని సామర్థ్యం తగ్గడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. వ్యాధి వల్ల పాలు ఉత్పత్తి తగ్గి రైతుకు ఆర్థిక నష్టం జరుగుతుందన్నారు. పాలు తాగే దూడలు కూడా మరణాలు సంబవిస్తాయన్నారు. రైతులు తమ సచివాలయాల పరిధిలో పశువైద్య సహాయకులను సంప్రదించి ముందస్తు వ్యాక్సిన్లను వేయించాలని డా.తరుణ్‌కుమార్ కోరుతున్నారు.

## బాధిత గిరిజన కుటుంబాలకు కోయ యూత్ సహాయం



రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో డిసెంబరు 28 తేదీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల పొట్టబోయిన మారయ్య, పొట్టబోయిన నూకరాజులకు చెందిన రెండు తాటాకు ఇల్లు కాలిపోయి, రెండు గిరిజన కుటుంబాలవారు కట్టుబట్టలతో మిగిలారు. ఆదివారం లాగరాయి కోయ యూత్ ఆద్వర్యంలో రెండు కుటుం బాలకు 200 కిలోల బియ్యం, బట్టలు, పాత్రలు, వంటసామానులకు అందించారు. ఇళ్ళు నిర్మాణాలకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో లాగరాయి ఉపసర్పంచ్ పండా నరేష్, పొట్టబోయిన మంగరాజు, పి.రాంబాబు, పూసం సత్యనారాయణ, పొట్టబోయిన శ్రీనివాసుదొర, వార్డుమెంబర్లుచోడి లీలావతి, చోడి మణెమ్మ, వలంటీర్లు సత్తిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో అంగన్వాడీల రాస్తారోకో

రాజవొమ్మంగి, డిసెంబరు 31, ప్రభాతవార్త



తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. ఆదివారం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జంక్షన్ వద్ద అంగన్వాడీలు మానవహారం, రాస్తారోకోని నిర్వహించారు. ప్రభుత్వ వైఖరిపట్ల నినాదాలు చేసారు. కోలాటం, థింసా నృత్యాలను చేసారు. ప్రజలు కూడా సంఘీభావం తెలిపారు. అంగన్ వాడీ యూనియన్ అద్యక్షురాలు చిన్ని కుమారి, మండల కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, గిరిజన సంఘ నేతలు జర్తా రాజు, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, నూకరత్నం, కె.లక్ష్మి, చిన్నమ్ములు, రమణి, సుందరమ్మ, రమణ, రత్నం, రాజేశ్వరి, ఎర్రయ్యమ్మ, అన్ని అంగన్‌వాడీ కేంద్రాల వర్కర్లు, హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రొబ్బసింగిలో 'మన ఆరోగ్యం..మన చేతుల్లో'..!

**- హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అవగాహన నిర్వహణ**



కొయ్యూరు, డిసెంబర్31, ప్రభాతవార్త

మండలంలోని డౌనూరు పంచాయితీ రొబ్బసింగి గ్రామంలో ఆదివారం 'హెల్పింగ్ హ్యాండ్స్' ఆధ్వర్యంలో 'మన ఆరోగ్యం..మన చేతుల్లో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యం కాపాడుకోవడం కోసం తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై గ్రామస్థులకు ముఖ్యంగా పిల్లలకు అవగాహన కల్పించారు. నాటు వైద్యం వల్ల కలిగే అనర్థాలను గుర్తించాలని, కాచిచల్లార్చిన నీటినే తాగాలని, విధిగా దోమతెరలు వాడాలని తెలిపారు. అనంతరం పలువురు దాతలు ఇచ్చిన దుస్తులను గ్రామస్థులకు అందించడంతోపాటు, యువ తకు వాలీబాల్ నెట్ అందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు టి.మల్లేష్, ప్రతినిధులు తిరుపతి బాబు, లక్ష్మణ్, గ్రామపెద్దలు చిట్టిబాబు, నాగేశ్వరరావు, పలువురు మహిళలు, యువత పాల్గొన్నారు.

## ఇరవైరోజు కొనసాగిన అంగన్‌వాడీ దీక్షలు

కొయ్యూరు, డిసెంబర్31, ప్రభాతవార్త




ఉద్యోగ భద్రత కల్పించాలంటూ, నెలవారీ వేతనం రూ.26వేలు వరకు పెంచాలని ఆందోళనకు దిగిన అంగనవాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరసన దీక్షలు ఇరవైవ రోజైన ఆదివారమూ కొనసాగాయి. సిఐటియు నేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో అంగనవాడివర్కర్సు హెల్పర్ల యూనియన్ నేతలు జి.అచ్చియమ్మ. ముత్యాలమ్మ ఆధ్వర్యంలో పలువురు అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు ఈ దీక్షల్లో పాల్గొంటున్నారు. రోజుకొక రూపంలో నిరసన ప్రదర్శనలు చేస్తున్న అంగన్‌వాడీలు ఆదివారం పెద్దఎత్తున నినాదాలు చేస్తూ, ప్రభుత్వం కళ్లు తెరవాలంటూ డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేసారు.

## వరి కుప్ప నూర్చబోయి అనంతలోకాలకు..!

**- ప్రమాదవుశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతి**




కొయ్యూరు, డిసెంబర్31, ప్రభాతవార్త

వరి కుప్ప నూర్చబోయిన ఓ ట్రాక్టర్ డ్రైవర్ అనంతలోకాలకు వెళ్లిపోయిన విషాధకర సంఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని ఆర్.కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలియజేసిన వివరాలిలా ఉన్నాయి. ఆర్.కొత్తూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్‌డ్రైవర్ కుసిరెడ్డి శ్రీను (40) గ్రామానికి దరిలో ఓ పొలంలో వరికుప్ప నూర్చే ప్రయత్నంలో కుప్ప బాగా ఎత్తుగా ఉండటంతో ట్రాక్టర్ ప్రమాదవుశాత్తూ బోల్తా పడటంతో డ్రైవర్ శ్రీను ట్రాక్టర్ కిందపడి తీవ్రంగా గాయపడటంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మృతిచెందినట్లు తెలిపారు. కాగా మృతుడు శ్రీనుకు భార్య రాజేశ్వరి, ఇద్దరు పిల్లల ఉన్నట్టు తెలిసింది. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

## జీవీఎంసీలో నేడు జగనన్నకు చెబుదాం రద్దు

విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త



మహా విశాఖపట్నం, నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 2024వ జనవరి 1వ తేదీన నిర్వహించవలసిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని రద్దు చేయడమైనదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 1వ తేదీన నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుసుకునే కార్యక్రమాలలో పాల్గొననున్నందున సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రద్దు చేయడమైనది కమిషనర్ తెలిపారు.

## అదృశ్యమైన నలుగుర్ని సురక్షితంగా ఇంటికి చేర్చిన రెడ్‌క్రాస్



విశాఖపట్నం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

వివిధ ప్రాంతాలకు చెందిన వారిని సురక్షింతంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించడంలో ఇండియన్ రెడ్ క్రాస్ సేవలు ఎనలేనివి ఎక్కడెక్కడి నుంచో వేర్వేరు కారణాలతో విశాఖ వచ్చేసి దిక్కులేని సమయంలో స్థానిక ప్రభుత్వం సిబ్బంది సమాచారంతో చాన్నాళ్లుగా రెడ్‌క్రాస్ హోంలెస్ షెల్టర్‌లో ఆశ్రయం పొందుతున్నవారు ఉన్నారు . అలా ఒకేసారి నలుగురు వ్యక్తులు ముంబయికి చెందిన శ్రద్ధ ఫౌండేషన్ సంస్థ సహకారంతో అభాగ్యుల్ని రెడ్ క్రాస్ సంస్థ ఇటీవల సురక్షితంగా ఇంటికి చేర్చగలిగింది. అలా ఏప్రిల్ 3న ఇద్దర్ని, జూన్ 23న ,మరొకర్ని, గత ఆగస్టు 28న ఇంకో ఇద్దర్ని క్షేమంగా వారి వారి ఇళ్లకు అప్పగించడంలో విశాఖలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హోంలెస్ షెల్టర్ మేనేజర్ మురళీ కృషి పలించిందని ఆసంస్థ చైర్మన్ డాక్టర్ వై శివనాగేంద్రర్‌రెడ్డి, కార్యదర్శి రవికుమార్ కొనియాడారు.

## ప్లాస్టిక్, పాలిథిన్ వద్దు.. నార సంచులే ముద్దు

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి వాసవి క్లబ్ మరియు కళా హాస్పిటల్ సౌజన్యంతో పర్యావరణ రహిత నారసంచుల పంపిణీ



మాధవధార, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ప్లాస్టిక్ పాలిథిన్ వాడకం వద్దు.. నారసంచులే ముద్దు అని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. వాసవి క్లబ్, కళా హాస్పిటల్ సౌజన్యంతో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మానేపల్లి సుగుణ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నారసంచుల పంపిణీ కార్యక్రమం ఆదివారం స్థానిక కళా హాస్పిటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నగరంలో ఉన్న పలు రైతు బజార్ల వద్ద పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ నారు సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పైడి వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జరుగుతున్న పలు ప్రకృతి వైపరీత్యాలకు పర్యావరణ కాలుష్యమే కారణమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లైఫ్ సేవింగ్ మెడికల్ డివైసెస్ ఎండీ కె.నాగేశ్వరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కందుల మధుబాబు,కందుల అమర్నాథ్, గరుడ కృష్ణ,హైవే వెంచర్స్ డైరెక్టర్ చింతాడ ఢిల్లీశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు ఆలయ వార్షికోత్సవం



పీఎం పాలెం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ వార్షికోత్సవములు ఘనంగా మూడవ రోజు ఘనంగా జరిగాయి. శ్రీ షిర్డీ సాయి బాబాకు పంచామృత సుగంధ ద్రవ్య జాలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, శంకర్ స్వామి జరిపించి అనంతరం అలంకరణ ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపి, హారతి కార్యక్రమం చేపట్టారు అనంతరం నీరాజన మంత్రపుష్పం ప్రసాదాలు వితరణ మొదలగు కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యకమంలో ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, కమిటీ ప్రతినిధులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పోతిన పైడిరాజు, దుర్గాశి సోంబాబు, మరుపిల్లి ఆనంద్, బంక వాసు, చంద్రంపాలెం గ్రామ పెద్దలు పీస రామారావు, ఆలయ ముఖ్య సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పి.తమ్మునాయుడు, పి.రాంబాబు, అమ్మవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక కార్యక్రమం



చోడవరం, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కేంద్రం సంపతి పురం సమీపంలో స్మార్ట్ ల్యాండ్ లేఔట్ వద్ద అధ్యక్షులు కూండ్రపు సోమేశ్వర రావు(భీమ), కార్యదర్శి లాలం కన్నాజీ ఆధ్వర్యంలో వెలమ సంక్షేమ సంఘం ఆత్మీయ కలయిక కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి భారీ సంఖ్యలో వెలమ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, బీజేపీ మాజీ ఎమ్మెల్సీ మాధవ్, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కుమార్తె ఈర్లె అనురాధ, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఏపీపీ గొర్లె కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## దల్లివానిపాలెం ఆలయానికి ఇరవై వేల రూపాయల విరాళం



గాజువాక, డిసెంబర్31,ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు దల్లివానిపాలెంలో నూతన నూకాంబిక ఆలయ నిర్మాణానికి బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఇరవై వేల రూపాయల విరాళం ఆలయ కమిటీ అధ్యక్షులు గొందేశి సత్యారావుకి ఆదివారం అందజేశారు. నరసింగరావు మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఆలయ కమిటీ సభ్యులు తలపెట్టిన ఆలయ నిర్మాణం త్వరగా పూర్తి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్ లక్కరాజు సోంబాబు, దల్లి పైడికొండ, అప్పారావు, భారతి, సూర్యనారాయణ, ఆనంద్, కోన రమణ, వరలక్ష్మి,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో విశాఖ అభివృద్ధి శూన్యం

### -యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్



గాజువాక డిసెంబర్ 31,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణతో విశాఖ అంత అభివృద్ధి శూన్యమైపోతుందని ఉక్కు పోరాట కమిటీ ఛైర్మన్ మంత్రి రాజశేఖర్ అన్నారు. ఉక్కు రిలే నిరాహారదీక్ష 1053వ రోజు ఆదివారం ఇంటక్ కాంట్రాక్టు కార్మికులు కూర్చున్నారు. ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ప్రైవేటీకరణ అంటే ఒక్క ఉద్యోగులే కాదని, అందరూ నష్ట పోతారన్నారు. కేంద్ర ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచించటం వలనే ప్లాంట్కు ఈ దుస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ రంగంలో ఉంటేనే ప్లాంట్కు మనుగడ ఉంటుందన్నారు. మరో ఛైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ ప్లాంట్ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోరాటాలు చేయాలన్నారు. ప్లాంట్ పోరాటాన్ని మరింత ఉద్రితం చేసేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నామన్నారు. కార్యక్రమంలో కోవిరి అవతారం, పీవీ.నగేష్, కారు రమణ, మంత్రి శంకర్నారాయణ, పీవీ.రామ చంద్రరావు, కె.శ్రీనివాసనాయుడు, పల్లం గోపి డి.యల్లాజీరావు, వీవీ.కృష్ణనాయ ఎడు, భాస్కరరావు, గంగవరం గోపి, ఎంఎస్ఆర్.ప్రసాద్, వై.గంగరాజు, జె.పెంటయ్య పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి కలసి పనిచేద్దాం



గాజువాక, డిసెంబర్ 31,ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డు ఆర్జిఐ స్టేడియంలో వికసిత భారత్ సంకల్ప యాత్రలో బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం ఈ కార్యక్రమంలో బీజేపి కోకన్వీనర్ సోంబాబు మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రోహిణి, వార్డు అధ్యక్షులు రంజిత్ కార్యదర్శి వెంకటనారాయణ, జీవీఎంసి అధికారులు పద్మావతి, వెంకటరత్నం గవర్నమెంటు హాస్పటల్ డా. వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ తెలియజేసి, అందజేసే విధంగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని నరసింగరావు అన్నారు. ఆయుస్మాన్ భారత్, ముద్రలోన్ లబ్ధిదారులు ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అసమర్థత వలన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ

### 74 వార్డ్ వివిధ ప్రాంతాల నుంచి 100 మంది నిర్వాసిత కుటుంబాలు టిడిపిలో చేరిక..



గాజువాక, డిసెంబర్ 31, ప్రభాతవార్త

1000 పైగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కార్మికులు, నిర్వాసితులు ఆందోళన చేపట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు సమర్థవంతంగా తిప్పుకోవా ల్సిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తమ కేసులు కోసం కార్మికులు నిర్వాసితుల ప్రయోజనాలు తాకట్టు పెట్టిందని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో 74వ వార్డు తెలుగుదేశం పార్టీ చెందిన100 నిర్వాసిత కుటుంబాలు టిడిపి పార్టీలో చేరి పల్లాకు సంఘీభావం ప్రకటించారు. నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో కోనరాజు, మొల్లి దేవాల నాయకత్వంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న100 కుటుంబాలుకు చెందిన కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ భవిష్యత్తులో స్టీల్‌ప్లాంట్‌ను నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం, జనసేన పార్టీలు పరిరక్షణ చేస్తాయని హామీ ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైసిపి పార్టీకి అంతిమ ఎన్నికలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనవరి క్యాలెండర్‌ను ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి



అరకులోయ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జనవరి క్యాలెండర్‌ను ప్రకటన చేసి, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ను విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మండల అధ్యక్షులు జి బుజ్జిబాబుతో కలిసి మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా పేరుతో యువత భవిష్యత్తుతో జగన్ ప్రభుత్వం ఆటలాడుతుందని అన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనే నిరుద్యోగ యువత డిమాండ్‌ను పక్క దారి మళ్లించడానికే ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారే తప్పా, క్రీడా స్ఫూర్తితో కాదని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జనవరి క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ ఇతర ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని, ఆదివాసి ప్రాంతంలో ఆదివాసి స్పెషల్ డిఎస్సి ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చదువుకున్న యువతీ యువకులు వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తమ ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం మండల నాయకులు సిహెచ్ బలరాం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిల 20వ రోజు సమ్మెకు ఇండియా ప్రజాబంధు పార్టీ మద్దతు

### అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

గత 20 రోజులుగా అంగన్వాడీలు సమ్మెబాట పట్టి రోడ్డుపై బైఠాయించిన ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరించడం సరికాదని ఇండియా ప్రజా బంధు పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు జోసెఫ్ కింటుకూరి అన్నారు. ఆదివారం జీకేవీధి కేంద్రంగా అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు పలికారు. అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని పాదయాత్రలో ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చ లేకపోతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత 20 రోజులుగా సమ్మె చేపడుతున్న ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం సమంజసం కాదని ఆడబిడ్డలు రోడ్లపై బైఠాయించి తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన వ్యక్తం చేస్తుంటే కనీస కనికారం లేకుండా ప్రభుత్వం వ్యవహరించడంపై మండిపడ్డారు. అంగన్వాడీల డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే చూస్తూ ఊరుకోబోమని ఇండియా ప్రజాబంధు పార్టీ తరఫున అంగన్వాడీలకు పూర్తి మద్దతిస్తామన్నారు.

## యువత ప్రవర్తనపై పోలీస్ అవగాహన



గొలుగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

సమాజం పట్ల యువత అవగాహనతో మెలగాలని కృష్ణా దేవి పేట ఎస్ఐ ఉపేంద్ర అన్నారు. స్టేషన్ పరిధిలోగల గ్రామాల్లో పోలీస్ శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో మంచి చెడులపై పెద్దలు తమ కుటుంబంలో ఆడ మగ ఇరువురికి సరైన సూచనలు అందజేయాలని అన్నారు. మత్తుకు బానిస కాకుండా యువత సరైన మార్గాన్ని ఎంచుకోవాలని, బాలికలు మహిళల పట్ల సోదరి భావంతో మెలిగేలా అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలకు యువత అనాలోచన విధానమే కారణమని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా, ద్విచక్ర వాహనాలపై పరిమితి మించిన వేగం, మహిళలపై దాడులు, మద్యం సేవించి వాహనాలు నడపడం నియంత్రించే విధంగా ప్రతి ఒక్కరు తప్పుడు మార్గాల్లో నడవకుండా చూసుకోవాల్సిన బాధ్యత పెద్దలపై కూడా ఉందని సూచించారు. ఈ అంశాలను గోడ పత్రిక ద్వారా ఆటోకు అతికించి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రచారం చేపట్టారు.

## మాజీ సర్పంచ్ నూకరాజు అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు



గొలుగొండ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఏటి గైరంపేట పంచాయతీ మాజీ సర్పంచ్ నల్లబెల్లి నూకరాజు శనివారం రాత్రి మృతి చెందారు. స్వగ్రామం ఏటి గైరంపేటలో ఉన్న తన ఇంటి వద్ద శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నూకరాజు మృతదేహాన్ని సందర్శించి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందంటూ భరోసా ఇచ్చారు. సుదీర్ఘ కాలం పాటు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి సర్పంచ్‌గా, ప్రస్తుతం ఉప సర్పంచ్‌గా పనిచేశారు. పంచాయతీలో పార్టీ జెండా ఎగరేసే అహర్నిశలు కృషిచేసిన నూకరాజు అకాల మృతితో టిడిపి శ్రేణులు దిగ్భ్రాంతి గురయ్యారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. పంచాయతీలో నూకరాజు ఎన్నో సేవలు అందించారని తెలుగుదేశం పార్టీ గెలుపుకు ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారని అయ్యన్న అన్నారు. ఈ అంతిమయాత్రలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు తోపాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినూత్నరీతిలో అంగనవాడీల నిరసన .. వై.ఎస్.ఆర్ విగ్రహానికి వినతిపత్రం



వి.ఆర్.పురం, డిసెంబర్ 31,ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యాకర్తలు రోజు రోజుకు తమ ఆందోళనలకు పదును పెడుతున్నారు. ప్రభుత్వానికి రోజుకో రీతిలో నిరసనలు తెలుపుతున్నారు. సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ చేపట్టిన శాంతియుత నిరసన 20.రోజులకు చేరింది. ఆదివారం ఇందులో భాగంగా అంగన్వాడీ కార్యాకర్తలు రేఖపల్లిలోని వై.ఎస్.ఆర్ విగ్రహానికి తమ సమస్యలతో కూడిన వినతి పాత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సున్నం రంగమ్మ, ముసురు రాజేశ్వరి, పద్మ, రాములమ్మ, కనకమహాలక్ష్మి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట అగ్ని బాధిత కుటుంబానికి డాక్టర్ జమాల్ ఖాన్ చేయుట



వి.ఆర్.పురం,డిసెంబర్ 31,ప్రభాతవార్త

మండలంలోని సీతంపేట అగ్ని బాధిత కుటుంబానికి, చింతూరు మండలం నిమ్మలగూడెం, గ్రామానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ కమాల్ ఖాన్ సుమారు రూ.30వేల విలువగల ఇంటి నిర్మాణ సామాగ్రిని చేయూత అందించారు. ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ముత్యాల వెంకటేశ్వర్లు అనే బాధితుడు సర్వం కోల్పోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న డాక్టర్ కమాల్ ఖాన్ ఆదివారం సీతంపేట గ్రామాన్ని సందర్శించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతుగా, తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ రేకులు, ఇనుప పైపులు రూ.32 వేల విలువైన సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఇన్చార్జ్ సుభాని విఆర్ పురం గ్రామ పెద్దలు సరఫరాజ్ సీతంపేట గ్రామ పెద్దలు బుర్ర రాంబాబు, నారాయణ, ముత్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మ్యూజియంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



అరకులోయ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరి గాయి. ప్రస్తుత సీజన్లో అరకులోయకు పర్యాటకులు పోటేత్తు తున్నారు. దీంతో సందర్శకులను మరింత ఆకర్షించేందుకు గాను, న్యూఇయర్ వేడుకల్లో భాగంగా పాడేరు ఐటిడి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రాత్రి వేళల్లో గిరిజన మ్యూజియం సందర్శనకు అనుమతినిచ్చారు. దీనికి తోడు రెండు రోజులు రాత్రి సమయాల్లో పర్యాటకుల కోసం థింసా నృత్యంతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. న్యూఇయర్ సెలబ్రేషన్‌కు అరకులోయకు విచ్చేసిన పర్యాటకులు గిరిజన మ్యూజియంను సందర్శించి ఆనందోత్సవాల మధ్య వేడుకను ఘనంగా జరుపుకున్నారు. నిత్యం పర్యాటకలతో దర్శనమిచ్చే అరకులోయ న్యూఇయర్ వేడుకలతో సందడిగా మారింది.

## న్యూ ఇయర్ వేడుకల్లో ఆకట్టుకున్న మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినీల నృత్యాలు




అరకులోయ, డిసెంబర్ 31, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన మ్యూజియంలో ఆదివారం రాత్రి జరిగిన నూతన సంవత్సరం వేడుకల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపర్లను పర్యాటకలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. న్యూఇయర్ వేడుకల్లో భాగంగా పాడేరు ఐటిడిఏ నేతృత్వంలో రెండు రోజులపాటు రాత్రి సమయాల్లో గిరిజన మ్యూజియంను తిలకించేందుకు అనుమతి ఇచ్చారు. దీనిలో భాగంగా మ్యూజియంలోని ఆదివాసి నృత్య కళావేదికలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థినీలు పలు నృత్యాలు చేశారు. ఈ నృత్యాలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. నిత్యం పర్యాటకలతో రద్దీగా ఉండే అరకులోయ న్యూ ఇయర్ వేడుకలతో మరింత సందడి సందడిగా మారింది. అరకులోయ పేరుకు తగ్గట్టుగానే ఆంధ్ర కాశ్మీర్‌ని తలపిస్తుందని ఎక్కడి అందాలు ఎన్నిసార్లు చూసినా తనివి తీరడం లేదని, గిరిజన మ్యూజియంలో ప్రత్యేకంగా న్యూఇయర్ వేడుకలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు పర్యాటకలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి పాల్గొన్నారు.

## జనవరి నుంచి పెన్షన్ 3000 పెంపు

### 66 లక్షల మందికి 1968 కోట్లు .. హామీ నెరవేర్చిన జగన్



మాడుగుల, డిసెంబర్ 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాల భాగంగా ఇచ్చిన హామీలు పెన్షన్ రూ.3వేలు పెంచుతూ జనవరి ఒకటో తేదీ నుంచి పెన్షన్ దారులు అందరికీ పంపిణీ చేసేందుకు సిద్ధం చేసినట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ఈ మేరకు ఆదివారం అయన మాట్లాడుతూ మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 34 వేల మంది లబ్ధిదారులకు 1968 కోట్లు రూపాయలు పెన్షన్ రూపంలో అందించనున్నట్టు తెలిపారు. వీరిలో లక్ష 17 వేల 161 మంది కొత్త లబ్ధిదారులని తెలిపారు. ఇప్పటికే విడతలవారీగా అనేది చేయడం జరిగిందని ఒకటో తేదీ నుంచి 8వ తేదీ వరకు ఎప్పటిలాగే వాలంటీర్లు ఇంటికి చేరుకొని పెంచిన 3000 పెన్షన్లను అందజేస్తారని చెప్పారు. ఇది సంబంధించి గ్రామాల్లో పెన్షన్ మహోత్సవాలు నిర్వహించి అందజేయాలని సూచించారు. ఈ నెల 3న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాకినాడలో జరిగే పెన్షన్ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ప్రజా ప్రతినిధులందరూ ఆయా గ్రామాల్లో జరిగే పెన్షన్ కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు. ఇచ్చిన హామీని నిర్వహించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు తమ కృతజ్ఞతాభావం చూపాలని కొత్త సంవత్సర సందర్భంగా నూతన ఉత్సాహంతో జగనన్నకు ప్రోత్సాహం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు.

## తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

### కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు -రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రైతు సమస్యలపై ఏకగ్రీవ తీర్మానం



పాయకరావుపేట, డిసెంబర్ 31,ప్రభాతవార్త

తుఫాన్ బాధిత రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినట్లు రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు విమర్శించారు. జాతీయ కిసాన్ మోర్చా అధ్యక్షులు,పార్లమెంట్ సభ్యులు రాజ్‌కుమార్ చాహార్ అధ్యక్షతన గన్నవరం లో జరిగిన రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలకు సంబంధించి తీర్మానాన్ని ప్రవేశపెట్టినట్లు ఆదివారం ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిరాజు మాట్లాడుతూ రాష్ట్ర బిజెపి చీఫ్ దగ్గుపాటి పురందేశ్వరి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామి తదితర నేతల సారధ్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గం ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. ఇందులో ప్రధానంగా తుఫాన్‌లో నష్టపోయిన బాధిత రైతులకు తక్షణం నష్టపరిహారం ఇవ్వాలని, పంటల బీమా లోపాలను సవరించి బాధ్యత రైతాంగానికి పంటల భీమా వర్తింప చేయాలని కోరుతూ తర్మానం చేసినట్లు తెలిపారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని, వ్యవసాయ రంగంలో తలెత్తిన నష్టాల వలన అప్పుల కారణంగా పెరిగిన రైతుల ఆత్మ హత్యలను అదుపు చేయాలని, రైతు భరోసా, కిసాన్ సమ్మాన్ యోజన నిధి వాస్తవాలను వెల్లడించాలని కోరారు. అలాగే రాష్ట్రంలో రైతాంగానికి అవసరం మేరకు విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని కోరుతూ తీర్మానించినట్లు రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రవిరాజు తెలిపారు.

## సోమవారం జరిగే స్పందన కార్యక్రమం రద్దు

నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

నూతన సంవత్సరం వేడుకల నేపథ్యంలో సోమవారం జరిగే స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి ఆదివారం పేర్కొన్నారు. అర్జీదారులు ఎవరూ ఇతర ప్రాంతాలనుంచి కలెక్టరేట్‌కి సోమవారం రావద్దని ఆయన సూచించారు.

## చందనాడకు చెందిన కాపారాపు నాగేశ్వరరావుకు ఆహ్వానం



నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం కాకతీయ యూనివర్సిటీలో డిసెంబరు 28 నుంచి 30 వరకూ జరిగిన భారతదేశ చరిత్ర కాంగ్రెస్ సమావేశాలల్లో నక్కపల్లి మండలం చందనాడకు చెందిన కాపారాపు నాగేశ్వరరావుకు ఆహ్వానం అందింది. చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా ఈయన పనిచేస్తున్నారు. ఈయన అల్లూరి సీతామరాజు జీవిత చరిత్రపై చేసిన పరిశోధనల గురించి -ఈ సమావేశాల్లో వివరించారు. ఈ మేరకు కాకతీయ యూనివర్సిటీ ఆయన్ని సత్కరించి మెమెంటోను శనివారం బహూకరించింది. తాను పరిశోధనలు చేయడం, ఇటువంటి అరుదైన సమావేశాల్లో పాల్గొనడం ఉపమాక వెంకన్న ఆశీస్సులేనని ఆయన చెప్పారు.

## రైతులకు అండగా ఉంటాం: అయినంపూడి మణిరాజు



నక్కపల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు వారి కుటుంబాలకు అండగా ఉంటామని పిఎసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు అన్నారు. చెట్టు మీద రెండు పడిపోయి మృతి చెందిన సంఘటనలో దొంగల దాదమ్మ కుటుంబానికి ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయలు చెక్కును సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు( మనీ రాజు), చేతుల మీదుగా భార్య రమణమ్మకు శనివారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సూపర్‌వైజర్ భాస్కరరావు, డైరెక్టర్ రాయుడు, నక్క చిట్టెమ్మ, తోట అప్పారావు వెలగ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బంగారయ్య ప్రజా వైద్యశాలకు ప్రజాస్పందన...



నక్కపల్లి, డిసెంబర్ 31, పభాతవార్త

ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న డాక్టర్ బంగా రయ్య ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభి స్తుంది. ఆదివారం డాక్టర్ నిర్వహించిన వైద్య శిబిరం లో వందలాదిమంది పలు పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. ఇదే కాకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై డాక్టర్ బంగారయ్య అవగాహన కల్పించారు. ఇప్పటికే పాయకరావుపేట నియోజకవర్గంలో డా.బంగారయ్య అందిస్తున్న సేవలు మారుమూల ప్రాంతపు ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. బంగారు చేస్తున్న సేవలు పట్ల ప్రశంసలు కురిపిస్తున్నారు.

## 20 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా చోడవరం అభివృద్ధి


### నాలుగున్నర ఏళ్లలో 1882 కోట్లు ఖర్చు -రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి ప్రణాళిక : ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



చోడవరం, డిసెంబరు 31, ప్రభాతవార్త

గడిచిన 20 ఏళ్ల కాలంలో ఎవరు చేయలేనంతగా చోడవరం నియోజకవర్గ అభివృద్ధిని ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో చేయడం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. ఆదివారం సాయంత్రం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ. అభివృద్ధి సంఖ్యను పరంగా మొత్తం 1882 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. ఈ మొత్తంలో 885 కోట్లు సంక్షేమానికి మరో 800 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ సర్వతో ముఖ అభివృద్ధికి తమ ప్రభుత్వం తాము కట్టుబడి ఉన్నామని భవిష్యత్తులో కూడా మరింత రెట్టింపు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. చోడవరం పట్టణీకరణ దిశగా ముందుకు తీసుకెళ్తామని జాతీయ రహదారులను చూడాలని అనుసంధానం చేస్తామని చెప్పారు. ఎంత అభివృద్ధికి పూర్తి సహకారం అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి సర్వదా కృతజ్ఞుడని చెబుతూ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే నియోజకవర్గంలో గల ప్రజా ప్రతినిధులు నామినేటెడ్ బోర్డు ప్రతినిధులు కూడా అభివృద్ధి విషయంలో తగు ప్రోత్సాహం అందించారని వారికి ధన్యవాదాలని ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ఖర్చుచేసిన నిధులలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంతగా 168 కోట్లు ఇంటింటి కొళాయిలకు అందజేశారని చెప్పారు. అలాగే పంచాయతీ రాజు రోడ్డు భవనాలు శాఖ పరిధిలో రోడ్లు నిర్మాణానికి 400 కోట్ల రూపాయలు, వివిధ ప్రభుత్వ భవనాలు నిర్మాణానికి మరో 400 కోట్లు రూపాయలు నియోజకవర్గంలో ఖర్చు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు నూతన ఉత్సాహంతో మరింత సహకారం అందించి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదరిస్తే ఈ రాష్ట్రం మరింత ఉన్నత స్థితిలో అభివృద్ధి చెందగలదని చెప్పారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు కూడా రానున్న 100 రోజులు మరింత కష్టపడి చోడవరంలో మరల పార్టీ విజయానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నవరత్నాలలో భాగమైన టెన్షన్ పథకాన్ని కూడా జనవరి నుంచి మూడు వేల రూపాయలు పెంచుతూ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ఒకటో తేదీ నుంచి ఎప్పటిలాగే లబ్ధిదారులకు వాలంటీర్లు 3000 పెన్షన్ అందిస్తారని వాటిని సద్వినియోగించుకోవాలని కోరారు. ఎంపీపీ కాసులమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏరువాక సత్య రావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నర్సింగరావు నాలుగు మండలాల ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ ఇన్‌స్పెక్టర్ పాపినాయుడికి అవార్డు



యలమంచిలి, డిసెంబర్ 31, ప్రభాతవార్త

యలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పాపినాయుడికి 2023 సంవత్సరానికి గాను అత్యంత ప్రతిభావంతో పని చేసినందుకు గాను శనివారం కలెక్టర్ రవి పటాన్ శెట్టి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు ఎక్కువగా లేనందుకుగాను జిల్లాలోని అత్యధికంగా బహిరంగ ప్రదేశాలను మద్యం సేవించి వారిపై అత్యధికమైన కేసు నమోదు చేసినందుకు గాను ఈ అవార్డులను అందుకున్నారు. అవార్డు అందుకున్న టౌన్ ఎస్ఐ పాపినాయుడుని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గఫూర్ సిబ్బంది అభినందించారు.



హెటిరో సంస్థ పదో తరగతి విద్యార్థుల కోసం ఏడాది అందించిన స్టడీ మెటీరియల్ విద్యార్థులకు మండలంలోని దేవవరం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.నూకరాజు ఆధ్వర్యంలో అందజేస్తున్న సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, గొర్ల నరసింహామూర్తి, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ తదితరులు ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# 'కెప్టెన్ మిల్లర్' సెన్సార్ కంప్లీట్

నేషనల్ అవార్డు విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ తాజా పాన్‌ఇండియా మూవీ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాధేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రం సెన్సార్ పూర్తిచేసుకుంది.. సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించింది.. జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈచిత్రానిన విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.. సంక్రాంతి శెలవులు ఈచిత్రానికి కలసిరా



నున్నాయి.. కెప్టెన్ మిల్లర్ అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే పీరియాడిక్ యాక్షన్ డ్రామా.. ఈ భారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజిత్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్ దిల్ త్యాగరార్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈసినిమా టీజర్ సంచలనం రేపింది.. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన్, డాక్టర్ శివరాజ్‌కుమార్ పవర్‌ఫుల్ పాత్రల్లో కన్పించనున్నారు. ఈచిత్రం తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.

# ఘనంగా విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు

విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డులు-2023ను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా సీనియర్ నటుడు మురళీమోహన్‌ను ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడారు.. సినీపెద్ద మురళీమోహన్‌గారు సినీ రంగంలో 50ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ సత్కారం జరగటం ఆనందంగా ఉందన్నారు. మురళీమోహన్‌గారి కోసం ఈ

## మురళీమోహన్‌కు ఘనసత్కారం

ఈవెంట్‌కు రావటం జరిగిందన్నారు. ఒక మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మురళీమోహన్ గారని అన్నారు. ఆయన్ని సన్మా నించుకోవటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన ఒక సినీ యాక్టర్‌గా చూశాను రాజకీయనాయకుడిగా చూశానన్నా రు. బయట మంచి వ్యక్తిగా కూడ చూడటం జరిగిందన్నారు విష్ణు బొప్పన గారు విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ వెండితెర అవార్డుల ను క్రమం తప్పకుండా నిర్వహించటం అభినందనీయమని అన్నా రు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ సన్మానం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు.. విష్ణు బొప్పన గారు ఇలాగే అవార్డుల వేడుకలను కంటిన్యూట చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. తన 50 ఏళ్ల సినీకెరీర్ పూర్తయిన సందర్భంగా నటసింహ చక్రవర్తి బిరుదుతో సత్కరించటం చాలా ఆనం



దాన్ని కల్గిస్తోందన్నారు. విబి ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత విష్ణు మాట్లాడుతూ, ఈ వేడుక ఇంత ఘనంగా జరగటం ఆనందంగా ఉందన్నారు. ఏటా పేద కళాకారులకు స్కూల్ ఫీజపులు లేదా ఆర్థికసాయం అందించటం జరుగుతోందన్నారు. ఈసారి వికాలంగులకు సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారి చే చెక్కులు అందజేయటం జరిగిందన్నారు.. ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా మరెన్నో చేయాలని దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సీతారామం దర్శకువు హను రాఘవపూడి, తెలుగుచలనచిత్ర నిర్మాతల మండలి గౌరవ కార్యదర్శి టి. ప్రసన్నకుమార్, బింబిసార దర్శకుడు వశిష్ట, కమెడియన్ శ్రీనివాస్‌రెడ్డి, హీరోయిన్ ఎస్తేర్, గాయని హారిక నారాయణ, గాయకుడు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# 90స్... చాలా అందమైన కథ తప్పకుండా అలరిస్తుంది: హీరో శివాజీ

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రల్లో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 90స్.. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్‌సిరీస్‌ను ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీనన మేడారం సమర్పిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి స్పందన రాబట్టుకుంది..తాజాగా మేకర్స్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. శివాజీ గురించి అతడి కొడుకు తన క్లాస్‌మేట్‌కు వివరించే సీన్‌తో ఆరంభైన ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూరయింది.. శివాజీ లెక్కల మాస్టార్ చంద్రశేఖర్‌గా అలరించారు..



శివాజీ కుటుంబంబ, ఇల్లు , స్కూల్‌లో పిల్లల అల్లరి. ఇవన్నీ చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి.. అలనాటి అందమ్మైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల ఆనందాలు, సరదాలు సంఘర్షణలను ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా ట్రైలర్‌లో చూపించారు. 90వ దశకం నాటి పరిస్థితులను ప్రతిబింబించేలా సినిమాటోగ్రఫీ, సెట్స్‌ను తీర్చిదిద్దారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందించారు. శివాజీ మాట్లాడుతూ, 90స్ చాలా అందమైన కథ అని అన్నారు. విన్న వంఎటనే చేయాలని అన్పించిందన్నారు. ఇది సెట్స్‌పైకి వెళ్తుందనగా నాకు బిగ్‌బాబస్ అవకాశం వచ్చిందన్నారు.ఆ అవకాశం గురించి టీంతో చెప్పానని, నా కోసం ముందుగఆనే షూటింగ్‌ను మొదలు పెట్టారన్నారు. కార్యక్రమంలో వాసుకి, దర్శకుడు ఆదిత్య హాసన్, నితిన్ చక్రవర్తి, మౌళి తదితరులు మాట్లాడారు.. ఈసిరీస్ తెలుగు ఓటిటి ఈటివి విన్ వేదికగా 2024 జనవరి 5వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.



లేటెస్ట్ ఫొటో షూట్: కియారా అద్వానీ

# 'బబుల్‌గమ్'కు గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు

టాలెంటెడ్ డైరెక్టర్ రవికాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్ కనకాల హీరోగా పరిచయమైన చిత్రం బబుల్ గమ్.. ఘన విజయాన్ని అందుకుంది... మానస చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మించింది.. డిసెంబర్ 29న విడుదలన ఈచిత్రం అద్భుతమైన స్పందనతో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను అందుకుంది.. ఈ



నేపథ్యంలో యూనిట్ పోస్ట్‌రిలీజ్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించింది.. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ, ప్రేక్షకులకు ధన్యవాదాలు అనానరు. ఇది ప్రేమ, ఆత్మగౌరవానికి సంబంధించిన కథ అన్నారు. ప్రతిఒక్కరి జీవితంలో కచ్చితంగా జరుగుతూ ఉంటుందన్నారు. అందుకే ఈచిత్రానికి అందరూ కనెక్ట్ అవుతున్నారని అన్నారు.. స్పందన బాగా క్రేజీగాఉందన్నారు. దర్శకుడు రవికాంత్ మాట్లాడుతూ ఈచిత్రానికి అద్భుతమైన స్పందన వస్తోందన్నారు. రేపటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో థియేటర్లకు టూర్ చేస్తున్నామని తెలిపారు. ఇంత గొప్ప సక్సెస్‌ను అందించిన ఆడియెనన్స్‌కు కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో రైతు జొన్నలగడ్డ, శ్రీచరణ్ పాకాల తదితరులు

# 2023 నా కెరీర్‌లో మర్చిపోలేనిది: నటుడు శ్రీతేజ్

2023 కూడ తన నట జీవితంలో మర్చిపోలేని విధంగా అభివర్ణించారు నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాల్లో బిజీగా నటిస్తున్నారు. అందులో పుష్ప2 కూడ ఉంది.. తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో మాటాడ్లడారు.. ఇటీవల విడుదలైన మంగళవారం ఘన విజయం సాధించిందన్నారు.. తనకు మంచి పేరు తెచ్చిందన్నారు. ఈచిత్రంలో గురజ రోల్‌కు నన్ను ఎంపిక చేసినందుకు దర్శకుడు అజయ్ భూపతిగారికి థాంక్స్ అన్నారు.. అలాగే నిర్మాత సురేష్‌గారు, స్వాతిగార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. ఈరోల్ గురించి చెప్పినపుడు డిఫరెంట్ వేరియేషన్స్ అనుకున్నామన్నారు. ఈ పాత్ర గురించి విజువల్‌గానే నేను చాలాథ్రిల్ అయ్యానని అన్నారు.. మరో కొత్త రకం పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాయనని అన్నారు. ఇపుడు సినిమా సూపర్ హిట్ కావటంతో ఆ సంతోషం డబుల్ అయ్యిందన్నారు.. రవితేజ



గారి రావణాసురలో దేవరాజ్ రోల్ చేశానని, మంచి రోల్ ఇచ్చినందుకు మేకర్స్‌కు ధన్యవాదాలు అని తెలిపారు. నిర్మాత అభిషేక్‌గారికి తనను ఎంతగానో ప్రోత్సహించిన హీరో రవితేజగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని అన్నారు. ఇదే ఏడాది నటించిన దళారి సినిమా కూడ రిలీజ్ అయ్యిందన్నారు.. నిర్మాత వెంకట్‌గారికి దర్శకుడు గోపాల్ గారికి థాంక్స్ అన్నారు. 2023 నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. 2024లో హీరోగా నటిస్తున్న బహిష్కరణ వెబ్‌సిరీస్ జీ5లో స్ట్రీమింఫ్ కాబోతోందని అన్నారు. ర్యాంబో చిత్రం అన్నారు. నా రాబోయే చిత్రాలను కూడ ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నానని అన్నారు..

# జనవరి 5న రానున్న '14డేస్ లవ్'



సుప్రియ ఎంటర్‌టైనింగ్స్ పతాకంపై హరిబాబు దాసరి నిరానమతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగ రాజు బోడెం దర్శకత్వంలో నిర్మించిన యూత్ ఫుల్ అండ్ కుటుంబ కథా చిత్రం 14డేస్ లవ్... మనోజ్ పుట్టూర్ చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. ఈచిత్రం లో రాజీ రవీంద్ర సనా సునూర్ కీలకపాత్రల్లో నటిం చారు.. అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు. కుటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది.. అన్న కోణంలో దర్శకుడు నాగ రాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా చిత్రీకరిం చారు.. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం జనవరి5న విడుదలకు సిద్ధంగా ఉంది.

# ఒక మంచి సినిమాగా ప్రేక్షకుల ఆదరణ

ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయం అవుతున్నసినిమా సర్కారు నౌకరి.. ఈచిత్రంలోభావన హీరోయిన్‌గా నటించింది.. సర్కారు నౌకరి చిత్రానిన ఆర్కే టెలీషో బ్యానర్‌పై దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా జనవరి 1న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆదివారం మీడియాకు ప్రదర్శన చేశారు..హీరోర ఆకాష్ మాట్లాడుతూ, ఈచిత్రం



మా కెరీర్‌కు ఫస్ట్‌స్టెప్ అన్నారు. కొత్త ఏడాదిలో మొదటిరోజు మీ ముందుకు రాబోతోందని అన్నారు.. ఈ మొదటి అడుగులోనే ప్రేక్షకులు విజయాన్నిఅందించి బ్లెస్ చేస్తారని ఆశిస్తున్నామన్నారు. సర్కారు నౌకరిలో ప్రభుత్వ ఉద్యోగి పాత్రలో మీకు కన్పిస్తానని, సొసైటీకి మంచి చేయాలనే తాపత్రయం ఒకవైపు,కుటుంబం, స్నేహితుల నుంచి ఎదుర్కొనే సంఘర్షణ మరోవైపు నా క్యారెక్టర్‌కు అన్ని ఎమోషన్స్ తీసుకొస్తాయన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు గంగనమోని శేఖర్, హీరోయిన్ భావన మాట్లాడారు.



# కీలక షెడ్యూల్ కంప్లీట్

ప్రామిసింగ్ యంగ్ హీరో శ్రీనివాస్ బెల్లంకొండ, దర్శకుడు సాగర్ చంద్ర, ప్రముఖ నిర్మాణ సంస్థ 14 రీల్స్ ప్లస్ నిర్మిస్తున్న యూనిక్‌యాక్షన్ ఎంటర్‌టైనర్ బిఎస్‌ఎస్10 కోసం కలిసి పనిచేస్తున్నారు. రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.. హరీష్ కట్టా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌న...ఈ హైబడ్జెట్ చిత్రం టాప్ ప్రొడక్షన్ వాల్యూస్, రిచ్ టెక్నికల్ స్టాండర్డ్స్‌తో కీలకమైన షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా మేకర్స్ కొన్ని వర్కింగ్ స్టిల్స్‌ను విడుదలచేశారు.. మేకర్స్,ఆసిక్తకరమైన అప్‌డేట్ ఇచ్చారు.. టైటిల్ ఫస్ట్‌లుక్ జనవరి 3న శ్రీనివాస్ బెల్లంకొండ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేయనున్నారు.. బెల్లంకొండను పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయటానికి సాగర్ కె.చంద్ర పవర్‌ఫుల్ స్క్రిప్టును రాసుకున్నారు. ఈచిత్రంలో కొంతమంది ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

# కల్ట్.. హిలేరియస్‌గా ఉంటుంది: విశ్వక్‌సేన్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ మల్టీ ట్యాలెంటెడ్ హీరోగా వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్నారు. యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటానికి తన హోం బ్యానర్ వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్‌లో చిత్రాలను తీయాలని నిర్ణయించుకున్నారు. 25 మంది కొత్త యాక్టర్స్‌ను పరిచయంచేస్తున్నారు.. తన కొత్త ప్రొడక్షన్ వెంచర్ 3ను తాజాగా అనౌన్స్‌చేశారు.. ఈచిత్రానికి కల్ట్ అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కామెడీథ్రిల్లర్‌గా తెరకెక్కుతునన ఈ చిత్రానికి కథను అందించిన విశ్వక్‌సేన్, తాజుద్దీన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ప్రొడక్షన్ లాంచ్ ఈవెంట్‌లో విశ్వక్‌సేన్ మాట్లాడారు.. యదార్థంగా జరిగిన సంఘటన నుంచి స్ఫూర్తి పొంది ఈచిత్రాన్ని రాశానని అన్నారు. ఈచిత్రంతో తాజుద్దీన్ గారిని దర్శకుడిగా పరిచయం చేస్తున్నానని తెలిపారు. ఇందులోముగ్గురు అబ్బాయిలు, ముగ్గురు అమ్మాయిలు లీడ్ పాత్రల్లో ఉంటారన్నారు..ఈచిత్రం ద్వారా 25 మంది కొత్త నటులు పరిచయంఅవుతున్నారని తెలిపారు. ఈచిత్రం చాలా హిలేరియస్‌గా ఉంటుందని, ఒక మంచి సందేశం కూడ ఉంటుందన్నారు.. దర్శకుడు తాజుద్దీన్ మాట్లాడుతూ, ఇది నాకు మొదటి చిత్రమన్నారు. విశ్వక్‌గారు ఈసినిమా కథ చెప్పినపుడు చాలా థ్రిల్లింగ్ అన్పించిందన్నారు. త్వరలో ఈచిత్రం ప్రారంభం కానుంది..



01-01Pg7exHMNWJQE:Layout 1 1/1/02 6:24 AM Page 1





ఆదివారం సిమ్లాలో కొత్త సంవత్సర వేడుకల దృశ్యం

# యువతిపై సామూహిక అత్యాచారం

## నిందితులను అరెస్టుచేసే పనిలో పోలీసులు

**విశాఖ క్రైమ్, డిసెంబరు 31, ప్రభాత వార్త:** పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం అందరూ ఆత్రుతగా ఎదురు చూస్తున్న సమయంలో విశాఖలో ఓ దారుణం ఘటన వెలుగుచూసింది...ఓ యువతి సామూహిక అత్యాచారానికి గురైనట్లు ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు వెనువెంటనే రంగంలోకి దిగి బాధితురాలు స్టేట్మెంట్ ఆధారంగా నిందితుల వేట సాగించారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసముంటున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన 17 ఏళ్ల యువతి 17 సాయంత్రం విశాఖలో అదృశ్యమైంది. దీంతో యువతి తండ్రి సురేష్ త్రీటౌన్ పోర్ట్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసారు. ఇలా ఉండగా అదృశ్యమైన యువతీ తన సొంత రాష్ట్రం ఒడిశాలో పనిముద్ర గ్రామంలో డిసెంబర్ 23న గుర్తించబడింది. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని యువతీ సురక్షితంగా డిసెంబర్ 25న విశాఖకు తీసుకొచ్చారు. యువతిని జార్ఖండ్ లోను, విశాఖలోను పలు సార్లు నిందితులు అత్యాచారం చేసినట్టు బాధితురాలు పోలీసులకు తెలిపింది.

**పలు చోట్ల గ్యాంగ్ రేప్..**

బాధిత యువతిని వారం రోజుల క్రితం ఓ యువకుడు ఫోర్ట్ టౌన్ పీఎస్ పరిధిలో ఓ హోటల్ గదిలోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేసినట్టు అనంతరం అతని స్నేహితులని రప్పించి బెదిరించి అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది.దీంతో ఆమె మనస్తాపానికి గురైన విశాఖ బీచ్‌కి బాధపడుతున్న సమయంలో కొందరు ఆమెను ఓదార్చు వచ్చినట్లు నమ్మించి ఓ గదిలో తీసుకెళ్లి బలవంతంగా రెండు రోజులపాటు అత్యాచారం చేసినట్టు తెలుస్తుంది. అలాగే విశాఖ నుండి యువతిని ఒడిశా తీసుకెళ్లి మరికొందరు అత్యాచారం చేయగా ఆమె తప్పించుకోవడంతో ఈగ్యాంగ్ రేప్ విషయం బయట కొచ్చింది. బాధితురాలి స్టేట్మెంట్ ఆధారంగా పోలీసులు నిందితులను అరెస్ట్ చేసే పనిలో పడ్డారు.

# సమగ్ర మేనిఫెస్టో త్వరలో వెల్లడి

సంవత్సరానికి స్వాగతం పలుకుదామని అన్నారు. నూతన సంవత్సరంలో ఒక మంచిగా ఆదర్శరంగా నిలిచేలా ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి పటిష్టమైన పునాదులు వేద్దామని ప్రతినపూనుదాం అని పేర్కొన్నారు. ప్రతి తెలుగువాడిని, నిపుణ తగల విశ్వమానవుడిగా తీర్చిదిద్దే బృహత్కా ర్యానికి నాంది పలుకుదామని, విశ్వ వినువీధుల్లో తెలుగు జాతి జయపతాకాన్ని రెపరెపలాడిద్దామని పిలుపునిచ్చారు.సంక్షేమం, అభివృద్ధి అనే రెండు చక్రాలపైన సాగే సుపరిపాలన కోసం పేదరికంలేని సమాజ నిర్మాణం కోసం మనం సమగ్ర పథక రచన చేస్తున్న సంగతి మీ అందరికీ తెలుసు అని తెలిపారు.

ఇందులో భాగంగా ఆరు గ్యారెంటీలతో తొలివిడత మ్యానిఫెస్టోను విడుదల చేశామని తెలిపారు. మలివిడతగా తెలుగుదేశం, జనసేన కలిసి దశ, దిశ మార్చివేసే సమగ్ర మ్యానిఫెస్టో త్వరలోనే ప్రకటించబోతున్నామని తెలిపారు.

# అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్ హాబ్‌లు

కారులు ముఖ్యమంత్రి జగన్‌ను వివరించారు.1902 నెంబర్‌ను అవినీతి అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. 1902కు వచ్చే కాల్స్‌పై బలోపేతమైన ఆ విభాగం ఉండాలన్నారు. దీనికి కలెక్టర్ కార్యాలయాను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎంపీడీవో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్ళాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. అవినీతికి ఆస్కారం లేని విధానాలతో మనం ముందుకు వెళ్ళాలన్నారు. అవినీతి అంటే భయపడే స్థాయి రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసుల్లో చర్యలు తీసుకోవడానికి సంవత్సరాల కాలం పట్టకూడదన్నారు. అవినీతి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్ళుగా కొనసాగుతుండటే అవినీతి నిరోధక విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. ఎట్టి పరిస్థితిలోనూ అవినీతి ఉండకూడదని, అవినీతిని కూకటివేళ్లతో సహా పెకిలించాల్సిందేనన్నారు. పైస్థాయిలో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు. మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలించాలన్నారు. విద్యావ్యవస్థలో విద్యార్థుల గోరుముద్ద,కంటివెలుగు,చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు.గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఆరోగ్య శ్రీ కార్యక్రమంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు.మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా,పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.అందులో భాగంగా ఈఏడాది ఐదు వైద్యశాలలు ప్రారంభమయ్యాయన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మరో ఐదు కళాశాల్లో తరగతులు ప్రారంభమవుతాయన్నారు. నేత,మత్స్యకారులకు కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.బలహీన వర్గాల కోసం చేదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి,వారి సమస్యలను నేరుగా గమనించిందని వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్యకలాపాలు అమలులోకి వచ్చాయన్నారు. 69 లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్లు అందించ గలుగుతున్నామన్నారు. జనవరి నుంచి పెన్షన్ మొత్తాన్ని రూ.3000లు అందిస్తున్నామన్నారు. ఉద్యోగ గణనీయంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.

# ఛైర్మన్‌గా పనగారియా

తీసుకువచ్చిన నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా అరవింద్ పనగారియాను 2015లో మోడీ సర్కారు నియమించింది. పనగారియా న్యూయార్క్‌లోని కొలంబియా వర్సిటీలో ఆర్థిక శాఖ ఆచార్యులుగా పనిచేయడంతోపాటు ఆసియా అభివృద్ధిబ్యాంకు, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, డబ్ల్యుటిఒవంటి అంతర్జాతీయ సంస్థల్లో వివిధ హోదాల్లో పనిచేసారు. ప్రస్తుత ఆర్థికసంఘం ఛైర్మన్‌సభ్యుల పదవీకాలం 2025 అక్టోబరు 31న ముగుస్తుంది. ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి ప్రతిగా నీతి ఆయోగ్‌కు తొలిఛైర్మన్‌గా పనగారియా పనిచేసారు. 1952 సెప్టెంబరు 30న జన్మించిన పనగారియా ఉన్నత విద్యాభ్యాసం అనంతరం న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో ఆర్థికశాఖప్రొఫెసర్‌గా పనిచేసారు.ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వం ఆర్థిక కమిషన్‌ను ఏర్పాటుచేసి కేంద్రం, రాష్ట్రాలమధ్య పన్నుల వాటాలను కోరుతుంది. ప్రభుత్వ ఆర్థికవనరులపై తగిన సిఫారసులు కూడాచేయాలని కోరుతుంది. ప్రస్తుతం కేంద్రానికి పన్నుల్లో 42శాతం వాటాలున్నాయి. కమిషన్ తన నివేదికను 2025 అక్టోబరు 31వ తేదీకల్లా అందచేస్తూ రానున్న ఐదేళ్లకాలానికి మొత్తం సిఫారసులు అందిస్తుంది. తదుపరి సంవత్సరం 2026 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రారంభం అవుతుంది.



ముంబయిలోని గేట్‌వే ఆఫ్ ఇండియా వద్ద ఆదివారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించిన బిఎంసి వర్కర్లు

# రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సిఎంల

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వేర్వేరు ప్రకటనల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం ప్రతి ఇంట శుభాలను అందించాలని, ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉండాలని వారు తమ,తమ ప్రకటనల్లో ఆకాంక్షించారు.గత ఏడాది అనుభవాలను స్ఫురణకు తెచ్చుకుంటూ మంచి కార్యచరణతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశించారు. కరోనా వంటి వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు.జనసంచారం నడుమకు విధిగా మాస్క్ ధరించి వెళ్లాలని కోరారు.మంచి ఆలోచనా విధానాలతో సాగుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

నూతన సంవత్సర వేడుకలను ఇంటికే పరిమితం చేసుకోవాలని ఆదేశించారు. అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్, శాసనమండలి ఛైర్మన్ మోషేరాజు, సమాచార శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# వికసిత్ భారత్ స్ఫూర్తితో కొత్త యేడాదిలోకి..

చ్చారు. ఈ ఏడాది నాటునాటు పాటకు ఆస్కార్ అవార్డు దక్కడంతో దేశం మొత్తం ఉర్రూతలూగిందని మోడీ అన్నారు ఎలిఫెంట్ విష్పరర్స్‌కు సైతం ప్రతిష్టాత్మక అవార్డు రావడంతోభారతీయుల ప్రతిభ వెలుగుచూసిందని వాఖ్యానించారు.

2023లో భారతీయుల సృజనాత్మకతను యావత్‌ప్రపంచం వీక్షించిందని తెలిపారు. ఈ యేడాదిలో మన క్రీడాకారులు అద్భుతప్రదర్శన చూపించారని మోడీ కొనియాడారు. ఆసియా క్రీడల్లో 107, పారాగేమ్స్‌లో 111 పతకాలతో సత్తా చాటారని గుర్తుచేసారు. వన్డేప్రపంచకప్‌లో భారత క్రికెట్‌జట్టు అందరి మనసులు గెలుచుకుందని కితాబునిచ్చారు. చంద్రయాన్3 విజయంతంపై చాలామంది తనకు సందేశాలు పంపించారన్నారు. శాస్త్రవేత్తల కృషితో ఈప్రయోగం విజయవంతమైందని అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. ఆదిశగా చేపట్టిన ఫిట్ ఇండియాలో భాగంగా తీసుకున్న కార్యాచరణను వివరించారు. ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు జగ్గీవాసుదేవ్ భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్, చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్; నటుడు అక్షయ్‌కుమార్ తమ ఫిట్‌నెస్ రహస్యాలను పంచుకున్నారు.

అ యోధ్యలో రామమందిరంపై దేశం మొత్తం ఎంతో ఆసక్తితో ఉందని ప్రజలు రకరకాలుగా తమ భావాలను వ్యక్తంచేస్తున్నార న్నారు. గత కొన్నిరోజులుగా శ్రీరాముడు, అయోధ్యపై కొత్తపాటలు, భజనలు, కవితలు వెలుగులోకి వచ్చాయన్నారు. వాటిలో కొన్నింటిని తాను సోషల్‌మీడియాలో పంచుకున్నా నని వెల్లడాఇంచారు. ఈ చరిత్రాత్మక ఘట్టంలో కళాప్రపంచం తనదైన శైలిలో భాగస్వామ్యం అవుతోందని అన్నారు. అలాంటి సృజనాత్మకతను సోషల్‌మీడియాలో శ్రీరామభజన్‌తోపంచుకోవాలని పిలుపునిచ్చారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:31/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 146966 | 1st Prize Rs.100000/- 761807 |
| 2nd Prize Rs.7000/- 58228 | 2nd Prize Rs.7000/- 96604 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 23221 30983 39816 45613 48924 | 10264 31017 32814 40057 79122 |
| 60838 77035 84674 96835 99436 | 82151 87781 91376 97972 98056 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0216 1161 3087 6208 6334 7956 8036 | 0776 0961 1345 2909 3313 5875 5974 |
| 8734 8866 9330 | 5992 7741 9286 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0109 1882 2116 2164 3213 3675 3692 | 0814 1673 1675 1803 2307 3190 4336 |
| 7200 7960 9695 | 4428 7936 8241 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0096 1141 2552 4324 6315 7967 9503 | 0275 1373 2449 3624 5339 7057 8722 |
| 0107 1197 2609 4432 6330 8272 9559 | 0345 1426 2589 3659 5482 7076 9061 |
| 0178 1224 2744 4439 6620 8294 9596 | 0400 1490 2600 4131 5516 7250 9099 |
| 0255 1234 2756 4469 6646 8474 9736 | 0408 1551 2616 4192 5877 7440 9172 |
| 0386 1349 2764 4580 6849 8482 9763 | 0417 1709 2642 4284 5948 7503 9198 |
| 0393 1749 3118 4754 6998 8554 9829 | 0439 1979 2657 4318 5966 7729 9243 |
| 0414 1768 3206 4940 7105 8617 9866 | 0547 2114 2722 4517 5998 8039 9403 |
| 0487 1815 3224 5023 7133 8649 9867 | 0921 2148 2735 4554 6049 8103 9507 |
| 0490 1955 3490 5063 7176 9014 9892 | 1067 2181 2751 4569 6144 8135 9529 |
| 0580 1959 3672 5332 7284 9093 9900 | 1089 2190 2953 4672 6243 8181 9602 |
| 0614 2118 3764 5510 7302 9112 | 1113 2217 3029 4739 6257 8325 |
| 0807 2132 3826 5513 7552 9140 | 1122 2245 3234 4949 6474 8449 |
| 0861 2196 3961 5601 7610 9221 | 1126 2302 3424 4964 6535 8542 |
| 1081 2299 4181 6104 7611 9431 | 1127 2306 3463 4990 6677 8623 |
| 1113 2491 4286 6253 7942 9472 | 1354 2399 3490 5322 6726 8718 |

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:31/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 924600 | 1st Prize Rs.100000/- 463124 |
| 2nd Prize Rs.7000/- 85857 | 2nd Prize Rs.7000/- 67323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02118 08353 13970 26844 41151 | 10604 16673 26060 34024 63572 |
| 47958 57277 70733 71835 98528 | 66041 74068 80157 84764 86442 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0692 1701 1989 3244 6487 6598 7131 | 0148 1096 2964 5286 5315 5594 8515 |
| 9236 9320 9777 | 8583 9848 9992 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1616 2283 2466 3825 4028 5908 5980 | 1855 2670 4073 4433 4958 5317 5601 |
| 8376 8762 9080 | 5698 6587 9663 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0047 1502 3160 4985 6076 7545 8715 | 0219 2336 3141 4338 5966 7385 9270 |
| 0327 1822 3265 5005 6101 7742 9099 | 0409 2435 3204 4437 5968 7767 9355 |
| 0370 1831 3476 5208 6119 7788 9164 | 0468 2551 3226 4475 6109 7806 9423 |
| 0407 1985 3511 5237 6137 7935 9212 | 0536 2595 3382 4578 6281 7940 9480 |
| 0408 2268 3527 5283 6289 7993 9418 | 0724 2597 3410 4612 6359 8032 9543 |
| 0699 2295 3655 5305 6303 8048 9592 | 0751 2701 3568 4839 6615 8143 9555 |
| 0711 2449 3739 5390 6305 8180 9657 | 0851 2719 3577 4929 6816 8189 9623 |
| 0719 2460 3749 5395 6498 8181 9733 | 0873 2831 3606 5122 6843 8276 9640 |
| 0743 2576 4064 5427 6839 8218 9779 | 0955 2877 3654 5200 6942 8384 9843 |
| 0977 2702 4279 5439 6854 8254 9890 | 0979 2894 3726 5455 6957 8593 9948 |
| 1142 2710 4401 5462 7135 8318 | 1130 2935 3780 5463 6980 8676 |
| 1149 2726 4535 5514 7247 8444 | 1330 3047 3797 5605 7013 8816 |
| 1231 2833 4580 5565 7357 8477 | 1379 3057 4006 5621 7121 9096 |
| 1354 3017 4646 5682 7434 8510 | 1585 3065 4205 5679 7172 9119 |
| 1470 3117 4740 5785 7483 8590 | 1862 3098 4234 5722 7360 9202 |

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:31/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 818999 | 1st Prize Rs.50000/- 386773 |
| 2nd Prize Rs.7000/- 45031 | 2nd Prize Rs.7000/- 09836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04526 42402 46398 50418 52813 | 05139 06191 16562 19404 28770 |
| 62010 77300 80655 92917 96403 | 32129 34290 49580 51935 58451 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0558 2130 4501 5545 5945 6022 6056 | 0356 1287 2989 4996 5053 5368 6170 |
| 6577 6920 7839 | 6503 9029 9878 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1677 1804 2282 2558 2836 4476 5952 | 1122 1253 2870 3531 4113 4520 4997 |
| 7608 8764 9941 | 6995 7623 7737 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1836 3094 4654 6139 7487 8883 | 0050 1183 2199 3571 5211 6914 8292 |
| 0048 1843 3195 4719 6216 7755 8917 | 0139 1212 2225 3648 5223 7115 8344 |
| 0134 1916 3280 4750 6267 7759 8925 | 0161 1213 2407 3681 5744 7258 8428 |
| 0549 2016 3440 4852 6313 7811 9123 | 0360 1217 2529 3940 5957 7345 8592 |
| 0658 2050 3468 4942 6357 8095 9160 | 0630 1352 2566 3963 5995 7465 8889 |
| 0739 2080 3772 4972 6427 8196 9294 | 0631 1360 2583 4030 6089 7502 9170 |
| 0855 2218 4187 5140 6713 8204 9371 | 0756 1422 2729 4130 6162 7534 9269 |
| 0932 2342 4195 5459 6722 8238 9514 | 0764 1512 3042 4298 6194 7547 9548 |
| 1117 2387 4227 5614 6787 8243 9758 | 0788 1526 3063 4390 6489 7756 9584 |
| 1260 2393 4382 5767 6846 8290 9997 | 0794 1737 3098 4808 6571 7809 9616 |
| 1600 2490 4391 5873 6866 8346 | 0821 1749 3116 4838 6608 7839 |
| 1636 2687 4409 5927 6880 8406 | 0828 1947 3354 4899 6665 7858 |
| 1660 2731 4586 6034 7204 8582 | 0963 2004 3372 4936 6774 7885 |
| 1715 2903 4613 6040 7222 8619 | 0978 2096 3387 4953 6822 8178 |
| 1823 2924 4643 6127 7268 8639 | 0996 2159 3517 5070 6886 8179 |

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:31/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 449702 | 1st Prize Rs.50000/- 218595 |
| 2nd Prize Rs.7000/- 98414 | 2nd Prize Rs.7000/- 65191 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18679 20161 25626 36282 39494 | 02671 05319 06198 16748 28306 |
| 48663 48788 56407 85216 89784 | 46409 46481 51360 70581 93292 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1072 1563 3849 4018 4282 6971 8206 | 0253 1740 1744 2301 3948 4433 7429 |
| 9236 9391 9622 | 7892 8869 9994 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1458 1620 2056 2344 2458 3007 4176 | 1965 2690 4250 4623 4744 5380 6517 |
| 4849 5523 7967 | 6838 7635 8725 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0131 1521 2567 3932 5397 7373 8982 | 0066 1194 3066 3879 5740 8196 9382 |
| 0521 1531 2741 3975 5475 7395 9066 | 0182 1299 3162 4166 5944 8232 9397 |
| 0595 1598 2900 3995 5482 7427 9143 | 0421 1327 3243 4382 6037 8293 9577 |
| 0836 1640 2984 4081 5638 7753 9320 | 0476 1727 3264 4421 6106 8348 9597 |
| 0940 1660 3152 4210 5767 7758 9392 | 0481 1755 3294 4501 6320 8649 9699 |
| 0967 1710 3156 4415 5876 7760 9432 | 0573 1907 3344 4540 6451 8651 9719 |
| 0985 1808 3441 4637 6103 7937 9625 | 0580 2205 3348 4621 6753 8821 9787 |
| 1054 1841 3451 4739 6365 8010 9802 | 0583 2228 3529 4874 6935 8847 9886 |
| 1129 1955 3486 4772 6367 8018 9806 | 0668 2230 3539 5041 7011 8955 9899 |
| 1167 1983 3523 4798 6562 8272 9914 | 0676 2430 3626 5256 7513 9060 9970 |
| 1227 2006 3581 4943 6619 8337 | 0712 2432 3670 5298 7552 9064 |
| 1233 2063 3661 5034 6750 8517 | 0764 2721 3671 5333 7749 9199 |
| 1250 2255 3702 5131 7034 8597 | 1048 2725 3745 5499 7784 9232 |
| 1295 2311 3725 5201 7327 8647 | 1091 2760 3789 5571 7911 9334 |
| 1461 2373 3929 5355 7359 8660 | 1155 3031 3824 5713 7997 9377 |

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:31/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564825 | 1st Prize Rs.50000/- 635560 |
| 2nd Prize Rs.7000/- 53760 | 2nd Prize Rs.7000/- 32125 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00874 09457 27756 31484 38967 | 00656 03474 17042 30863 46134 |
| 56850 60966 65414 80172 84592 | 47043 50761 55508 57145 58664 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0411 1744 2144 2199 2591 2816 5514 | 0777 0969 2089 2867 3560 4013 4591 |
| 6104 6242 6834 | 7923 8141 9928 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0360 1210 1413 2275 2560 6433 6559 | 2771 3897 4065 4607 5233 5626 7053 |
| 6594 6895 7409 | 8111 9744 9827 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0021 2715 3695 5143 6716 7830 9330 | 0029 1772 3538 4781 6309 7660 9290 |
| 0073 2740 3777 5194 6764 7891 9426 | 0126 1839 3579 4791 6422 7889 9340 |
| 0156 2878 3857 5236 6877 7919 9533 | 0196 1972 3580 4896 6619 8030 9381 |
| 0158 2914 3934 5254 7006 7923 9643 | 0239 2005 3635 4904 6658 8086 9463 |
| 0339 3066 3963 5427 7144 8101 9717 | 0579 2018 3947 5052 6709 8448 9523 |
| 0557 3175 4091 5550 7225 8553 9768 | 0660 2161 3952 5059 6732 8465 9559 |
| 0742 3177 4167 5591 7252 8678 9817 | 0731 2344 4011 5122 6737 8519 9591 |
| 0744 3243 4227 5595 7382 8807 9845 | 0739 2581 4039 5169 6760 8533 9825 |
| 0924 3279 4345 5726 7500 8973 9918 | 0861 2591 4057 5520 6972 8618 9878 |
| 1122 3289 4508 5816 7525 9040 9956 | 0873 2957 4092 5835 7105 8837 9910 |
| 1167 3326 4624 5838 7528 9161 | 0902 3086 4093 5843 7246 8848 |
| 1376 3336 4799 5937 7686 9196 | 0912 3280 4172 5962 7364 8890 |
| 1618 3359 4933 6060 7748 9224 | 1049 3310 4643 6019 7434 8987 |
| 1815 3401 4976 6281 7750 9240 | 1285 3331 4687 6219 7452 8992 |
| 2574 3574 5089 6297 7787 9255 | 1498 3473 4761 6257 7592 9079 |

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:31/12/23

| SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843954 | 1st Prize Rs.50000/- 742124 |
| 2nd Prize Rs.7000/- 87127 | 2nd Prize Rs.7000/- 64205 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19675 21449 32473 43406 54752 | 18143 29208 31834 42935 53578 |
| 65561 76389 87419 98543 98823 | 64948 75928 86296 86843 97672 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0085 2896 3129 4149 5867 6519 6827 | 0264 0972 1468 3770 4786 6643 7322 |
| 8355 8413 8493 | 7388 8828 9169 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0166 0322 1669 3589 6760 6850 7997 | 0662 1892 2207 4464 4655 6769 7766 |
| 8592 9056 9578 | 7854 8054 8763 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0147 0982 2167 3630 5405 7178 8637 | 0022 2074 3570 5030 6737 7930 8935 |
| 0149 1002 2258 3658 5648 7220 8784 | 0082 2216 3584 5044 6901 7945 9030 |
| 0218 1014 2404 3672 5739 7248 8820 | 0134 2254 3595 5329 6919 8284 9380 |
| 0260 1088 2481 4029 5849 7331 8875 | 0184 2297 3637 5370 7147 8312 9429 |
| 0271 1102 2506 4039 5936 7797 9057 | 0301 2558 3681 5438 7286 8324 9493 |
| 0285 1131 2729 4153 6109 7799 9078 | 0325 2582 3741 5501 7319 8338 9508 |
| 0293 1533 2740 4246 6192 7867 9237 | 0381 2584 3761 5542 7356 8359 9658 |
| 0331 1565 2761 4328 6230 7972 9605 | 0689 2591 3846 5874 7534 8409 9770 |
| 0343 1567 2902 4391 6311 8278 9677 | 0751 3075 3875 5995 7570 8468 9807 |
| 0387 1580 2910 4555 6496 8330 9729 | 0757 3236 4071 6094 7596 8486 9964 |
| 0609 1730 3111 4670 6505 8359 | 0816 3325 4155 6189 7659 8515 |
| 0665 1780 3162 4683 6509 8376 | 0874 3401 4208 6191 7703 8540 |
| 0684 1852 3223 4920 6644 8391 | 1618 3419 4507 6349 7733 8568 |
| 0737 1855 3448 5135 6656 8477 | 1836 3428 4710 6375 7875 8641 |
| 0927 2068 3616 5299 7059 8527 | 1937 3541 4830 6614 7917 8765 |

# ఆశల పల్లకిలో పార్టీల నేతలు

వెంకటశివుడు యాదవ్, పెరుమాళ్ల జీవానందరెడ్డి, సిని నటుడు రాజ్‌కుమార్ పేర్లు కూడా వినిపిస్తున్నారు. శింగనమల అసెంబ్లీ స్థానానికి ఎవరి పేరు ఇంకా ఖరారు కాలేదు. పార్టీ పరిశీలనలో ఎంఎస్.రాజు, బండారు శ్రావణిశ్రీ, మాజీ మంత్రి డాక్టర్ శైలజానాథ్, రిటైర్డ్ జడ్జి పేరులు ప్రముఖంగా వినిపిస్తోంది. అనంతపురం అర్బన్‌స్థానానికి టిడిపి తరుపున నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ప్రముఖంగా వినిపిస్తోంది. ఈ స్థానంలో టిడిపి తరుపున అనంతపురం అర్బన్ బ్యాంకు అధ్యక్షులు జెఎల్.మురళీ, మాజీ రాజ్యసభ సభ్యుడు సైఫుల్లా కుమారుడు కెఎం జకీవుల్లా, టిడిపి మైనార్టీ సెల్ నాయకులు సాలర్‌బాషా, అడ్వకేట్ ఆదెప్ప తదితర పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఉరవకొండ స్థానానికి టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పేరు ఖరారైనట్లే. ఇక్కడ ఆయనే ఎన్నికల గోదాములోకి దిగనున్నారు. రాయదుర్గం అసెంబ్లీ స్థానానికి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేరు ఖరారైనట్లే. ఇక్కడ మరో ఇద్దరి పేర్లు వినిపిస్తున్నప్పటికీ కాలవ శ్రీనివాసులు పేరే అధిష్టాన వర్గం ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు టిడిపి నాయకులు ఆశల పల్లకిలో ఉంటూ వారి ప్రయత్నాలు వీడటం లేదు. కళ్యాణదుర్గం శాసనసభ స్థానానికి టిడిపి టికెట్ ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. పార్టీ కోసం పని చేసిన వారికి ఇస్తారా.. ఇతరులు వచ్చి గద్దలా తన్నుకుపోతారా అన్నది చర్చనీయాంశంగా మారింది. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి కుటుంబం ఈ స్థానం టికెట్టు కోసం నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. ఇద్దరు జనం వద్దకెళ్తున్నారు. ఈ స్థానంలో మరో ఇద్దరు కొత్తవారి పేర్లు వినిపిస్తున్నాయి. ఆర్థికంగా బలమున్న ఓ కన్‌స్ట్రక్షన్ అధినేత పేరు కూడా ఇక్కడ వినిపిస్తోంది. కదిరి శాసనసభ స్థానంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ పేరు దాదాపు ఖరారైనట్లే. టికెట్లు ప్రకటించడమే ఆలస్యం. పుట్టపర్తి శాసనసభ స్థానంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేరు దాదాపు ఖరారైట్లే. ఇక్కడ ఇద్దరు ముగ్గురు టీడీపీ బీసి నాయకులు ముఖ్యంగా వడ్డెర్ల సామాజిక వర్గం వారు టికెట్లు ఆశిస్తున్నారు. మడకశిర శాసన సభ స్థానానికి ముగ్గురు నలుగురు పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ టికెట్లు ఎవరికి ఇస్తారన్నది సస్పెన్స్‌గా ఉంది. మాజీ ఎమ్మెల్సీ మడకశిర టిడిపి నాయకుడు గుండుమల తిప్పేస్వామి ప్రతిపాదించిన వారికి అక్కడ టిడిపి టికెట్టు దక్కే అవకాశం ఉంది. పెనుకొండ శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి టిడిపి మహిళా నాయకురాలు సబితమ్మ నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నారు. నిత్యం జనంలో ఉంటూ టికెట్టు కోసం పోరాడుతున్నారు. ఈ ఇద్దరిలో ఒకరికి అసెంబ్లీ టికెట్టు ఇస్తే మరొకరిని హిందూపురం ఎంపి స్థానానికి పంపే అవకాశం కూడా ఉంది. ధర్మవరం స్థానానికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ గంపెడు ఆశ పెట్టుకున్నారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ కూడా టిడిపి టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పరిటాల శ్రీరామ్ టికెట్టు తమకే అని చెప్పారని అందువల్లనే పార్టీ కార్యక్రమాలు చేస్తున్నానని తన సన్నిహితులతో చెబుతున్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, తమకే టికెట్టు దక్కుతుందని గోనుగుంట్ల కూడా తన సన్నిహితుల వద్ద చెబుతూ వెయిట్ అండ్‌సి అంటూ దాటవేస్తున్నారు. హిందూపురం శాసనసభ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్యే బాలకృష్ణపేరు దాదాపు ఖరారైట్లే. రాప్తాడు శాసనసభ స్థానానికి మాజీ మంత్రి పరిటాల సునీత పేరు దాదాపు ఖరారైట్లే. ఇప్పటికే నియోజకవర్గంలో పరిటాల సునీత చురుగ్గా పర్యటిస్తున్నారు.

అధికార వైఎస్ఆర్‌సిపిలో రాబోయే ఎన్నికల్లో తలపడేందుకు పలువురు అభ్యర్థులు పోటాపోటీగా సన్నాహాలు చేస్తున్నారు. తాడిపత్రి శాసనసభ స్థానానికి వైసీపీ తరుపున సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేరు దాదాపు ఖరారైనట్లే. ఒక్కడ ఒకరిద్దరు టికెట్లు ఆశిస్తున్నప్పటికీ పెద్దారెడ్డి వైపే పార్టీ అధిష్టాన వర్గం మొగ్గు చూపుతోంది. గుంతకల్లు శాసనసభ స్థానానికి సిటి ంగ్ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేరు దాదాపు ఖరారైట్లే.

# వెలుగులు చిమ్ముతూ నవోదయం

మరికొన్ని ప్రపంచదేశాల్లో ముందుగానే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతున్నాయంటే ఆశ్చర్యం కలుగకమానదు. ప్రపంచంలో భారత్‌కంటేముందుగానే కొన్ని దేశాల్లో కొన్ని గంటల తేడాతోముందుగానే కొత్తసంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. పసిఫిక్ ద్వీపకల్పదేశాలయిన టోంగా, సమోవా, కిరిబాటి, న్యూజిలాండ్, జపాన్, ఆస్ట్రేలియా వంటి దేశాలు భారత కాలమానంప్రకారం తెల్లవారుఝామున 3.30 గంటలకే వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇక న్యూజిలాండ్‌లో ఆదివారం సాయంత్రంనుంచే కొత్త సంవత్సర వేడుకలు ప్రారంభం అవుతాయి. ఇదే సమయానికి దక్షిణకొరియా, ఉత్తరకొరియా దేశాలు కొత్తసంవత్సరంలోకి అడుగుపెడతాయి. ఇక భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్‌లు మనకంటే 30 నిమిషాలముందు కొత్తసంవత్సరంలోకి ప్రవేశిస్తాయి. ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో సిడ్నీ హార్బర్ వద్ద లేజర్‌షోలు జిగేల్‌మనిపించాయి.సూర్యోదయ భూమిగాపేరున్న జపాన్‌లో మనకంటే మూడున్నరగంటల ముందే కొత్తసంవత్సరంలోకి ప్రవేశించింది. 2024 సంవత్సరం భారత్‌దేశంలోకి అడుగుడిన సమయం తర్వాత సుమారు 43 దేశాలు ఒకేసారి కొత్త సంవత్సరంలోకి వస్తున్నాయి. భారత్‌లో జనవరి ఒకటి ఉదయం 10.30 గంటల తర్వాత అమెరికాలోనిన్యూయార్క్ నగరంకొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. భారత్‌లోకూడా చిన్న పెద్ద మహానగరాల్లో కొత్త సంవత్సర జోష్‌లో యువతరెచ్చిపోయారు. బైకులపై ర్యాలీలు తీస్తూ హ్యాపీ న్యూయిర్ అంటూ పెద్దపెట్టున నినాదాలుచేస్తూ హడావుడి సృష్టించారు. ఢిల్లీ,ముంబయి, కోల్‌కత్తా,చెన్నై హైదరాబాద్,లక్నో, పాట్నా, అహ్మదాబాద్, ప్రముఖ పర్యాటకప్రాంతం అయిన హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లా, జమ్ముకాశ్మీర్‌లోని శ్రీనగర్, జమ్ములోని వైష్ణోదేవి ఆలయం వద్దకు కొత్తసంవత్సర వేడుకల్లో పాల్గొనేందుకు వేలాదిగా పర్యాటకులు తరలివచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 01-01-2024, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
బ.పంచమి మ.2.29, మఖ ఉ.8.35,
వ.సా.5.37-7.26,దు.మ.12.40-1.24
(2) మ.2.53-3.37, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శాస్త్ర సాంకేతిక విషయాలలో ఆసక్తి చూపుతారు. ఆర్థికంగా బలం చేకూరుతుంది.

**వృషభం :** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పటందుతారు. బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**మిథునం :** సంఘంలో గౌరవం పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగిస్తారు.

**కర్కాటకం :** ఆరోగ్యం మెరుగుపడుతుంది. మానసిక ప్రశాంతత పొందుతారు.

**సింహం :** మీ మాటల చాతుర్యంతో వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** కాంట్రాక్టులు చేపట్టే వీలుంది. ప్రముఖుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**తుల :** పారిశ్రామిక, సాంకేతిక, కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది.

**వృశ్చికం :** పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**ధనుస్సు :** ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దైవదర్శనం.

**మకరం :** ఋణాలు తీరు ఊరట చెందుతారు. భూమి వివాదాలు తీరు నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం :** ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు. రెండు, మూడు విధాలుగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**మీనం :** ఇంటా, బయటా ప్రోత్సాహం లభిస్తుంది. రాజకీయ రంగాల వారికి పదవియోగం. వాహన యోగం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



బొబ్బిలి, డిసెంబర్ 31 ప్రభాతవార్త

# దేశంలో అత్యుత్తమ పాలన వైసీపీదే- విద్యాశాఖమంత్రి

దేశంలో అత్యుత్తమ పాలన అందించింది వైసీపీ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలో పక్కిగ్రామంలో ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు నియోజకవర్గంలో గడపగడపకు కార్యక్రమం ముగింపు సందర్భంగా ముఖ్యఅథిదిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలో సుపరిపాలన తెచ్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఏ యే సంక్షేమ పథకాలు అందజేస్తోందో తెలియజేసే కార్యక్రమమే గడపగడపకు కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు దిగ్విజయంగా పూర్తిచేసుకుని అందిరి మన్ననలు పొందారనడం లో సందేహం లేదన్నారు. చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు అక్కచెల్లమ్మలకు మోసం చేశారన్నారు. పసుపు కుంక మల పేరిట డబ్బులు వేశారని ఆ అక్కచెల్లెమ్మలే ఆయనను ఇంటికి పంపించారన్నారు. రైతులు వ్యవసాయ మదుపులు కోసం రైతు భరోసా ద్వారా ప్రభుత్వం అందజేసు ్తందన్నారు. అమ్మఒడి, విద్యాదీవన, వసతిదీవన, విదేశీయ విద్యాదీవెన లాంటి పథకాలు అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వాలు చేసిన పనేంటో చెప్పగలరా అని మంత్రి బొత్స ప్రశ్నించారు. గత ప్రభుతం ఆరోగ్యశ్రీతో ఎలాంటి నిర్వాకం వెలగబెట్టిందో తెలుసుకదా అని ఆక్షేపించారు. వైసీపీ ప్రభుత్వం 25 లక్షల రూపాయులు ఆరోగ్యశ్రీకు అందజేస్తుందన్నారు. జిల్లాపార్టీ అద్యక్షుడు మజ్జిశ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే వెంకట చినప్పల నాయుడు ప్రతీ గడపకు వెళ్ళి ప్రజలతో మమేకమై ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు తెలియజే సారన్నారు. బొబ్బిలి రెవిన్యూ డివిజనల్ కార్యాలయం తెప్పించిన ఘనత వైసీపీకే చెందుతుందని, బొబ్బిలికి 100 కోట్లుతో తాగునీటి సౌకర్యం కల్పిసు ్తందని అన్నారు. వచ్చే ఎన్నికల్లోవైఎస్‌ఆర్ ప్రభుత్వం ఘన విజయం సాదించేందుకు మీరంతా కృషిచేసి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు గెలిపించుకొవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్‌రావు, మున్సిపల్ చైర్మన్ సావువెంకటమురళీకృష్ణారావు, అన్ని మండలాలకు చెందిన జెడ్పీటీసిలు, ఎంపిపిలు, తోపాటు శంబంగి లక్ష్మి వేణుగోపాలనాయుడు, శంబంగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఆర్‌డిఓ వెంకటేశ్వరరావు, తాహశిల్దార్, ఎంపిడిఓ ఇతర అధికార్లు పాల్గొన్నారు.




## సైకిల్ ర్యాలీగా విజయవాడ దుర్గాదేవి ఆలయానికి
# గజపతినగరం నుంచి బయలుదేరిన భవానీ దీక్షాదారులు

గజపతినగరం, డిసెంబరు 31 ప్రభాతవార్త



వారంతా భవానీ దీక్షాధారులు. గత కొన్ని రోజుల పాటు కఠిన ఆంక్షలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ విజయవాడ దుర్గాదేవి ఆలయంలోని అమ్మవారి దర్శనానికి బయలు దేరారు. అయితే మిగిలిన వారిలా వీరు రైలులోనో, బస్సులోనో బయలుదేరలేదు. ఏకంగా 22 మంది భక్తులు 22 సైకిళ్లతో ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీ బొంతు పవన్‌కుమార్, సుంకర్తి రామునాయుడు ఆధ్వర్యంలో గజపతినగరంలో ఆదివారం బయలుదేరింది. వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అందరూ ర్యాలీ ప్రారంభోత్సవ సమయానికి అక్కడకు చేరడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తెలుగుదేశంపార్టీలో చేరికలు



విజయనగరం అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

నందమూరి తారకరామారావు తెలుగుదేశంపార్టీ స్థాపించి బడుగు, బలహీనవర్గాల కోసం దేశంలోనే మొదటిసారి సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారని విజయనగరం నియోజకవర్గ ఇన్‌చార్జి అదితి గజపతిరాజు అన్నారు. ఆదివారం స్థానిక అశోకబంగ్లాలో 43వ డివిజన్ వైకాపా పార్టీ నాయకులు, విద్యాకమిటీ మాజీ చైర్మన్ పడాల పుష్ప, పడాల ఆదినారాయణల ఆధ్వర్యంలో యాభై కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు సాదరంగా స్వాగతం పలికి కండువాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహిళా సాధికారతకు ఎంతో కృషి చేశారన్నారు. ఐటి రంగాన్ని ప్రవేశపెట్టి అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడుదేనన్నారు. ప్రస్తుత వైకాపా పాలనలో యువత, మహిళలకు మంచి భవిష్యత్ లేదన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని నమ్మి తెలుగుదేశంపార్టీలో చేరుతున్నారన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీ కలయికతో వచ్చే ఎన్నికల్లో గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు, ప్రసాదుల లక్ష్మీ ప్రసాద్, కోండ్రు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# 37వ వార్డు బిసీకాలనీలో అదితి గజపతిరాజు పర్యటన



విజయనగరం అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలో గల 37వ వార్డు బీసీకాలనీలో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్ళి నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ పథకాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్-6 హామీలను ప్రజలకు అందజేస్తారని భరోసా కల్పించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలన్నారు. ఈ రెండు పార్టీలతో కలిసిన ప్రభుత్వం ఏర్పడాలని అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, పట్టణ పార్టీ అధ్యక్ష, కార్యదర్శి లక్ష్మీప్రసాద్, కంది మురళినాయుడు, మాడుగుల నియోకజకవర్గం పరిశీలకుడు కర్రోతు నర్సింగరావు, టీడీపీ, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# కారుకొండ హరీష్‌తో కలిసి చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థలో చేరిక

విజయనగర అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలానికి చెందిన వందమంది యువత వైఎస్సా ్సర్ సిపి యువజన అధ్యక్షుడు కారు కొండ హరీష్‌తో కలిసి ఆదివారం చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ సిపి నెల్లిమర్ల నగర పంచాయతీ యువజన అధ్యక్షునిగా నియమితులైన కారు కొండ హరీష్ వంద మంది యువజన కార్యకర్తలతో కలిసి బైకుర్యాలీతో చిన్నశ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరిసహస్రను మర్యాద పూర్వకంగా కలిశారు. సిరిసహస్ర వారికి కండువా కప్పి సత్కరించారు. సిరిసహస్ర తమ సంస్థ ద్వారా చేపట్టిన మంచి కార్యక్రమాలకు ఆకర్షితులై చిన్నశ్రీను సోల్జర్స్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం ఏ కార్యక్రమం చేసిన అది పేదవారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. మీకు ఎటుంటి అవసరాలు వచ్చిన చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. సంస్థలో చేరిన వారిని ఉద్దేశించి పేదవానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నారు.








# అంగన్వాడీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

బలిజిపేట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :



అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిశీలించాలని పార్వతీపురం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర అన్నారు. బలిజిపేట మండల కేంద్రంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఆయన సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీ అంగన్వాడీ ఉద్యోగులకు ఏ ఒక్కటీ నెరవేర్చుకుంటారు ఇది చాలా అన్యాయమన్నారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంకి వేణుగోపాల్‌నాయుడు, సీనియర్ టీడీపీ నాయకుడు బి.సీతారాం, ఎస్.రాంబాబు, బి.బాబ్జి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా కార్నివాల్ వేడుకలు




శృంగవరపుకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త

ఎస్.కోటలోని మోహంతిస్ కౌముది గ్లోబల్ పాఠశాలలో ఆదివారం కార్నివాల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంతి మహంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నర్సరీ, యుకేజి విద్యార్థులకు రైమ్స్ స్టోరీ బిల్డింగ్, జనరల్ నాలెడ్జ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లలో మానసిక స్థైర్యం, చురకుదనం, ఉత్సాహం నింపగలుగుతామని ప్రదానోపాధ్యాయులు శాంతి మోహంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నూతన సంవత్సర ప్రారంభం సందర్భంగా ముందుగా కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.












# ప్రతీ కుటుంబం అభివృద్ధి పథంలో పయనించాలి : మంత్రి బొత్స

విజయనగరం, డిసెంబర్ 31 ప్రభాతవార్త ప్రతినిధి

వచ్చే ఏడాదిలో జిల్లాలోని ప్రతీ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెంది జిల్లా ప్రజలంతా నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తూ అభివృద్ధిలో మైలురాయి అయినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టామని వచ్చే ఏడాది జిల్లా అభివృద్ధికి మరింత ఆశాజనకంగా ఉంటుందని ఆకాంక్షించారు.

## మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలి

### నియోజకవర్గ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



తాను గెలవడమే కాదు తనతో పాటు బృందాన్ని సైతం గెలిపించే వాడే అసలు సిసలైన విజేత అని పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. పాతపట్నం మినీ స్టేడియంలో శనివారం 41వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్త్రీ పురుషులు టెన్నికాయిట్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ అధ్యక్షులు ఎన్ని శేఖర్‌బాబు, కార్యదర్శి పట్ట తవిటయ్య, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమం నిర్వాహకులు సిరిపురం తేజేశ్వరరావును సన్మానించారు.

## అలికాం-బత్తిలి నాలుగు లైన్స్ ఏబీ రోడ్?

హిరమండలం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



అలికాం నుంచి బత్తిలి వరకు ప్రధాన రహదారి 4 రోడ్లు విస్తరణ తప్పేటట్లు లేదు. అలికాం నుంచి బత్తిలి అనగా ఆమదాలవలస, సరుబుజ్జిలి, ఎల్.ఎన్.పేట, హిరమండలం, కొత్తూరు, భామిని, బత్తిలి వరకు ఇప్పుడున్న 60 అడుగుల ఏబీ రహదారి రానున్న కొద్ది రోజుల్లో 120 అడుగులు కానుంది. ఇప్పుడు ఉన్న సింగిల్‌రోడ్డు వాహనాలు వెళ్లేందుకు పట్టణ జంక్షన్‌ల వద్ద చాలా ఇరుకుగా ఇబ్బందిగా వెళ్లడానికి వీలు లేకుండా పోతుంది. ట్రాఫిక్‌కు పూర్తిగా అంతరాయం కలుగుతుంది. పైగా ఇప్పుడున్న 60 అడుగుల వెడల్పుతో 30 అడుగులలో చిన్నచిన్న వ్యాపారాలు రోడ్డు పైనే కొనసాగుతున్నాయి. దీని వల్ల ప్రయాణీకులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 10 సంవత్సరాల క్రితం 90 అడుగులు మేర బిల్డింగ్‌లు కొట్టేసి వెడల్పు చేశారు. వెంటనే మళ్లీ 60 అడుగులు సరిపోతుందిలే అని 60 అడుగులు రోడ్డు వేశారు. ఇప్పుడు మళ్లీ 120 అడుగులు 4 లైన్లు రోడ్డు అని ఆర్‌అండ్‌బి అధికారులు వెల్లడిస్తున్నారు. ఎబి రహదారికి ఆనుకుని ఉన్న ఇళ్లు, దుఖాణాలను ఎన్నిసార్లు కూల్చివేతకు గురి కానున్నాయో ఇలా రోడ్డు పాయింట్‌లో ఉన్న బిల్డింగ్‌లు రోడ్డు వెడల్పు దృష్ట్యా కూల్చివేతకు గురి కావల్సిందేనా. ఒక్క పైసా కూడా నష్టపరిహారం కూడా ఇవ్వకుండా రోడ్డు వైండింగ్ ఇప్పుడు 120 ఇంకా రానున్న రోజుల్లో ఈ వెడల్పుకు రెట్టింపా? ఏది ఏమైనా 4 లైన్లు అలికాం నుంచి బత్తిలి ప్రధాన రహదారికి తప్పేటట్లు లేదు.

## లక్ష్మిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సారవకోట మండలం అవిలింగి సచివాలయం పరిధి లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అన్న విషయాన్ని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బుక్‌లెట్లును లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజానీకానికి రైల్వే సేవలు విస్తృతపరచాలి

### ప్రయాణీకులకు మేలు జరిగేలా రైలు సర్వీసులను పెంచాలి -సామాన్య ప్రజలు ప్రయాణించేందుకు అనువైన సౌకర్యాలు కల్పించాలి : ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం -అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించిన స్పీకర్

శ్రీకాకుళం-ప్రభాతవార్త ప్రతినిధి



తూర్పు తీర రైల్వే డివిజన్ పరిధిలో గల ప్రాంతాల ప్రజానీకానికి రైల్వే సేవలు పూర్తిస్థాయిలో విస్తరించాలని, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మేలు జరిగే విధంగా మరిన్ని రైళ్లను అందుబాటులోకి తీసుకు రావల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) రైల్వేస్టేషన్‌లో అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును సభాపతి జెండా ఊపి ప్రారంభించారు. బెంగాల్‌లో మాల్దా టౌన్ నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు వరకు సుదూర ప్రాంత ప్రయాణీకులకు ఈ రైలు ఉపయుక్తకరంగా నిలుస్తుందని సభాపతి పేర్కొన్నారు. 12 బోగీలతో ఆధునాతన సౌకర్యాలతో సామాన్య ప్రజలకు సుదూర ప్రాంతాలు ప్రయాణించేలా కేంద్ర రైల్వే శాఖ ఏర్పాటు చేసిన నిర్ణయం స్వాగతించాల్సిన విషయం అన్నారు. ప్రతి కంపార్ట్‌మెంట్‌ను సభాపతి, ఈస్ట్‌కోస్ట్ డివిజన్ రైల్వే ఉన్నతాధికారులతో శ్రీకాకుళం ఎంపీ, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి కలియ తిరిగారు. దేశంలోనే తొలిసారిగా తక్కువ ఖర్చుతో అత్యాధునిక సౌకర్యవంతమైన ప్రయాణం కోసం సూపర్‌ఫాస్ట్ పాసింజర్ రైళ్లు ప్రవేశపెట్టడం గొప్ప విషయమన్నారు. సాధారణ ప్రయాణీకులకు అందుబాటులో ఉండేలా నాన్ ఏసీ స్లీపర్ కమ్ అన్ రిజర్వ్‌డ్ క్లాస్ ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పుల్ పుష్ విధానంతో కుదుపులు లేని వేగం, సామర్థ్యం భద్రత, సౌకర్యం కల్పన వంటివి ప్రయాణీకులకు మేలు చేస్తాయన్నారు. కోరమండల్ తీరంలో పలు రాష్ట్రాల్లో ముఖ్య పట్టణాలను కలిపేలా ఏర్పాటు చేసిన అమృత భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రయాణీకులకు మరింత మేలైన సౌకర్యవంతంగా నిలవాలని సభాపతి అభిలాషించారు. అదే సమయంలో ఈస్ట్‌కోస్ట్ రైల్వే డిఆర్‌ఎంకు పలు సూచనలు చేశారు. 22 భోగిల్లో కొన్ని కంపార్ట్‌మెంట్‌లకు ఏసీ సౌకర్యం కల్పించడం ద్వారా తక్కువ ఖర్చుతో సామాన్య ప్రయాణీకులకు మేలు చేకూర్చే అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా రైల్వే శాఖపై ప్రజాభిమానం మరింత పెరిగే వీలుంటుందన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీకి పన్నుల రూపంలో రైల్వేశాఖ చెల్లించాల్సిన రూ.1.12 కోట్ల బకాయిలను విడుదల చేసేలా చొరవ తీసుకోవాలని డిఆర్‌ఎంను కోరారు. తద్వారా మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఆముదాలవలస రైల్వేస్టేషన్‌కు ఆనుకుని ఉన్న ప్లైఓవర్ వంతెన దిగువ భాగాన రైల్వేగేట్ మూసివేస్తూ నిర్మించిన అండర్ టన్నెల్ నిర్మాణం ప్రజల రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గేటులో వార్డుల ప్రజానీకానికి మేలు జరిగేలా ఫుట్‌పాత్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని సభాపతి కోరారు. ఇదే విషయాన్ని తాను గతంలో పలు మార్లు రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చానన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ప్రయోజనార్థం ఫుట్‌పాత్ బ్రిడ్జి నిర్మాణానికి చొరవ తీసుకోవాలని డిఆర్‌ఎంకు కోరారు. అదే విధంగా ఉసవానిపేట గేటు వద్ద వంతెన నిర్మించి రాకపోకలకు ఆటంకం లేకుండా వంతెన నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు. ప్లాట్‌ఫారంపై రైలు కోసం ఎదురు చూస్తున్న ప్రయాణీకులు వర్షాకాలం, వేసవికాలం ఇబ్బంది పడుతున్నారని ప్లాట్‌పాంకి పైకప్పు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, బొడ్డేపల్లి రమేష్‌కుమార్, దుంపల శ్యామలరావు, అతు_్తలురు రవికాంత్, కుప్పిలి సత్యన్నారాయణ, జె.కె.వెంకబాబు, గరుగుబెల్లి గిరి తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**పాతపట్నం వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయంలో ఎండియు ఆపరేటర్లు (రేషన్ వెహికల్ డ్రైవర్స్) వినతిపత్రాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతికి అందజేశారు. ప్రభాతవార్త-పాతపట్నం**

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి ధర్మాన

శ్రీకాకుళం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఈ 2024 రాష్ట్ర, జిల్లా ప్రజలకు భోగభాగ్యాలు, శుభాలు, సంతోషాలు, ఆనందాలు నింపే సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సిరి సంపదలతో నిండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సమర్థుడైన మంచి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో దూసుకు వెళ్లాలని ఆయన అభిలాషించారు. నవరత్నాలను పక్కాగా అమలు చేయడం ద్వారా నూతన సంవత్సరం రాక మునుపే ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయని చెప్పారు. సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త

గడచిన 2023 సంవత్సరం అనేక సమస్యలను పరిష్కరించే దిశగా పని చేస్తూ కొత్త సంవత్సరానికి 2024 ఎటువంటి సమస్యలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటూ అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి పథంలో పయనించాలని ఆయన ఆకాంక్షించారు. పాడి పంట, విద్య, వైద్యం, అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు నడవాలని ఈ విషయాల్లో ప్రజలకు సత్వరం పాలకులు న్యాయం చేయాలని ఆ భగవంతుడుని కోరుకుంటున్నానన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 31 ప్రభాతవార్త



2023 సంవత్సరంలో వచ్చినటువంటి కష్టాలు 2024లో రాకుండా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని జనసేన నాయకుడు గురాన అయ్యలు ఆకాంక్షించారు. గడచిన సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. ఈ సంవత్సర కాలంలో జనసేనికులు వీరనారీలో మంచి దృక్పథంతో పని చేసి తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల అధికారులు

పాచిపెంట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మండల ప్రజానీకానికి, ప్రభుత్వ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు పాచిపెంట మండల తహాశీల్దార్ ఎ.రాజశేఖర్, ఎంపిడివో పి.లక్ష్మీకాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో రాజశేఖర్, ఎంపిడివో పి.లక్ష్మీకాంత్ మాట్లాడుతూ 2023వ సంత్సరానికి స్వస్తి చెబుతూ 2024వ కొత్త సంత్సరానికి స్వాగతం పలుకుతూ మండలంలో ప్రజలు మండల అధికారులు ఉద్యోగులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. మండలంలో ప్రజలకు ఎటువంటి సమస్యలు ఏర్పడిన నిర్భయంగా తహాశీల్దార్ కార్యాలయానికి ఎంపిడివో కార్యాలయానికి తెలియజేయవచ్చునని తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

పార్వతీపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



జిల్లా ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలతో జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 నూతన సంత్సరంలో జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో మరింత ముందుకు సాగుటకు దోహదం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ చక్కని ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి సాధించాలని రక్తహీనత నివారణ వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రజాప్రతినిదులు, అధికారులు, సిబ్బంది అందరూ సహకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## వినూత్న రీతిలో అంగన్వాడీల నిరసన

కురుపాం, డిసెంబర్ 30 ప్రభాతవార్త



కురుపాం ఐసిడిఎస్ పరిధిలో అంగన్వాడీలు కురుపాం కేంద్రంలో చేస్తున్న నిరహారదీక్ష 20వ రోజుకు చేరింది. ఆదివారం కురుపాంలో అంగన్వాడీలు వినూత్న రీతిలో తమ నిరసన తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిరాహారదీక్ష శిబిరం వద్ద ఆటల పాటలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరెడ్డి సరోజ, సరళ, రమాదేశి, తదితర కురుపాం ప్రాజెక్టు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ డిమాండ్లపై సీఎం సానుకూలం :డిప్యూటీ సీఎం

సాలూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త



సాలూరు అంగన్వాడీఈ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె 20 రోజులకు చేరుకోవడంతో వివిధ రకాలుగా నిరసనలు తెలియజేస్తున్నారు. ఆదివారం ఉదయం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన సమ్మె శిబిరం వద్దకు డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర వెళ్ళి అంగన్వాడీ కార్యకర్తలను పరామర్శించారు. ముందుగా అంగన్వాడీ అక్కచెల్లెమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా అంగన్వాడీ సమస్యలు పరిష్కరించేవరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. నారాయణమ్మ, వరలక్ష్మి, శశికళ, తిరుపతమ్మ, పుష్ప, గౌరీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి పిల్లలకు అర్థమయ్యే విధంగా పాఠ్యంశాలు

గరుగుబిల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



జట్టు ట్రస్టు కార్యాలయంలో పూర్వ ప్రాథమిక విద్యార్థులకు అనువైన ప్రకృతి వ్యవసాయ పాటలు, కథలు రూపకల్పనకు గాను రచయితల వర్క్‌షాప్ సీనియర్ కన స్లెటెంట్ డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. బడి ఉంచి పొలంబడికి ప్రాజెక్టులో భాగంగా గత రెండు నెలలుగా రచయితలు రాసిన వివిధ పాటలు, గేయాలు కథలను ఆంగ్లంలోకి అనువదించారు చిన్న పిల్లలకు అనువుగా వారు పలికేందుకు సులువుగా ఉండేలా ఆంగ్ల బాషలోకి అనువాదం చేయడం ద్వారా దేశ వ్యాప్తంగా అందరికీ ప్రకృతి వ్యవసాయ ప్రాముఖ్యతు తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రచయితల అల్లువాడ కైలసరావు, రచయిత పక్కి రవీంద్ర, కన్సల్టెంట్ టి.శివాజి, అనువాదకులు పూజిత, నవజనీవన్‌జట్టు ట్రస్టు ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ వి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజుకు చేరుకున్న అంగన్వాడీ సమ్మె

గరుగుబిల్లి, డిసెంబర్ 31 ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 20 రోజుకు చేరుకున్న నేపథ్యంలో ఆదివారం అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లల తల్లిదండ్రులతో మంల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్లు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాఈ వర్కర్లు పల్ల కృష్ణవేణి, రౌతు పద్మావతి, మూడడ్ల స్వాతిలు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇరవై రోజులు కావస్తున్నా కనీసం అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం శోచనీయమన్నారు. ర్యాలీ అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ద్వారపురెడ్డి జగదీష్‌కు వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో

లక్కవరపుకోట, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఎల్.కోటలో విద్యార్థి మేలుకో భవిష్యత్ కాపాడుకో కరపత్రాలను మాజీ ఎమె మ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వ్యవస్థ పటిష్టం దిశగా టీడీపీ అడుగులు వేస్తుంటే, నిర్వీర్యం దిశగా వైకాపా వేస్తోందని మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. వైసిపి ప్రభుత్వం పరిపాలన తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి కంసమామగా మారి విద్యావ్యవస్థను నిరీ ర్వర్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు డెక్కా ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు కాకినాడ సాయికుమార్, గొర్రు సంజయ్‌నాయుడు, లక్కవరపుకోట మండల తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు సిమిసిరి కొండలరావు, ఎస్.కోట తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఖాసాపేట గ్రామ సర్పంచ్ కోళ్ళ భూపాల్‌నాయుడు, టి.ఎన్ఎస్ఎఫ్ సభ్యుడు విద్యార్థులు సాయి, సురేష్, శివ, మణికంఠ పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం వైసిపి ఎమ్మెల్యే టికెట్ ఒరియాలకు ఇవ్వాలి

### బరంపురం ఎంపి చంద్రశేఖర్

కవిటి,డిశంబరు31ప్రభాతవార్త



ఇచ్ఛాపురం వైసిపి ఎమ్మెల్యే టికెట్ ఒరియాలకు కేటాయించాలంటూ బరంపురం ఎంపి చంద్రశేఖర్ ముక్తకంఠంతో పిలుపునిచ్చారు.ఈమేరకు ఆదివారంనాడు మండలం వింధ్యగిరిలో ఒరియా మైనారిటీ సంఘం అద్వర్యంలో వేలాదిమంది వ్యక్తులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.జిల్లా మైనారిటీ సంఘం అధ్యక్షుడు సత్యంనారాయణపాడి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఎంపి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఒరియా బాష మాట్లాడే 80వేలమంది ఓటర్లు ఉన్నారని ఇటువంటి పరిస్థితుల్లో ఒరియాలకు వైసిపి ఎంఎల్ఎ సీటు కేటాయించాలని డిమాండ్ చేసారు.ఎంతో కాలంగా ఒరియా మైనారిటీ సంఘం అధ్యక్షులు సత్యంనారాయణ పాడి మైనారిటీలకోసం,ఒరియా మైనారిటీల విధ్యాభ్యాకోసం విశేష సేవలు అందిస్తున్నారని ఇటువంటి పరిస్థితుల్లో సత్యంనారాయణపాడికి ఎంఎల్ఎ టికెట్ కేటాయించాలంటూ డిమాండ్ చేసారు.ఒరియా మైనారిటీలకు సీటు ఇస్తే తమవంతుగా విశేష కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భముగా పలువురు ఒరియా మైనారిటీ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఒరియా బాష మాట్లాడుతూ వేలాదిమంది ప్రతినిధులు ఉన్నారని సీట్లు కేటాయించే సమయంలో మా పెద్దలను పరిగణలలోకి తీసుకొని వారి మనోభావాలను పరిగణలోకి తీసుకోవాలంటూ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమములో మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్‌లతోపాటు పలువురు ఒరియా మైనారిటీ ప్రతినిధులు,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం రద్దు చేయాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం రద్దు చేయాలని ఆటో యూనియన్, ట్యాక్సీ యూనియన్, మేజిక్ ఆటో యూనియన్ మరియు ప్రైవేటు బస్సు ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు సురంగిరాజా మైదానంలో సమావేశం ఏర్పాటు చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆరు గ్యారెంటీల పథకంలో భాగంగా మేనిఫెస్టోలో ఉచిత బస్సు ప్రయాణాన్ని చేర్చారని దీని వల్ల ఆటోలు, ప్రైవేటు బస్సులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణలో మహాలక్ష్మి పథకం పేరుతో చేపడుతున్న పథకం వల్ల ఇప్పటికే ఇబ్బందులు ఎదురౌతున్నాయని అన్నారు. ఎన్నికలకు ముందే రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకాన్ని అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలిసిందని అన్నారు. తప్పనిసరి పరిస్థితిలో మేనిఫెస్టో అనివార్యమైతే తమ జీవనోపాధికి గండి పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని చెప్పారు. ఉలాసి ఎర్రయ్యరెడ్డి, బడే మోహనరావు, గోపాల్‌రెడ్డి, రామారావు, నారాయణ యాదవ్, ఎల్.శంకర్, బాలయ్య, శాంతారావు, సంజీవ్‌సాహు, బోర చిన్నారెడ్డి, బి.మధు, ఎం.చంద్రయ్య, బడే సాయి, చంద్రశేఖర్, కట్టా సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీచ్ ప్రమాదంలో చికిత్స పొందుతున్న మరో విద్యార్థి మృతి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



రట్టి బీచ్‌లో గత నెల 26న గల్లంతై అపస్మారక స్థితికి చేరుకున్న విద్యార్థి మృతి చెందాడు. ముగ్గురు విద్యార్థులు గల్లంతు కాగా ఆశి జయరాం అక్కడికక్కడే మృతి చెందగా మరో విద్యార్థి గొల్లవీధికి చెందిన దక్కత చంద్రశేఖర్ (13) ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఇతను కూడా అపస్మారక స్థితికి చేరుకోవడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని తండ్రి దక్కత లింగరాజు ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి దమయంతి, ఇద్దరు అక్కలు ఉన్నారు. బీచ్ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందడంతో స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి. హరిపురం ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని అప్పగించనున్నారు.

## జాతీయస్థాయి పోటీ క్రీడాకారులకు ఆర్థిక వితరణ

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



ఈ నెల 3 నుంచి 9 వరకు న్యూఢిల్లీలో జరగనున్న జాతీయస్థాయి స్కూల్‌గేమ్ ఫెడరేషన్ స్విమ్మింగ్ పోటీల్లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన గోవింద్ బెహరా పాల్గొననున్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగపూర్ ఎన్‌ఆర్ఐ విభాగం కన్వీనర్ దక్కత జయప్రకాష్‌రెడ్డి క్రీడాకారునికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌పరపటి మంజులతరెడ్డి, పరపటి కోటిరెడ్డి, దక్కత శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల మౌనవ్రతం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



మున్సిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెలో భాగంగా 6వ రోజు మౌనవ్రతం పాటించారు. గాంధీ పార్కు వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో సిఐటియు ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని మౌన ప్రదర్శన చేపట్టారు. ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని సమాన వేతనాలు చెల్లించాలని, అలవెన్స్‌లు అందజేయాలని, డ్రైవర్లకు 18500 రూపాయల జీతం ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యూటీ పెన్షన్లు ఇవ్వాలని, సరెండర్ లీవ్‌లు ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



## అంగన్వాడీ కార్యకర్తల నిరసన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త

అంగన్వాడీలు బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో 10వ రోజు నిరసన తెలియజేశారు. ముందుగా కోలాటం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మోకాళ్లపై నిల్చుని చేతులెత్తి ప్రార్థించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## జనసేన పార్టీలో ఈదుపురం వైసీపీ నాయకులు చేరిక

ఇచ్ఛాపురం, డిసెంబర్ 31 ప్రభాతవార్త



జనసేన పార్టీలో ఈదుపురం బెహరా సొసైటీ మాజీ అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీ బెహరా తదితరులు జనసేనపార్టీలో చేరారు. ఈదుపురంలో జనసేన నాయకురాలు బాసి భారతిరెడ్డి, సంజయ్ రౌళో, చిట్టు బెహరా, తదితరుల సమక్షంలో జనసేన స్థూపం మరియు జెండాను ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు దాసరి రాజు ఆవిష్కరించారు. జనసేన తెలుగుదేశం పొత్తులో భాగంగా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఉమ్మడి అభ్యర్థిగా ముఖ్యమంత్రిని ఎవరిని నిర్ణయించినప్పటికి సమిష్టిగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, నాగుల హరిబెహరా, దుర్గాశి నీలవేణి, దొక్కరి ఈశ్వరరావు, దూగాన దివాకర్, రోకళ్ల భాస్కర్, కలియా గౌడో అంగ సురేష్, ధనుంజయ్, మన్మధ, బడే రాజు, సతీష్, క్రాంతి, ప్రేమ్, జోగారావు, కృష్ణ, రాజశెట్టి, హేమంత్, నాగరాజు, రఘు, నవీన్, రుక్మంగధర్, సురేష్, చలపతి, భాస్కర్, నవీన్, ఖగేష్, రమేష్, నర్సింహా, కేశవరావు, శ్రీను, బైరాగి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీటీసీ

**సంతబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ టెక్కలి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలకు ముఖ్యంగా సంతబొమ్మాళి మండలం ప్రజలకు జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అడుగు పెడుతున్న మిత్రులకు, శ్రేయోభిలాషులకు, వైసీపీ పార్టీ పెద్దలకు, నాయకులు, కార్యకర్తలకు అంతా మంచి జరగాలని మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వసంతరెడ్డి చెప్పారు.

## ఆక్వా సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి: వేంపాడ ఏడి ప్రసాద్ నాయక్

**సంతబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



ఆక్వా కల్చర్ సాగులో యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని వేంపాడ ఏడి ప్రసాద్ నాయక్ అన్నారు. మండలంలోని ఆకాశలక్కవరం గ్రామంలో ఎఎంసి చైర్మన్ సుగ్గు పుణ్యావతి ఆధ్వర్యంలో ఆక్వా కల్చర్ మంచి యాజమాన్య యాజమాన్య పద్ధతులు మరియు విభిన్న జాతుల పెంపకం మీద ఆదివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఆక్వా రైతులు పంట పండించే దాని కోసం మంచినీటి యాజమాన్య పద్ధతులు, మెరుగైన పద్ధతులతో అతి తక్కువ పెట్టుబడి పెడుతూ మంచి పంటలకు రసాయనాలు ఎలా ఉపయోగించాలో తగు జాగ్రత్తలు గూర్చి వివరించారు. మన దగ్గరలో ఉన్న ఆక్వా టెస్టింగ్ సెంటర్స్‌లో వారానికి ఒకసారి అయినా టెస్ట్‌లు చేయిస్తూ సరైన పద్ధతులు ఉపయోగిస్తుంటే మంచి పంటలు పండించవచ్చు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాస్కా చీఫ్ సెక్రటరీ బాలాజీ, టెక్కలి ఎఫ్‌డిఓ ధర్మరాజుపాత్రో, నాస్కా ఎంపీడి ఫీల్డ్ మేనేజర్ సునీల్ హాజరై రైతులకు ముఖ్యమైన సలహాలు, సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రాభివృద్ధి టీడీపీకే సాధ్యం: టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన

**ఆమదాలవలస, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



రాష్ట్రాభివృద్ధి టీడీపీకే సాధ్యమని టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కోసం లేనిపోని హామీలిచ్చి అధికారం చేపట్టాక 85 శాతం అమలు చేయకుండా పబ్బం గడిపేశారన్నారు. పాదయాత్రలో గాని, ఎన్నికల సమయంలో గాని వివిధ సందర్భాల్లో ఆయన ప్రజలకు ఇచ్చిన మొత్తం హామీలు 730 ఉన్నాయన్నారు. అధికారంలోకి వచ్చాన నెరవేర్చింది కేవలం 119 మాత్రమే అన్నారు. అధికారం చేపట్టిన ఈ నాలుగేళ్ల 8 నెలల్లో జగన్ ఎన్ని హామీలు నెరవేర్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నుంచి ఆమదాలవలస రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ఆ రోడ్డులో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని దుయ్యబట్టారు. స్పీకర్, మంత్రులు ఉండి కూడా జిల్లాకు ప్రయోజనం శూన్యమని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని గ్రహించి ఆ పార్టీ ఎమ్మెల్యే పార్టీకి రాజీనామా చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి స్పీకర్ ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి స్పీకర్ ఏమి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి ఇంటి ముఖం పట్టడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల ఢిల్లేశ్వరరావు, అంబళ్ల రాంబాబు, బొడ్డేపల్లి గౌరీపతి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది

**కొత్తూరు, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



అంగన్వాడీ కార్యకర్తల ఆయాల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కె.లక్ష్మీ, జలజాక్షి, హేమలత, ధనలక్ష్మి, మధుబాల, రజనీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన కొత్తూరులో గత కొద్ది రోజులుగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మె 20వ రోజుకు చేరింది. ఈ మేరకు ఆందోళన కార్యక్రమంలో వారంతా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అలసత్వం వహిస్తుందని 20 రోజులుగా వివిధ రూపాల్లో అంగన్వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతున్నా నేటికి మా సమస్యలు పరిష్కారం చేయకపోవడం అన్యాయమని వీరంతా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీ కార్యకర్తల ఆయాల వేతనాలు పెంపుదల గ్రాడ్యూటీ సమస్యలను పరిష్కరించాలని లేకుంటే జనవరి 3 న జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో లక్ష్మీపద్మ భార్గవి, అరుణ, మధురవేణి, సుధీష్ణ, ఉత్తర నిర్మల, విజయ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే అమృత్ భారత్ రైలు : ఎంపీ రామ్మోహన్‌నాయుడు

**ఆమదాలవలస, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



పేదల కోసమే కేంద్ర ప్రభుత్వం అమృత్‌భారత్ రైలును ప్రారంభించిందని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆదివారం శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో శనివారం అయోధ్యలో వచ్చువల్ విధానంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన మాల్డా టౌన్-బెంగుళూర్ మధ్య నూతనంగా ఏర్పాటు చేసిన అమృత్‌భారత్ రైలును ఆదివారం ఉదయం ఎంపీ రామ్మోహన్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం నెంబర్ 3లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అమృత్ భారత్ రైలు మన శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో నిలిచి వెళ్లడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ రైలులో 12 స్లీపర్ క్లాసులు, 8 జనరల్ బోగీలు ఉంటాయని ఇందులో ఏసీ కోర్సులు ఉండవని ఇది సామాన్య మధ్యతరగతి ప్రజల కోసం ఏర్పాటు చేసిన రైలు అని అన్నారు. జిల్లాకు చెందిన వలస కూలీలకు ఈ రైలు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ అభివృద్ధికి ఊసవానిపేట రైల్వేగేటు వద్ద రైల్ కం ఓవర్‌బ్రిడ్జి నిర్మాణానికి రైల్వే అధికారులు సహకరించాలని కోరారు. 25 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ స్టేషన్ నిర్మాణం తొందరలోనే జరగనున్నదని ఈ అభివృద్ధి పనులతో స్టేషన్ రూపురేఖలు మారిపోనున్నాయని అన్నారు. అనంతరం స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ అమృత్ భారత్ రైలులో స్లీపర్ క్లాసులతో పాటు ఏసీ బోగీలను కూడా ఏర్పాటు చేస్తే బాగుండేదని అన్నారు. స్టేషన్ ప్లాట్‌ఫామ్ పైన పైకప్పు పూర్తిగా వేయాలని అలాగే తాగునీరు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ విప్ కూన రవికుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు భిర్లంగి ఉమామహేశ్వరరావు, ఎడిఆర్ఎం ఏకె గుప్తా, రైల్వేస్టేషన్ మేనేజర్ మొదలవలస రవి తదితరులు పాల్గొన్నారు.

## 108లో ఆడపిల్ల జననం

**బూర్జ, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



బూర్జ మండలం గోపిదేవిపేట గ్రామానికి చెందిన సవర సావిత్రి అనే గర్భిణీ ఆదివారం ఉదయం 5 గంటలకు 108 వాహనంలో డెలివరీ అయ్యింది. అటవీ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్న గోపిదేవిపేట గ్రామం నుంచి 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికం కావడంతో సమయం సరిపోక ఈఎంపీ కె.శ్రీను చాకచక్యంగా వాహనంలోనే డెలివరీ నిర్వహించారు. సావిత్రి అనే గిరిజన మహిళ ఆడపిల్లకు జన్మనిచ్చినట్లు పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కోసం పాలకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జాయిన్ చేసినట్లు ఆశా కార్యకర్త ఎస్.లక్ష్మి, పైలెట్ మల్లేశ్వరరావు తెలిపారు.



## అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద హారేరామ సంకీర్తన

**సంతకవిటి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

సంతకవిటి మండలంలోని శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయం వద్ద ఏడు రోజుల పాటు హారేరామ సంకీర్తన సప్తస్రం జరిగింది. ఆ భజన ఆదివారంతో పూర్తి కావడంతో ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ స్వామి సరస్వతి స్వామి కుంజుమేజు రామ్మోహన్‌రావు గీతా ప్రచారకులు సీతారాం స్వామి, శ్రీను రావడం జరిగింది. భక్తులకు కొన్ని ప్రవచనాలు చెప్పడం జరిగింది. మహా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భక్తులు యావన్మంది వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.



## సరదాగా సందడి చేసిన 1997 టెన్త్ బ్యాచ్

**వీరఘట్టం, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ఒకే చోట చదువుకుని నేడు వివిధ ప్రాంతాల్లో నివశిస్తూ రకరకాల వృత్తుల్లో జీవనం సాగిస్తూ నేడు ఒకే చోట కలుసుకుని కేరింతలు కొడుతూ, ఉల్లాసంగా గడిపి, తమ తమ తీపి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు 1997 బ్యాచ్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు. ఆదివారం మండలంలోని చిట్టపుడివలస తోటలో కలుసుకుని మధుర జ్ఞాపకాలతో సందడి చేశారు. వీరంతా 1997 సంవత్సరంలో వీరఘట్టం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుకుని నేడు వారంతా తమ పదవులను, తమ జీవన విధానాన్ని మర్చిపోయి తామంతా ఒకటేనంటూ మురిసిపోతూ ఒకరినొకరు హత్తుకుంటూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇలా పది కాలాల పాటు కలిసిమెలిసి ఉండాంటూ వారు చేతుల్లో చేయి వేసుకుని వారి స్నేహాన్ని మరింత బలపర్చుకున్నారు. మాచర్ల అనిల్‌బాబు, వారాడ ప్రవీణ్‌కుమార్, తూముల మధుసూదనరావు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆనాడు టెన్త్ చదువుకున్న వారంతా హాజరై మధురాతి మధురమైన జ్ఞాపకాలను ఒకరికొకరు నెమరు వేసుకుంటూ వారంతా ఆనందాన్ని పంచుకున్నారు.

## ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్సీ, విప్ పాలవలస విక్రాంత్

**వీరఘట్టం, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాలవలస విక్రాంత్ అన్నారు. ఆదివారం తన నివాసంలో మండలంలోని నడిమికెల్ల గ్రామానికి చెందిన గులిపిల్లి పుష్పకు 14వేల రూపాయల చెక్కును అందించిన సందర్భంగా మాట్లాడారు. ఈమె ఇటీవల అనారోగ్యానికి గురైన కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం ఈ మొత్తాన్ని అందించడం జరిగిందని ఆయన అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్‌గా వచ్చిన మొత్తాన్ని ఆమె నడవలేని స్థితిలో వుంటే శ్రీకాంత్ ఆటో వద్దకే స్వయంగా వెళ్లి ఆమెకు సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఆపదలో ఉన్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఆదుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నడిమికెల్ల సర్పంచ్ దోకల సుజాత శ్రీనివాసరావు, సీనియర్ వైకాపా నాయకులు పాలవలస దవళేశ్వరరావు తదితర నాయకులు ఉన్నారు.



## ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ పర్యటన

**మెళియాపుట్టి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

మండలంలో ఏకలవ్య స్కూల్ పనులు పరిశీలనకు ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ ఎంఈఓ దేవేందరరావు పర్యటించారు. పనులు గురించి సైట్ ఇంజనీర్ కృష్ణారావుకు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పనులు పూర్తి చేయాలని సూచిస్తూ ఈ కార్యక్రమంలో ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ ఎంఈఓ దేవేందరరావు, స్కూల్ చైర్మన్ మోహన్ మరియు ఏకలవ్య స్కూల్ సైట్ ఇంజనీర్ కృష్ణారావు పాల్గొన్నారు.

## 5న ఎమ్మెల్యే జోగులు చేతుల మీదుగా పింఛన్లు అందజేత



**రేగిడి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**

ఈ నెల 5వ తేదీన స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు చేతుల మీదుగా ప్రభుత్వం 3వేల రూపాయలకు పెంచిన పింఛన్లు అందజేయడం జరుగుతుందని స్థానిక ఎంపీడీఓ శ్యామలకుమారి తెలిపారు. ఈ మేరకు ఎంపీడీఓ శ్యామలాకుమారి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలోని 39 గ్రామ పంచాయతీలో గల 51 రెవెన్యూ గ్రామాలతో పాటు మరో 16 అనుసంద గ్రామాల్లో గత నెల వరకు 11021 మంది పింఛను లబ్ధిదారులకి 2750 రూపాయలు ప్రభుత్వం ఇచ్చిన పింఛను అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ నెల 5వ తేదీన ప్రభుత్వం 250 రూపాయలు పెంచుతూ 3వేలు చొప్పున గత నెల వరకు పింఛను పొందిన లబ్ధిదారులతో పాటు ధరఖాస్తు చేసుకున్న మిగతా లబ్ధిదారులకు కూడా ఈ నెల 5వ తేదీన ప్రభుత్వం 250 రూపాయలు పెంచుతూ 3వేల రూపాయలు నూతన పింఛను ఎమ్మెల్యే కంబాల జోగులు చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సనాతన ధర్మాన్ని పరిరక్షించుకోవాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



ప్రతిఒక్కరు సనాతన ధర్మానికి మూల కేంద్రమైన భారతదేశంలో వికృతపు పోకడలను నిలువరిస్తూ సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని పొందూరుకు చెందిన గీతానందస్వామి ఇస్కాన్ కూర్మ గ్రామానికి చెందిన త్రిబంగ నంద దాసులు అన్నారు. ఆదివారం మండలంలోని చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు శ్రీరామ మందిరంలో ప్రముఖ ప్రవచనకారులు సనపల కరుణకుమార్ ఆధ్వర్యంలో జరిగిన సత్సంగ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హిందూ ధర్మంపై ప్రవచనాలను అందించేలా ప్రపంచానికి అంతా మార్గసూచనలు ఇచ్చిన ధర్మం హిందూ ధర్మం అన్నారు. అలాగే భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రవచనాలు తెలిపారు. అంతకు ముందు కోటబొమ్మాళి ఆర్య సమాజం వారిచే గాయత్రి మహాయజ్ఞం నిర్వహించారు. సనపల రమణమ్మ కరుణకుమార్ దంపతుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. దంపతులిరువురికి ఘనంగా సన్మానించారు.

## వైసీపీ పాలనకు రోజులు దగ్గరపడ్డాయి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 31 ప్రభాతవార్త**



రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనకు రోజులు దగ్గరపడ్డాయని అంగన్వాడీ వర్కర్లు, సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి దుంపల సుదర్శనం అన్నారు. ఆదివారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు కోటబొమ్మాళి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన అంగన్వాడీలు 19వ రోజు ఆటపాటలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని ఆమె కోరారు. మా యొక్క సమస్యలు పరిష్కరించకపోయి అధికారుల చేత బెదిరింపులకు పాల్పడడం సరి కాదన్నారు.










01-01Pg10exHMNWJQEOo/p:Layout 1 1/1/02 5:46 AM Page 1



## కొత్త యేడాదిలో ఫుల్‌జోష్‌తో టీమిండియా!

**ముంబయి:** మిశ్రమఫలితాలనుమూటగట్టుకున్న టీమిండియా కొత్తసంవత్సరంలో పూర్తి బిజీ షెడ్యూలుతోముందుకు పోతోంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉన్న టీమిండియా అక్కడే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకుంటుంద.ఇ మూడునుంచి రెండోటెస్ట్‌తో ఈ ఏడాది ఆటను ప్రారంబిస్తుంది. తర్వాత ఆఫ్ఘనిస్థాన్‌తో సొంతగడ్డపై మూడు టి20ల సిరీస్ ఆడనుంది. తర్వాత డబ్ల్యుటిసిలో భాగంగా ఇంగ్లండ్‌తో సొంతగడ్డపై టెస్ట్‌సిరీస్ ఆడుతుంది. ఆ తర్వాత రెండునెలలపాటు ఐపిఎల్ జరుగుతుండగా క్యాష్‌రిచ్‌లీగ్‌ముగిసిన వెంటనే టి20 ప్రపంచకప్ మొదలవుతుంది. మెగా టోర్నీ అనంతరం శ్రీలంకపరనయటనకు టీమిండియా వెళ్లి అక్కడ మూడు వన్డేలు మూడు టి20లు ఆడుతుంది. తర్వాత డబ్ల్యుటిసిలోభాగంగా బంగ్లాదేశ్‌తో సొంతగడ్డపై రెండుటెస్ట్‌లసిరీస్ న్యూజిలాండ్‌తోమూడు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. కొత్త ఏడాదిచివరిలో ఆసీస్‌పర్యటనకువెళ్లనుంది.అక్కడ ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో తలపడనుంది. మొత్తంగాచూస్తే టీమిండియా కొత్త ఏడాదిలో తన సిరీస్‌తో పూర్తిగా బిజీ అవుతుంది.




## పేసర్ శార్దూల్‌కు గాయాలు

### రెండో టెస్టుకు డౌటే...!

**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతో రెండో టెస్టుకుముందు టీమిండియాకు షాక్ తగిలింది. పేసర్ శార్దూల్‌ఠాకూర్ గాయపడ్డాడు. రెండో టెస్టు సన్నద్ధత కోసం టీమిండియా తీవ్రంగా నెట్స్‌లో సాధనచేస్తోంది. ఈక్రమంలో నెట్స్‌లో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేస్తుండగా శార్దూల్‌ఠాకూర్ ఎడమ భుజానికి బంతి బలంగా తాకింది దీనితో శార్దూల్‌ఠాకూర్ అసౌకర్యానికి గురయ్యాడు.

తర్వాత బౌలింగ్‌కూడా చేయలేదు. చేతికి పట్టీకట్టుకుని కనిపించాడు. దీనితో ఆతడు రెండో టెస్టులో ఆడటం సందేహంగానే ఉంది. తొలిటెస్ట్‌లో 24పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. బౌలింగ్‌లోమాత్రం తేలిపోయాడు. 19 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లోనూ విఫలం అయ్యాడు. కేవలం రెండు పరుగులు మాత్రమేచేసి ఔట్ అయ్యాడు.



## దక్షిణాఫ్రికా బోర్డుపై నెటిజన్ల ఫైర్!

**కేప్‌టౌన్:** టీమిండియాను తొలి టెస్టులోమూడురోజుల్లోనే ఓడించిన సఫారీ తమను ఓడించడం అంత సులువేమీ కాదని సంకేతాలిచినచంది. సెంచూరియన్‌వేదికగాజరిగిన టెస్టులో 32 పరుగులతేడాతో భారత్ ఓటమి చవిచూసింది. అయితే తర్వాత దక్షిణాఫ్రికా క్రికెట్‌బోర్డు నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. దేశగౌరవం కంటే డబ్బుగురించి నీచమైన నిర్ణయాలు తీసుకున్నారంటూ దక్షిణాఫ్రికాబోర్డుపై నిప్పులు చెరుగుతున్నారు. నూజిలాండ్‌పరనయటనకు సెలక్టర్లు సఫారీ జట్టునుప్రకటించారు. ఫిబ్రవరి నాలుగునుంచి కివీస్‌తో రెండు టెస్టులసిరీస్ అడుతుంది. అయితే ఎంపికచేసిన 14 మంది జట్టులోస గానికిపైగా అన్‌క్యాప్డ్‌ప్లేయర్లే ఉన్నారు. కెప్టెన్‌గా ఉన్న నీల్‌బ్రాండ్‌కూడా అరంగేట్రంచేయని ఆటగాడే కావడం గమనార్హం. సెలక్టర్లు ఈనిర్ణయం తీసుకోడానికికారణం సౌతాఫ్రికా 20 లీగ్. ఈ లీగ్ జనవరి 10నుంచి ఫిబ్రవరి 10వరకూ జరుగుతుంది. ఈ లీగ్‌లోప్రధానప్లేయర్లను ఆడించాలనే లక్ష్యంతోకీవిస్‌కు జూనియర్లను పంపనున్నది. ఆర్థికంగా కష్టాల్లో ఉన్న దక్షిణానరఫికా క్రికెట్ బోర్డుకుఎ స్‌ఎ టి20 లీగ్‌భరోసా ఇచినచంది. 2023లో జరిగిన తొలిసీజన్‌లో లాభాలు తెచ్చిపెట్టింది. దీనికితోడు ఎస్‌ఎ20కి సఫారీక్రికెట్‌బోర్డుకుమధ్య ఆటగాళ్లు తప్పక ఉండాలన్న ఒప్పందం ఉంది. అందువల్లనే ఇపుడు కివీస్ గడ్డపైకి యూత్‌ను పంపిస్తోంది. కాసులకోసం సఫారీక్రికెట్‌బోర్డు కక్కుర్తిపడుతోందంటూ ఇపుడు బోర్డుపై విమర్శలు గుప్పిస్తున్నారు.






## సన్‌రైజర్స్‌కు ముగ్గురు కెప్టెన్సీ చేసిన క్రికెటర్లు!

**చెన్నై:** ఐపిఎల్ మినీవేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. జట్టుసిఇఒ కావ్యమారన్ వేలంలో మంచి నిర్ణయాలు తీసుకున్నారని కొందరు ప్రశంసిస్తే విదేశీప్లేయర్లపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టారని కొందరు విమర్శిస్తున్నారు.అయితే కావ్య నిర్ణయాలు గొప్పవని చెప్పడానికి కొంత స్పష్టత కూడా ఉంది. టి20 జట్టుకు కెప్టెన్‌గా ఉన్న శ్రీలంక క్రికెటర్ హసరంగను అక్కడిబోర్డు నియమించుకుంది. ఇటీవలి వేలంలో హసరంగను ఎస్సార్‌హెచ్ 1.50 కోట్లకే కొనుగోలుచేసింది. ఈ స్టార్ స్పిన్నర్‌కు వేలంలో భారీ డిమాండ్ ఉంటుందని అందరూ అంచనావేసారు. కానీ ఆరెంజ్ ఆర్మీ తక్కువధరకే సొంతంచేసుకుంది. శ్రీలంకలో హసరంగ కెప్టెన్‌గా ఎంపికకావడంతోసన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్టులోకెప్టెన్సీ అనుభవం ఉన్న ప్లేయర్లసంఖ్య మూడుకు చేరింది. ఎస్‌ఆర్‌హెచ్ కెప్టెన్ మార్క్‌రమ్‌తోపాటు ప్యాట్‌కమిన్స్, హసరంగలున్నారు. ఇక వేలంలో కమిన్స్‌కోసం హైదరాబాద్ రూ.20.50 కోట్లుచెల్లించిన సంగతి తెలిసిందే. అంతభారీ ధరతో కొనుగోలుచేయడం ఆయన్ను కెప్టెన్‌చేయడానికేనని అందరూ భావించారు. ఇక ట్రావిస్‌హెడ్‌ను 6.80 కోట్లు, జైదేవ్ ఉనద్కత్ రూ.1.60 కోట్లు, హసరంగ 1.50 కోట్లు, జాతవేద్ సుబ్రహ్మణ్యన్ రూ.20 లక్షలు, ఆకాశ్‌సింగ్‌లను 20 లక్షలకు కొనుగోలుచేసింది.

## మెస్సీని వెనక్కి నెట్టేసిన కోహ్లీ!



**న్యూఢిల్లీ:** క్రికెట్ కింగ్ విరాట్‌కోహ్లీ ప్రతిష్టాత్మక ఫ్యూబి టీ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్ 2023 అవార్డు సాధించాడు. ఫ్యూబిటీ అనేదిప్రపంచంలోని అతిపెద్ద ఇన్‌స్టాగ్రామ్‌పేజీల్లో ఒకటి. 35 మిలియన్లమంది ఫాలోవర్లు ఉంటారు. ఈ అవార్డుకోసం హోరాహోరీగా సాగినపోరులో కోహ్లీ ఫుట్‌బాల్ లెజెండ్ లియోనల్‌మెస్సీని 78.22శాతం ఓటర్లతో ఓడించాడు. మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉన్నప్పటికీ కోహ్లీ క్రేజ్‌ముందు ఆతడు నిలబడలేకపోయాడు. ప్రపంచం మొత్తంమెస్సీ మేనియా ఉనప్పటికీ క్రికెట్ అభిమానులు ఏకపక్షంగా కోహ్లీకి ఓట్లువేసి గెలిపించారు. ఈ అవార్డుకోసం కోహ్లీ మెస్సీతోపాటు నోవాక్ జకోవిచ్, పాట్‌కమిన్స్, లెబ్రాన్‌జేమ్స్, ఎర్లింగ్ హాలాండ్, క్రిస్టియానో రొనాల్డో, మాక్స్ వెర్స్టాపెన్, మైఖేల్ జోర్డాన్ తదితరులు పోటీపడ్డారు. 2023లో వివిధక్రీడల్లో మంచి ప్రతిభ చూపించిన ఆటగాళ్లమధ్య పోటీని నిర్వహించగా ఫైనల్‌రౌండ్‌లోకోహ్లీ, మెస్సీమధ్యనే పోరునడిచింది. కోహ్లీ ఏడాది పొడవునా పరుగులతో ర్యాలీతీసి ప్రపంచరికార్డులు బ్రేక్‌చేస్తేమెస్సీ ఏడాదిపొడవునా గోల్స్ వర్షం కురిపించడంతోపాటు తన జట్టుకు పలు అపురూపమైన విజయాలు తెచ్చాడు.

## శక్తిమంతమైన ఐపిఎల్ టీమ్‌గా సీఎస్కే!

**చెన్నై:** ఐపిఎల్ మినీ వేలం తర్వాత చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టు మరింత శక్తివంతగా మారుతోంది. టీమ్ బలహీనతలపై ఫోకస్‌పెట్టి ఎలాంటి పొరపాట్లు లేకుండా తమకు కావాల్సిన ఆటగాళ్లను మాత్రమే కొనుగోలుచేసింది. 31.40 కోట్ల మనీపర్స్‌తో వేలానికి వచ్చిన సిఎస్కే ఎంతమాత్రం దబారాచేయకుండాప్రతి పైసా జట్టుమేలుకోసమే ఖర్చుచేసింది. కివీస్ స్టార్ బ్యాటర్లు రచన్‌రవీంద్రకు 1.8 కోట్లు, డారిల్‌మిచెల్‌కు 14 కోట్లుతోపాటు యువకెరటం సమీర్ రిజ్వీని 8.40 కోట్లభారీ ధరకు కొనుగోలుచేసింది. అంబటిరాయుడు, బెన్‌స్టోక్స్‌లేని లోటును భర్తీచేసింది. సురేశ్‌రైనా తరహాలో ఆడే సమీర్ రిజ్వీపై సిఎస్కే కోట్లు కుమ్మరించింది. పేస్ ఆల్‌రౌండర్‌ను నాలుగుకోట్లకే తిరిగిజట్టులోకి తీసుకుంది. ఓవర్సీస్‌పేసర్‌గా బంగ్లా బౌలర్




ముస్తాఫిజుర్‌రెహ్మాన్‌ను చెన్నై కొనుగోలుచేసింది. రెండుకోట్లకే సొంతంచేసుకుంది. యువవికెట్‌కీపర్ అవనీష్ అరవెల్లిని 20 లక్షల కనీసధరకు కొనుగోలుచేసింది. సిఎస్కే ఈసారి చాలా బలంగా తయారయిందనడానికి ఈకూర్పు ఒక ఉదాహరణ. ఓపెనర్లుగా రుతురాజ్, డెవాన్‌కాన్వేలువస్తే ఫస్ట్‌డౌన్‌లో డారిల్‌మిచెల్‌రచిన్‌రవీంద్రలో ఒకరు వస్తారు. నాలుగోస్థానంలో అజింక్యా రహానె, ఐదోస్థానంలో శివమ్ దూబె బ్యాటింగ్‌చేసానతరు. స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవీంద్రజడేజా వికెట్‌కీపర్‌గా దోనీ బరిలోకి వస్తాడు.పేసర్లుగా మిచెల్ సాంట్నర్, దీపక్‌చాహర్, శార్దూల్‌ఠాకూర్, ముస్తాఫిజుర్‌రెహ్మాన్‌లు ఉంటారు.

# కొత్త యేడాదిలో అంతుచిక్కని రూపాయి !

**ముంబై, డిసెంబరు 31:** ఇండియన్ రూపాయి సుమారు పదేళ్లపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రజలను, పాలకులను ఇబ్బందులకు గురిచేస్తూ వచ్చింది. గ్లోబల్, దేశీయ పరిస్థితులు 2013లో రూపాయి పతనానికి దారితీశాయి. నాటి నుంచి ఇంచుమించు స్థిరంగా కొనసాగిన భారత కరెన్సీ,



ఈ సారి అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా తీవ్ర ఆటుపోట్లకు గురైంది. 2021 నుంచి దాదాపు 12శాతం నష్టపోయింది. అయితే 2023లో దాదాపు కన్సాలిడేషన్‌లో ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో భారత రూపాయి కొంతకాలంగా పతనమవుతూ వచ్చింది. డాలరు బలపడడం, ముడిచమురు ధరలు విపరీతంగా పెరగడం, విదేశీ పెట్టుబడులు వెనక్కి తరలిపోవడమే ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు విశ్లేషిస్తున్నారు. యుఎస్ ఫెడరల్ రిజర్వ్ 2023 లో వడ్డీరేట్లను మొదట్లో కొంతమేర పెంచినా తదుపరి వడ్డీరేట్లను తగ్గించే అవకాశం ఉందని సానుకూలంగా స్పందించింది. భారత దిగుమతుల్లో అత్యధికం ముడిచమురే కావడంతో, పెరిగిన ధరల కారణంగా వాణిజ్యలోటు ఏర్పడింది. ఇన్వెస్టర్లు ఈక్విటీ, రుణాల రూపంలో ఉన్న విదేశీ ప్రైవేట్ పెట్టుబడులను డాలర్లలోకి మార్చుకోవడంతో రూపాయి విలువ పడిపోయింది. దాంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. నవంబరు చివరి నుంచి డిసెంబర్ నెలలో మార్కెట్లు జీవితకాల గరిష్టాల్లోకి చేరుకోవడంతో తిరిగి ఎఫ్‌ఐఐలు మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతున్నారు. ఫలితంగా నెల రోజుల నుంచి రూపాయి కన్సాలిడేషన్‌లో ఉంది. రూపాయి పతనానికి ఈ యేడాదిలో కొంత విరామం లభిస్తుందన్నది ఆర్థిక నిపుణుల అంచనా. గతంలో మనకరెన్సీ పతనానికి దారితీసిన పరిస్థితుల తీవ్రత 2024లో అంతగా ఉండకపోవచ్చు. భారత్ తన చమురు అవసరాలకు సుమారు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడుతోంది. నిజానికి ముడిచమురు వినియోగం దేశ ఆర్థికప్రగతికి చిహ్నం. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు ఇటీవల తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. మన చమురుదిగుమతులు దేశ మొత్తం దిగుమతుల్లో 30 శాతం వరకు ఉన్నాయి. భారత కరెంటు ఖాతాలో సింహభాగం సాఫ్ట్‌వేర్ ఎగుమతులు, ప్రైవేట్ బదలాయింపులదే. భవిష్యత్తులో ఈ రెండింటి వాటా ఇంకా పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. దిగివస్తున్న ముడిచమురు ధరలతో వస్తువాణిజ్య లోటు తగ్గుముఖం పట్టడం, సాఫ్ట్‌వేర్, ప్రైవేట్ బదలాయింపులు పెరగడం, కరెంటు ఖాతా లోటును కొంతవరకు పరిష్కరించగలుగుతాయి. కొత్త యేడాదిలో ముఖ్యంగా ముడిచమురు వాణిజ్యలోటు తగ్గడం, కరెంటు ఖాతా లోటు సన్నగిల్లడం, విదేశీ పెట్టుబడుల రాక వంటి బలమైన ఆర్థిక పరిస్థితులు రూపాయిని బలోపేతం చేస్తాయని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న మాంద్యం పరిస్థితులతో కొన్ని దేశాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ యేడాదిలో మాంద్యం మరింత తీవ్రంగా మారవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2023లో ప్రపంచ వృద్ధిరేటు 3శాతం. 2024లో ఇది 2.9 శాతానికి పడిపోతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) గతంలో వెల్లడించింది. ఈ లోగా డాలరు సాధారణంగానే బలపడుతుంది. 2001 మాంద్యం సమయంలో డాలరు సూచి ఆ యేడాది జనవరిలో 108గా ఉండగా, జులై నాటికి 121కు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. అలాగే 2008-09 మాంద్యం కాలంలో డాలరు సూచి 71 నుంచి 89కు ఎగబాకి ఆ తర్వాత కిందికి వచ్చింది.

## విదేశీ ప్రయాణాలకు క్రెడిట్ కార్డులే బెటర్!

**ముంబై, డిసెంబరు 31:** తరచుగా విదేశాలకు వెళ్లే వ్యక్తుల అధిక ఖర్చును తగ్గించడానికి డెబిట్ కార్డు లేదా క్రెడిట్ కార్డును ఉపయోగించాలా అని అనుమానపడతారు. అధికంగా ఖర్చు చేయకుండా ఉండేందుకు డెబిట్‌కార్డుని ఉపయోగించడం సరైనదా? లేక క్రెడిట్ కార్డుని ఉపయోగించాలా? టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్ (టిసిఎస్)ను నివారించడంలో క్రెడిట్ కార్డు సహాయపడుతుంది. మీరు విదేశాలలో డెబిట్ లేదా క్రెడిట్‌కార్డుని ఉపయోగించినప్పుడు మీకు ఎలాంటి ఛార్జీలు విధిస్తారు అనే ప్రశ్న కూడా తలెత్తుతుంది. విదేశాలకు ట్రిప్ ప్లాన్ చేస్తున్నప్పుడు ఇలాంటి ప్రశ్నలు మీ మదిలో మెదులుతాయి. గుర్తుంచుకోవాల్సిన మొదటి విషయం ఏమిటంటే, డెబిట్ కార్డుతో ఖర్చు చేయడం అంటే మీ బ్యాంకు ఖాతా నుంచి డబ్బు వెంటనే డెబిట్ అవుతుంది. మీరు విదేశాల్లో చేసే ఖర్చులకు చెక్ పెట్టాలనుకుంటే, డెబిట్ కార్డు సరైన ఎంపిక. మరోవైపు మీ అంతర్జాతీయ ప్రయాణాల సమయంలో మీ చేతిలో తక్కువ నగదు లేదా మీ ఖాతాలో నిధులు తక్కువగా ఉన్నప్పుడు క్రెడిట్ కార్డు చాలా సహాయపడుతుంది. దీనితో పాటు క్రెడిట్ కార్డు 45 నుంచి 50 రోజుల వడ్డీ రహిత వ్యవధిని అందిస్తుంది. దీని వల్ల మీరు బిల్లును తర్వాత చెల్లించవచ్చు. అదేవిధంగా డెబిట్ కార్డు ద్వారా ఎటిఎంల నుంచి డబ్బు విత్‌డ్రా చేస్తే ఫ్లాట్ విత్‌డ్రా ఫీజు పడుతుంది. ఇది సాధారణంగా క్రెడిట్ కార్డులపై వసూలు చేసే నగదు ఉపసంహరణ రుసుము కంటే చాలా తక్కువ. ప్రతి లావాదేవీలపై సాధారణంగా 125 నుంచి 150 రూపాయల ఫ్లాట్ ఉపసంహరణ ఫీజును విధిస్తారు. అందువల్ల మీకు వెంటనే నగదు అవసరమైతే ఫీజులు ఎలా ఉంటాయో అర్థమైంది కదా. మీ బ్యాంకు ఖాతాలో నిధులు ఉంటే, మీరు ఎటిఎంల నుంచి ఉపసంహరణ కోసం డెబిట్ కార్డుని ఉపయోగించాలి. నగదు ఉపసంహరణ కోసం క్రెడిట్ కార్డుని ఉపయోగంచడం మానుకుంటేనే మంచిది. టిసిఎస్ పరంగా, అక్టోబరు 2023 నుంచి కొత్త నియమం అమల్లోకి వచ్చింది. వ్యక్తిగతంగా ఎవరైనా ఒక ఆర్థిక సంవత్సరంలో 7 లక్షల రూపాయల కంటే ఎక్కువ ఖర్చు చేస్తే టిసిఎస్ చెల్లించాలి. ఒకే ఆర్థిక సంవత్సరంలో డెబిట్ కార్డుని ఉపయోగించి 7 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తే మాత్రం టిసిఎస్‌ను విధించరు. దీంతో పాటు అంతర్జాతీయ క్రెడిట్ కార్డులపై టిసిఎస్ లేదు. ఇది లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్(ఎల్‌ఆర్‌ఎస్)కు వెలుపల ఉంటుంది. విదేశాల్లో ఖర్చు చేస్తున్నప్పుడు, మీ డెబిట్ లేదా క్రెడిట్ కార్డుకు అదనపు ఛార్జీలను లెక్కించి, చెక్ చేయండి. ఆ తర్వాత మాత్రమే మీరు మీ కార్డుని ఉపయోగించాలో, లేదో నిర్ణయించుకోవాలి.

## వాణిజ్యం

## కొత్త యేడాదిలో ఓవర్ ట్రేడింగ్ వద్దేవద్దు: ఎన్‌ఎస్‌ఇ సిఇఒ

**ముంబై, డిసెంబరు 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు 2023 చివర్లో భారీ ర్యాలీతో తమ ప్రయాణాన్ని ముగించాయి. ఈ క్రమంలో సెన్సెక్స్, నిఫ్టీలు తమ జీవితకాల గరిష్టాలకు చేరుకున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే అనేక మంది ఇన్వెస్టర్లలో ఆందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఉన్న పెట్టుబడులను కొనసాగించాలా లేక లాభాలు స్వీకరించాలా అనే డైలామాలో చాలా మంది ఉన్నారు. మరోపక్క ఇలాంటి పరిస్థితులో ట్రేడింగ్ చేయాలా వద్దా అనే సంకోచంలో మరికొందరు ఇన్వెస్టర్లు సతమతమవుతున్నారు. కొత్త యేడాదిని పురస్కరించుకుని ఎన్‌ఎస్‌ఇ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆశిష్‌కుమార్ చౌహాన్ దేశీయ ఇన్వెస్టర్లకు కీలక సూచన చేశారు. స్టాక్ మార్కెట్ దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం ఉద్దేశించబడిందని గుర్తు చేశారు. ప్రమాదకరమైన ట్రేడ్‌లకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఇందులో భాగంగా పెట్టుబడి దారులు ఓవర్ ట్రేడింగ్, డెరివేటివ్ ట్రేడింగ్‌లకు దూరంగా ఉండాలని చౌహాన్ సూచించారు. నూతన యేడాదిలో ఎన్‌ఎస్‌ఇలో ఇన్వెస్టర్లను వివేకం, శ్రద్ధతో ఆర్థిక వృద్ధికి సంబంధించిన ప్రయాణాన్ని ప్రారంభించమని ప్రోత్సహిస్తుందన్నారు. అధికలాభాల కోసం చేసే ప్రయత్నాల్లో గుర్తింపు లేని మధ్యవర్తుల మాయలో పడొద్దని ఆశిష్ హెచ్చరించారు. అలాగే క్రమబద్ధీకరించబడిన ఆర్థిక ఉత్పత్తుల్లో మాత్రమే పెట్టుబడులుపెట్టాలని ఆయన సూచించారు. దీర్ఘకాలిక పెట్టుబడులు సాధారణంగా గత అనుభవాల ఆధారంగా మెరుగైన ఫలితాలను ఇస్తాయని, భారత దేశ వృద్ధి కథనంలో నిబద్ధతతో భాగస్వాములు కావడానికి పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తూ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తారని చౌహాన్ అన్నారు.




## యేడాదంతా వణికిపోయిన ఉద్యోగులు..

**ముంబై, డిసెంబరు 31:** గత రెండేళ్లుగా ఐటితో పాటు వివిధ రంగాలను కుదిపేస్తున్న పేరు లేఆఫ్స్. ఏ రోజు, ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఓ పక్కన పూర్తిస్థాయిలో నైపుణ్యాలు లేక ఉద్యోగార్థులు, మరోపక్క ఖర్చులు తగ్గించుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్న కంపెనీల మధ్య పోటీ ఏర్పడింది. అంతర్జాతీయంగా అలుముకున్న ఆర్థిక అనిశ్చితికి ఉత్పాదక ఏఐ కూడా తోడు కావడంతో జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడింది. సెలవుల సీజన్, కొత్త యేడాది తేడా లేకుండా ఆయా కంపెనీలు తమ సిబ్బందికి



ఉద్వాసన పలుకుతున్నాయి. కాగా గత రెండేళ్లలో ఉద్యోగాలు కోల్పోయిన వారి సంఖ్య ఎంతో తెలిస్తే ఆశ్చర్యపోవడం ఖాయం. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్‌లతో సహా టెక్ కంపెనీలు గత రెండేళ్లలో 4 లక్షల 25వేల కంటే ఎక్కువ మంది ఉద్యోగులను తొలగించాయి. ఇక దేశంలో 36వేల కంటే ఎక్కువమందిపై కంపెనీలు వేటువేశాయి. అయితే అవి ఇక్కడితో ఆగలేదు. ఈ యేడాది 1,178 కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా 2,60,771 మంది సిబ్బందిని తొలగించినట్లు నివేదిక వెల్లడించింది. టెక్ సెక్టార్ ఉద్యోగాల కోతలను ట్రాక్ చేసే ఈ వెబ్‌సైట్ డేటా ప్రకారం 2022లో 1,061 టెక్ కంపెనీలు 1,64,769 మంది సిబ్బందిని ఇంటికి పంపించాయి. అంటే గత రెండేళ్లలో దాదాపు రోజుకి 582 మంది, గంటకు 24 మంది కొలువు కోల్పోయారు.

## ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు

**ముంబై, డిసెంబరు 31:** మార్కెట్ ఆల్‌టైమ్ హైకి చేరింది. దాంతో కొత్తగా మార్కెట్లోకి వచ్చిన ఇన్వెస్టర్లు కొంత ఆందోళన చెందుతారు. కానీ చాలా కాలంగా మార్కెట్‌లో ఉంటున్నవారు అంతగా కంగారుపడి ఇక్కడి నుంచి మార్కెట్ తగ్గుతుందే మోనని స్టాక్‌లను విక్రయించే ప్రయత్నం చేయరు. అయితే నిజంగా మార్కెట్ ఇంతలా పెరిగినప్పుడు కొంత కరెక్షన్ రావొచ్చు. కానీ గతంలో లాగా చాలా తగ్గిపోతుందనే సంకేతాలు మాత్రం ప్రస్తుతానికిలేవు. నిజంగా మార్కెట్లు తగ్గుతాయనే లాజిక్ ఉంటే కొనుగోలు, విక్రయంపై నిర్ణయం తీసుకోవాలి. కానీ ఎలాంటి అవగాహన లేకుండా, సరైన కారణం లేకుండా మార్కెట్‌లో పొజిషన్ తీసుకోవడంతో నష్టపోవాల్సి ఉంటుంది. ఈ యేడాది మార్కెట్లు భారీగా పెరిగాయి. నిఫ్టీ దాదాపు 18శాతం పుంజుకుందని నిపుణులు చెబుతున్నారు. కానీ 2024లో మార్కెట్లు కొంత కన్సాలిడేషన్‌లో ఉండే అవకాశం ఉందని సమాచారం. అయితే గత కొన్నేళ్లుగా జనవరిలో మార్కెట్లు నష్టాల్లోనే ఉన్నాయి. ఈ సారి నష్టాల్లో కాకుండా లాభాల్లోకి మారుతాయనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అంతర్జాతీయంగా మార్కెట్‌లో తీవ్ర అనిశ్చితులు లేకపోవడం, దేశీయ మార్కెట్‌లో సానుకూలత వంటి అంశాలు ఇందుకు దోహదం చేస్తాయని తెలుస్తోంది. ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీరేట్లు తగ్గిస్తుందనే సంకేతాలు ప్రధానంగా ఐటి కంపెనీలకు బలం చేకూర్చాయి. దాంతో ఐటి స్టాక్‌ల్లో భారీగా ర్యాలీ కనిపిస్తోంది. ఇది మరిన్ని రోజులు కొనసాగే అవకాశంఉంది. అయితే క్రితం త్రైమాసికంతో పోలిస్తే ఈసారి కూడా కొన్ని దిగ్గజ ఐటి కంపెనీలు ఊహించినఫలితాలు ప్రకటించకపోవచ్చు. దాంతో కంగారుపడి మంచి కంపెనీ స్టాక్‌లు అమ్మేయకుండా పడిన ప్రతిసారి ఎస్‌ఐపి విధానంలో కొంతమేర కొనుగోలు చేయాలి. కంపెనీలు ఐపిఒల ద్వారా నిధుల సమీకరణకు సిద్ధమవుతున్న తరుణంలో మార్కెట్ వర్గాలు పబ్లిక్ ఇష్యూలపై కన్నేయొచ్చు. ఆర్థిక అగ్రరాజ్యాలు అమెరికా, చైనాలు వెల్లడించే స్థూల ఆర్థిక గణాంకాలు ఈక్విటీ మార్కెట్ల దిశను ప్రభావితం చేసే వీలుంది. వీటితో పాటు సాధారణ అంశాలైన క్రూడాయిల్ ధరలు, రూపాయి కదలికలపై మార్కెట్ వర్గాలు దృష్టిసారించవచ్చు. అధిక వాల్యుయేషన్లు, ఎల్‌నినో ఆందోళనలు, ప్రపంచ ఆర్థిక మందగమనం పరిణామాల నేపథ్యంలో స్వల్పకాలం పాటు స్టాక్ సూచీలు రికార్డు స్థాయిల వద్ద స్థిరీకరణకు లోనవచ్చు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.